www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
బుధవారం 05 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 275 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

- నోటీసులు జారీ చేసిన సుప్రీం ధర్మాసనం
- విచారణ 25కు వాయిదా

న్యూఢిల్లీ,మార్చి4( వెలుతురు): బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. గత విచారణ సందర్భంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోడానికి ఎంత సమయం తీసుకుంటారో 2 లో..

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుక

- మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ అద్దె బస్సులు
- జీవో జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం




హైదరాబాద్,మార్చి4( వెలుతురు): అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా తెలంగాణ మహిళ సమాఖ్యలకు రేవంత్ రెడ్డి 2 లో..

## పీఎం కుసుమ్ పథకం ద్వారా 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఇవ్వాలి

- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ని కలిసిన సీఎం
- తెలంగాణ కు బకాయి ఉన్న 1,468.94 కోట్ల ను విడుదల చేయాలని వినతి

(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 4:

తెలంగాణ రాష్ట్రానికి పీఎం కుసుమ్ పథకం కింద గతంలో ఇచ్చిన 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తికి అనుమతులను పునరుద్ధరించాలని కేంద్ర ఆహార పౌర సరఫరాలు, పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి కి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు గతంలో 4 వేల మెగావాట్లకు అనుమతులు ఇచ్చిన కేంద్రం, తర్వాత దానిని వెయ్యి మెగావాట్లకు కుదించిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే 2 లో..





## పులిపిల్లలతో సరదాగా గడిపిన ప్రధాని

- పాలుపట్టి వాటితో ప్రేమను ప్రకటించిన మోడీ
- వంతారాలో పర్యటించి వివరాలు తెలుసుకున్న ప్రధాని

జామ్‌నగర్,మార్చి4( వెలుతురు): పులిపిల్లలతో ప్రధాని మోడీ సరదాగా గడిపారు. వాటికి పాలు పట్టి తన ప్రేమను చాటారు. వంతారాలో పునరావాసం పొందుతున్న వివిధ జాతుల జంతువులతో ప్రధాని సన్నిహితంగా మెలిగారు. అక్కడ సింహాల పిల్లలకు , జిరాఫీలకు ఆహారం అందించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. గాయపడిన, ఇబ్బందుల్లో ఉన్న జంతువులను సంరక్షించే లక్ష్యంతో 'వంతారా' కార్యక్రమాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిలయన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అనంత్ అంబానీ ప్రారంభించారు. వన్యప్రాణుల రక్షణ, పునరావాసం, సంరక్షణ 2 లో..



## నేటినుంచి ఇంటర్ పరీక్షలు

- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన బోర్డు
- మొత్తం 1,532 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- సిసి కెమరాలతో కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షణ
- నిముషం నిబంధన ఎత్తివేత..5 నిముషాల వరకు అనుమతి




హైదరాబాద్,మార్చి4( వెలుతురు): తెలంగాణలో ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొదటి, ద్వితీయ సంవత్సరం కలిపి దాదాపు పది లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో అబ్బాయిలు 4,97,528 మంది ఉండగా.. అమ్మాయిలు 4,99,443 మంది ఉన్నారు. మొత్తం 1,532 కేంద్రాల్లో జరగనున్న పరీక్షల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది. ఈసారి పరీక్షా కేంద్రాల గుర్తింపు కోసం హాల్ టిక్కెట్లపై క్యూర్ కోడ్‌లను సైతం ముద్రించటం విశేషం. ఇక పేపర్ లీకేజీ, మాస్ కాపీయింగ్ వంటి సమస్యలు తలెత్తకుండా సీసీ కెమెరా 2 లో..

## సమ్మక్క, సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

- శాశ్వత ప్రాతిపదికన పనులు మొదలు పెట్టండి
- ఎకో టూరిజం పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలి
- టైగర్ రిజర్వ్ ప్రాంతాలకు దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించాలి
- పురాతన దేవాలయాలు పునరుద్ధరించాలి
- గిరిజన రైతులు, అటవీశాఖ, ఉద్యాన శాఖల అధికారుల మధ్య సమన్వయానికి సంబంధిత శాఖలతో సమావేశం
- CAMPA పనులు పెద్ద ఎత్తున చేపట్టండి, ఉపాధి హామీ పథకాన్ని వినియోగించండి
- ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్ వెలుతురు మార్చి 04: సమ్మక్క, సారలమ్మ జాతర గోదావరి పుష్కరాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులు ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కొండ సురేఖ అధికారులకు సూచించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రీ బడ్జెట్ సమావేశంలో భాగంగా దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖల సమావేశం నిర్వహించారు. వందల కోట్ల రూపాయలతో చేపడుతున్న పనులు భవిష్యత్తులోనూ ఉపయోగపడేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలంటే ఇప్పటినుంచే అధికారులు అందుకు సంబంధించిన కసరత్తు ప్రారంభించాలని తెలిపారు. రాష్ట్రంలో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాలు ఉన్నందున దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం, మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అర్బన్ పార్క్ లను అభివృద్ధి చేయడం ద్వారా ఐటీ ఉద్యోగులు వారాంతాల్లో సేద తీరేందుకు ఉపకరిస్తాయని తెలిపారు. టైగర్ రిజర్వ్ ప్రాంతాలు, అర్బన్ పార్కులు అభివృద్ధి చేసుకోవడం ద్వారా శాఖలకు ఆలయం సమకూరుతుందని తెలిపారు. పురాతన దేవాలయాలను పునరుద్ధరించే పనులను ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ చేపట్టాలని డిప్యూటీ సీఎం సూచించారు. దేవాలయాల ద్వారా ప్రజల్లో భక్తి భావన పెరుగుతుంది, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు చేయూతగా ఉంటుందని తెలిపారు. ప్రజల్లో భక్తి భావన పెంపొందితే క్రమశిక్షణకు అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆరు ప్రధాన దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ ల రూపకల్పనపై మంత్రులు చర్చించారు.దఅటవీ హక్కు చట్టం ద్వారా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చాం వారు సాగు చేసుకుంటున్నా నేపథ్యంలో అటవీ శాఖ తో 2 లో..

## ఉద్యోగ ఉపాధ్యాయులకు సెల్యూట్.. బిజెపి కార్యకర్తలకు హాట్సాఫ్...

317 జీవోకు వ్యతిరేకంగా కొట్లాడిన బిజెపి ని, మోడీ ప్రభుత్వపాలనపై ఉన్న విశ్వాసాన్ని ఉపాధ్యాయులు ఈ ఎన్నికల్లో చూపెట్టారు.

కాంగ్రెస్, బిఆర్ఎస్ లు రెండు ఒక్కటై ఎన్ని కుట్రలు చేసిన ఉపాధ్యాయులు తిప్పికొట్టి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు..

ఎన్నికలు స్పూర్తిగా మారాయి...తెలంగాణలో బిజెపి శకం ఆరంభమైంది... లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో బిజెపి దమ్ము చూపిస్తాం...

రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో, దిశ నిర్దేశంలో ఇది మూడో విజయం..

కరీంనగర్ వెలుతురు మార్చి 04: కరీంనగర్లో టీచర్స్ ఎమ్మెల్సీ గెలుపు విజయోత్సవ ర్యాలీ సందర్భంగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి , కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు.. ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్, మెదక్ , అదిలాబాద్ శాసనమండలి ఉపాధ్యాయ ఎన్నికల్లో బిజెపి చరిత్ర సృష్టించిందని , టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య ది చారిత్రక విజయమని , ఎన్నికల్లో బిజెపికి అండగా నిలిచిన ఉపాధ్యాయులకు సెల్యూట్ చేస్తున్నామని, రేయింబవళ్లు కష్టపడిన బిజెపి కార్యకర్తలందరికీ శిరస్సు వంచి వందనాలు తెలియజేస్తున్నట్లు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి , కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తెలిపారు. బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపు విజయోత్సవ ర్యాలీ మంగళవారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం నుండి కోర్టు చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా 2 లో..

- టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి చరిత్రను సృష్టించింది..
- మల్క కొమురయ్య ది చారిత్రక విజయం...
- టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తపస్ ప్రధాన భూమిక పోషించింది..
- మల్కా కొమురయ్య విజయం నరేంద్ర మోడీకి, బిజెపి కార్యకర్తలకు, తపస్ కి అంకితం
- కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి..
- బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కూడా గెలుస్తున్నాం...



## టీచర్ ఎమ్మెల్సీ కొమురయ్యకు బిజెపి అభినందనలు

- ఉపాధ్యాయ సంఘాలకు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు



హైదరాబాద్,మార్చి4( వెలుతురు): ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన మల్క కొమరయ్యకు కేంద్ర మంత్రి, రాష్ట్ర భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రముఖ విద్యావేత్త, సామాజికవేత్త అయిన మల్క కొమరయ్య విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ సంఘాలకు, తెలంగాణ ప్రజలకు భాజపా విజయానికి కృషిచేసిన కార్యకర్తలకు, ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఏ ఆకాంక్షల కోసమైతే, ఉపాధ్యాయులు భాజపాను గెలిపించారో.. వాటి సాధనకు పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు ఇచ్చిన ఈ తీర్పు చరిత్రాత్మకమైనదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో లెక్కింపు కేంద్రం వెలుపల భాజపా అభ్యర్థి మల్క 2 లో..

## ఈ నెలలోనే మెగా డిఎస్సీ విడుదల

- మరోమారు స్పష్టం చేసిన మంత్రి లోకేశ్



అమరావతి,మార్చి4( వెలుతురు): ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే భాధ్యత తమదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్కసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదని, 1.82 లక్షల పోస్టులు గత టీడీపీ హయాంలోనే భర్తీ చేశాం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో రెండోరోజు ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో డీఎస్సీ నోటిఫికేషన్, నిరుద్యోగ భృతిపై సభ్యుల ప్రశ్నలకు మంత్రి 2 లో..

## అన్ని రంగాలను పట్టాలకెక్కించేలా కేటాయింపులు

- అప్పులతో దివాళా తీయించిన గత ప్రభుత్వం
- వైకాపా తీరుతో సమాజానికి చేటు
- బడ్జెట్‌పై చర్చలో పాల్గొకుండా విమర్శలా
- అసెంబ్లీలో ఆర్థికమంత్రి పయ్యావుల వ్యాఖ్యలు



అమరావతి,మార్చి4( వెలుతురు): బడ్జెట్‌లో అన్ని వర్గాలకు సంతృప్తి కలిగేలా, అన్ని రంగాలను ముందుకు తీసుకుని వెళ్లేలా సమతూకంతో కేటాయింపులు చేపట్టామని,ఎంత క్లిష్ట పరిస్థితుల్లో బడ్జెట్ వచ్చిందనేది అందరూ గుర్తించారని, కానీ, అసెంబ్లీకి రాని శాసనసభ్యులు మాత్రం బయట ఉండి విమర్శలు చేస్తున్నారని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైకాపా నేతల తీరుపై మండిపడ్డారు. కొందరు సభకు రాకుండా ఉన్నవి లేనివి కల్పించి ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. చేసిన పాపాలు వెంటాడటం వల్లే వారు అసెంబ్లీకి 2 లో..

## కొనసాగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ లెక్కింపు

- టీచర్ ఎమ్మెల్సీలుగా శ్రీపాల్ రెడ్డి, మల్క కొమురయ్యల గెలుపు
- బిజెపి ఖాతాలో ఒక్కసీటు పడడంతో పార్టీలో జోష్



2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

స్పీకర్‌తో సంప్రదించి వివరాలు అందించాలని ధర్మాసనం ఆదేశించింది. కౌంటర్లు దాఖలు చేయడానికి ఇప్పటి వరకు తమకు ఎలాంటి నోటీసులు రాలేదని, సాంకేతికంగా ఇది గమనించాల్సిన విషయమని రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ కార్యదర్శి తరపు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శి, 10 మంది ఎమ్మెల్యేలు, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఈనెల 22లోపు నోటీసులకు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ మాహిస్ జార్జ్‌ల ధర్మాసనం మార్చి 25కి వాయిదా వేసింది.

## పులిపిల్లలతో సరదాగా గడిపిన ప్రధాని

కేంద్రమైన ఈ వంతారాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సందర్శించారు. ప్రధాని మోదీ ప్రస్తుతం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా గిర్ అడవుల్లో సఫారీకి వెళ్లారు. మంగళవారం జామ్‌నగర్‌లోని వంతారాను సందర్శించారు. వన్యప్రాణుల ఆసుపత్రిని, జంతువుల కోసం ఏర్పాటు చేసిన పశువైద్య సౌకర్యాలను వీక్షించారు. అంతే కాకుండా వైల్డ్‌లైఫ్ అనస్థీషియా, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపీ, డెంటిస్ట్రీ, ఇంటర్నల్ మెడిసిన్ మొదలైన అనేక విభాగాలను కూడా పరిశీలించారు. దేశ, విదేశాల్లో గాయపడిన, ప్రమాదంలో చిక్కుకున్న జంతువులను కాపాడి, చికిత్స చేసి, సంరక్షించి, పునరావాసం కల్పించడం 'వంతారా' ముఖ్య లక్ష్యం. వంతారా అనేది కృత్రిమ అడవి. గుజరాత్‌లోని జామ్‌నగర్ రిలయన్స్ ర్గి÷నైరీ కాంప్లెక్స్‌లో 3 వేల ఎకరాల్లో ఇది ఉన్నది. ఈ అడవిలో 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏనుగుల కోసం ప్రత్యేకంగా దవాఖాన ఉంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్దది. ఇందులో దాదాపు 2వేల వన్యప్రాణులను సంరక్షిస్తున్నారు. వేల సంఖ్యలో ఉద్యోగులు కూడా పనిచేస్తున్నారు.

### పీఎం కుసుమ్ పథకం ద్వారా

### 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఇవ్వాలి

లక్ష్యంలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు కేంద్ర మంత్రికి వివరించి, గతంలో మంజూరు చేసిన 4 వేల మెగావాట్ల ఉత్పత్తి అనుమతులను పునరుద్ధరించాలని కోరారు.ముఖ్యమంత్రి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి ఢిల్లీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ని కలిసి రాష్ట్రానికి సంబంధించి పెండింగ్ అంశాలను వివరించారు. భారత ఆహార సంస్థకు (%ఖీజ×%) 2014-15 ఖరీఫ్ కాలంలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు బకాయి పెట్టిన రూ.1,468.94 కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. అప్పట్లో అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని, వాటిని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన (%ూవీ+ఖూ%) కింద మే 2021 నుంచి మార్చి 2022 వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్ నెలలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకుని అందుకు సంబంధించిన బకాయిలు విడుదల చేయాలని చెప్పారు. జూన్ 2021 నుంచి ఏప్రిల్ 2022 వరకు నాన్ ఎన్ఎఫ్ఎస్ఏ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లను కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ విషయాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుక

ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం అందుకు సంబంధించిన జీవోను రేవంత్ సర్కార్ జారీ చేసింది. తొలి విడతలో 150 మహిళా సమాఖ్యలకు 150 ఆర్టీసీ బస్సులు కేటాయించనున్నారు. ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె కింద రూ. 77,220 చెల్లించనుంది. ఇక బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ సైతం ప్రభుత్వం ఇవ్వనుంది. దీంతో దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులను నడపనున్నాయి. ఆ రోజు సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్ని.. ఈ బస్సులను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అ÷-దదె బస్సులను కేటాయించనున్నారు. మరోవైపు సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరిట మహాలక్ష్మి పథకాన్ని చేపట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తు?న్నారు. అయితే ఈ పథకం వల్ల రాష్ట్రంలోని మహిళలు.. ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇక అంతకు ముందు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. క్కడ సైతం ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. తెలంగాణలో సైతం తమ పార్టీ అధికారంలోకి వస్తే.. ఈ పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. దీంతో తెలంగాణ ఓటరు సైతం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ హామీని అమలు చేస్తోంది. దీంతో మహిళా సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించడం.. తెలంగాణ మహిళలకు శుభవార్తగా పరిగణించాలి.

## నేటినుంచి ఇంటర్ పరీక్షలు

సర్వైలెన్స్, పెద్ద సంఖ్యలో స్క్వాడ్ లను సైతం ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు బోర్డ్ సర్వం సిద్ధం చేసిందని అన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు.. మార్చి 5వ తేదీ బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 6వ తేదీ నుంచి మొదలవనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. మరోవైపు ఇంటర్మీడియట్ పరీక్షలకు ఈసారి కూడా ఒక్క నిమిషం ఆలస్యమనే నిబంధనను ఎత్తివేస్తున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల వరకు అంటే.. ఉదయం 9.05 గంటల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని బోర్డు స్పష్టం చేసింది. పరీక్షా కేంద్రానికి కాస్త ముందుగా చేరుకుంటే ఒత్తిడి, ఆందోళనకు గురయ్యే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని బోర్డు అధికారులు విద్యార్థులకు సూచించారు. ఇక నిబంధనల ప్రకారం ఉదయం 8.45 గంటల నుంచి 9 గంటల మధ్య.. విద్యార్థులకు ఓఎంఆర్ పత్రాన్ని అందజేస్తారు. వీటిని విద్యార్థులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈసారి ఇంటర్ హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. దీనిని స్కాన్ చేస్తే పరీక్షా కేంద్రం లొకేషన్ సులువుగా తెలుసుకోవచ్చు.ప్రశ్నపత్రంపై సీరియల్ నెంబరు ముద్రిస్తున్నారు. దీంతో ఏ నెంబర్ ఉన్న పేపర్.. ఏ విద్యార్థికి వెళ్తుందో సులువుగా తెలుస్తుంది. ఒకవేళ అది బయటకు వచ్చినా వెంటనే ఏ పరీక్షా కేంద్రం, ఏ విద్యార్థిదనే విషయాన్ని సులభంగా గుర్తించవచ్చు. ఈ పరీక్షల వేళ.. స్మార్ట్ వాచ్‌లతోపాటు అనలాగ్ వాచ్‌లను సైతం నిషేధిస్తున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ సారి పరీక్షల వేళ.. చేతి గడియారాలనూ కూడా అనుమతించడం లేదు. ఇంటర్ బోర్డు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ)ని ఏర్పాటు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లోని సీసీ కెమెరాలను ఈ కేంద్రంతో అనుసంధానించారు. మొత్తం 75 మంది సిబ్బంది.. ఈ పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించనున్నారు. విద్యార్థుల పరీక్షలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఈ హెల్ప్‌లైన్ నెంబరు 92402 05555 ను సంప్రదించవచ్చునని బోర్డు కార్యాలయం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రారంభమైనాయి. మార్చి 1వ తేదీ నుంచి మొదటి సంవత్సరం, మార్చి 3వ తేదీ నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమైనాయి. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు.. హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకొనేందుకు వాట్సప్ నెంబర్‌ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

# సమ్మక్క, సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

సమన్వయం లేకపోవడం మూలంగా కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నట్టు గుర్తించాం. గిరిజన రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు, వివిధ పంటల సాగుతో అటవీ విస్తీర్ణాన్ని పెంచుకోవడం, సోలార్ విద్యుత్ ద్వారా గిరిజన రైతులు పంపుసెట్ల వినియోగం వంటి కార్యక్రమాల పై చర్చించేందుకు కొద్దిరోజుల్లోనే అటవీ, గిరిజన, ఉద్యాన, వ్యవసాయ, ఇంధన శాఖల అధికారులతో ఒక సమావేశం నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. CAMPA (compensatory afforestation fund management and planning authority) పనులు పెద్ద సంఖ్యలో చేపట్టి పచ్చదనాన్ని కాపాడాలని సూచించారు. ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకొని చెక్ డ్యాములు, ఇతర పనులు చేపట్టాలని డిప్యూటీ సీఎం సూచించారు. హైదరాబాద్



మహానగరం తో పాటు పరిసరాల్లో 59 అర్బన్ పార్కులు ఉన్నాయి, ఒత్తిడిలో జీవించే నగర ప్రజలు ఉపశమనం పొందేందుకు వీటిని అభివృద్ధి చేయాలని.. అర్బన్ పార్క్ ల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని మంత్రులు సంబంధిత అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలి, విద్యార్థులకు భాగస్వామ్యం కల్పించాలని సూచించారు. చిన్న చిన్న మొక్కలు కాకుండా రెండున్నర అడుగుల ఎత్తుకు తగ్గకుండా ఉన్న మొక్కలను నాటడం ద్వారా ఎక్కువ సంఖ్యలో బతికే అవకాశం ఉంటుందని తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీం, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రమా అయ్యర్, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ డోబ్రియాల్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ లెక్కింపు

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా.. రెండు చోట్ల ఫలితం తేలిపోయింది. నల్గొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ల ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్‌టీయూ నేత శ్రీపాల్ రెడ్డి గెలవగా.. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీగా బీజేపీ బలపర్చిన మల్క కొమరయ్య విజయం సాధించారు. ఇక కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానానికి జరిగిన ఎన్నికకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. తుది ఫలితం రావడానికి అర్ధరాత్రి అయ్యే అవకాశం ఉంది. పట్టభద్రులు ఎవరికి పట్టం కట్టారనేది ఉత్కంఠ రేపుతోంది. బ్యాలెట్ పేపర్లు కట్టే సమయంలో కౌంటింగ్ ఏజెంట్లు చూడగా మొదటి ప్రాధాన్యత ఓట్లు బీజేపీ అభ్యర్థికి ఎక్కువ పడ్డాయనే ప్రచారం జరుగుతోంది. మొదటి ప్రాధాన్యత ఓట్లు అంజిరెడ్డికి ఎక్కువ పడ్డాయని, ఆ తర్వాత స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉంటారని, మూడో స్థానంలో బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ఉండే అవకాశం ఉంటుందనే చర్చ జరుగుతోంది. తొలి ప్రాధాన్యత ఓటులో ఏ అభ్యర్థి కోటా ఓట్లు సాధించే అవకాశం లేదని, ఈక్రమంలో రెండో ప్రాధాన్యత ఓటు కీలకం కానుందనే చర్చ జరుగుతోంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో త్రిముఖ పోటీ నెలకొంది. పోలింగ్ పూర్తైన తర్వాత బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గెలుస్తారని చాలామంది అంచనా వేశారు. బ్యాలెట్ బాక్కులు తెరిచిచూస్తే మాత్రం ప్రసన్న హరికృష్ణ మూడో స్థానానికి పరిమితమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు సంబంధించి మొదటి ప్రాధాన్యత ఓట్లు బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి పడినట్లు తెలుస్తోంది. కరీంనగర్‌లో ఎవరు ఎక్కువ ఓట్లు సాధిస్తే వారికి విజయవకాశాలు ఎక్కువుగా ఉండే ఛాన్స్ ఉంది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయ్యే సమయానికి ప్రసన్న హరికృష్ణ మూడోస్థానంలో ఉంటే.. ఆయన ఎలిమినేషన్ ద్వారానే విజేత తేలే అవకాశం ఉంటుంది. అలా కాకుండా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల్లో ఎవరైనా రెండు, మూడు స్థానాల్లో ఉంటే మూడో స్థానంలో ఉన్న అభ్యర్థి ఎలిమినేషన్ ద్వారా విజేత తేలే అవకాశం ఉంటుంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మధ్య పోటీ ఉంటుందని భావించారు. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి గణనీయంగా ఓట్లు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ మూడో స్థానంలో ఉండవచ్చనే అంచనాలు వెలువడ్డాయి. కానీ ఎవరూ ఊహించని విధంగా బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటీఉందని ఈ ఇద్దరు అభ్యర్థుల్లో ఎవరైనా గలియే అవకాశాలు ఉన్నట్లు తెలిస్తోంది.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు సెల్యూట్..

# బిజెపి కార్యకర్తలకు హాట్సాఫ్...

(మొదటి పేజీ తరువాయి..)

కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ జరిగిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య విజయం కోసం తపస్ ప్రధాన భూమిక పోషించిందన్నారు. తపస్ నాయకత్వం ఈ ఎన్నికల్లో కష్టపడిన తీరును, దూకుడు చూసి ప్రస్తుతం ఉపాధ్యాయ సంఘాల్లో అలజడి మొదలైందని , ప్రస్తుతం ఎంతోమంది ఉపాధ్యాయులు తపస్ వైపు చూస్తున్నారన్నారు. ప్రధానంగా ప్రధాని నరేంద్ర మోడీ పాలను నమ్మి ఓటు వేస్తామని, 12 లక్షల 70 వేల టాక్స్ ఎగ్జామ్షన్ మరిచిపోమని ఎంతోమంది ఉపాధ్యాయులు ప్రచార సందర్భంగా తెలియజేశారని , శక్తివంతమైన దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న మహానీయుడు మోడీ పట్ల ఉన్న అభిమానాన్ని ఉపాధ్యాయులు ఎన్నికల్లో చూపించారని, వారందరికీ బిజెపి పక్షాన వందనాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అభ్యర్థిని నిలబెట్టలేని కాంగ్రెస్ , బి ఆర్ఎస్ లు బిజెపిని ఒడగొట్టడానికి అనేక కుట్రలు చేశాయని, ఆ రెండు పార్టీలు ఎన్నికల్లో ఒకటయ్యాయని , లోపాయి కారి ఒప్పందాలతో కోట్ల రూపాయలను పుట్నాలు పంచినట్టు పంచిన వాళ్లకు వ్యతిరేక తీర్పునిచ్చారన్నారు. 317 జీవో కోసం వ్యతిరేకంగా ఆనాడు కరీంనగర్ లో కొట్లాడిన బిజెపి కార్యకర్తలను ఉపాధ్యాయులు మర్చిపోలేదన్నారు. ఆరోజున కెసిఆర్ కు భయపడి ఏ ఉపాధ్యాయ సంఘం కూడా కొట్లాడడానికి ముందుకు రాలేదని , కేవలం తపస్ ఒక్కటే ఉపాధ్యాయులకు అండగా నిలిచిందన్నారు. ఉపాధ్యాయులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను రాష్ట్ర ప్రభుత్వం గ్రహించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ , పిఆర్సి , 5 డి ఎ , గ్రాటివిటీ, పెన్షన్ లాంటి అనేక విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వివరిస్తున్న తీరుపై బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం గోసపెడుతుందన్నారు. ఉద్యోగులకు రావాల్సిన ప్రమోషన్లను తప్పకుండా ఇవ్వాలన్నారు. పైసలు ఆపడానికి గత కెసిఆర్ లాంటి మూరు?డు 58 సంవత్సరాల నుండి 61 సంవత్సరాల వరకు వయో పరిమితిని పెంచారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని అవలంబిస్తే ఆ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంతో కళాశాల యాజమాన్యాలు ఎంతో ఇబ్బంది పడుతున్నారాన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా కళాశాల యాజమాన్యాలు ఇబ్బంది పెడుతున్నాయని , దీనికి ప్రధాన కారణం ఫీజు రియంబర్స్మెంట్ బకాయి లేనన్నారు. దాదాపు 7,000 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాల్సి ఉందన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి , ఎంతోమంది మంత్రులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారం చేయడానికి వచ్చిన ఆ ఎన్నికల్లో కూడా వారికి నిరాశ ఎదురవుతుందని, ఈ ఎన్నికల్లో కూడా బిజెపి అభ్యర్థి మనస్ఫూర్తిగా గెలవాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు , కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో, దిశా నిర్దేశంలో ఇది మూడో విజయమన్నారు. ఇలాంటి విజయాలు ఇంతటితో ఆగవని , తెలంగాణలో బిజెపి శకం ఆరంభమైందని, కిషన్ రెడ్డి నాయకత్వంలో లోకల్ బాడీ ఎలక్షన్స్ లో బిజెపి శక్తి చాటి చెబుతామని, వార్డు మెంబర్ మొదలుకొని సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, మున్సిపల్ కౌన్సిలర్, చైర్మన్, మేయర్ ఎన్నికల్లో పార్టీ క్యాడర్ ను గెలిపించాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు.

### టీచర్ ఎమ్మెల్సీ కొమురయ్యకు

## బిజెపి అభినందనలు

కొమరయ్యను అభినందించారు. ఎమ్మెల్సీగా గెలిపించిన ప్రతి ఓటరుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్, భారాస కుమ్మక్కై కుట్రలు చేసినా భాజపా అభ్యర్థి విజయం సాధించారన్నారు. ఉపాధ్యాయులకు హ్యాట్సాఫ్ అని చెప్పారు. 317 జీవో కోసం భాజపా చేసిన పోరాటం ఫలితంగా ఈ విజయం దక్కిందన్నారు. భాజపా నాయకులు కార్యకర్తలు గెలుపు సంబరాల్లో మునిగితేలారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ మేయర్ సునీల్‌రావు, తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హన్మంతరావు, సంగప్ప తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక స్థానంలో పీఆర్‌టీయూ టీఎస్, మరో చోట భాజపా మద్దతుతో బరిలో దిగిన అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించగా; ఉమ్మడి కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ నియోజకవర్గంలో భాజపా మద్దతు పలికిన అభ్యర్థి మల్క కొమరయ్య గెలుపొందారు. ఈ రెండో చోట్లా సిటింగ్ అభ్యర్థులు ఓటమి పాలయ్యారు.

### ఈ నెలలోనే మెగా డీఎస్సీ విడుదల

నారా లోకేష్ సమాధానాలు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్కసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదు. 1.82 లక్షల పోస్టులు గత టీడీపీ హయాంలోనే భర్తీ చేశాం. ఎట్టి పరిస్థితుల్లోను మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే భాధ్యత మాది. వాస్తవాలు తెలుసుకుని వైసీపీ సభ్యులు మాట్లాడాలి' అని అన్నారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని త్వరలోనే అమలు చేయనుందని, ఇందుకు సంబంధించిన గైడ్ లైన్స్ త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. తల్లికి వందనం పథకానికి బ్జడెట్లో రూ.9,407 కోట్లు కేటాయించినట్లు మంత్రి లోకేష్ తెలిపారు. తల్లికి వందనం పథకంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.

### కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు

- **హైకోర్టులో పిటిషన్ దాఖలు**

**హైదరాబాద్,మార్చి4( వెలుతురు):** భారాస అధినేత, ఎమ్మెల్యే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. విజయ్‌పాల్‌రెడ్డి వేసిన ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యంపై కోర్టులో విచారణ జరిగింది. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్.. అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలను లేవనెత్తాల్సిన బాధ్యత ఆయనపై ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కొన్ని నెలలుగా ఆయన అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనడం లేదని, ఇలా సమావేశాలకు హాజరు కాకుంటే చట్టప్రకారం అనర్హుడిగా ప్రకటించవచ్చు న్నారు. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయాలని ధర్మాసనం ముందు వాదనలు వినిపించారు. కాగా.. ఈ వ్యాజ్యంలో జోక్యం చేసుకోవడానికి కోర్టు పరిధి ఏంటని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ పిల్‌కు అర్హత లేదని శాసనసభ వ్యవహారాల తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే, కోర్టులు జోక్యం చేసుకోవచ్చని.. ఈ మేరకు వాదనలు వినిపించడానికి గడువు కావాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోరడంతో.. విచారణను కోర్టు 2 వారాలకు వాయిదా వేసింది.

# అన్ని రంగాలను పట్టాలకెక్కించేలా కేటాయింపులు

రాలేకపోతున్నారన్నారు. గత లోపాలు ఎత్తి చూపుతారనే శాసనసభకు ముఖం చాటేస్తున్నారు. రాష్ట్రంలో ఐదేళ్లపాటు ఆర్థిక విధ్వంసం సృష్టించారు. విలువలు వదిలేసి ప్రతిపక్షాల గొంతు నొక్కడంపైనే దృష్టిపెట్టారు. పేదోడి బువ్వ లాక్కున్నందునే వారు 11 స్థానాలకు పరిమితమయ్యారు. వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించలేదని చెబుతున్నారు.. కానీ, గతంలోనే ప్రాజెక్టు పూర్తయింది.. జాతికి అంకితం చేసినట్లు ప్రచారం చేశారు. పూర్తయిన ప్రాజెక్టుకు ఏం కేటాయింపులు చేయాలి? ఇదేం ద్వంద్వ వైఖరని మంత్రి ప్రశ్నించారు. వైసీపీపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభలో సంచలన కామెంట్లు చేశారు. అలాగే రాష్ట్ర పరిస్థితిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. అంతే కాకుండా నాటి, నేటి ప్రభుత్వాల మధ్య తేడాలను చెప్పారు. బాలయ్య డైలాగ్స్ చెబుతూ ఇరు ప్రభుత్వాల మధ్య వ్యత్యాసాలను సభ ముందు ఉంచారు. వైసీపీ సమాజానికి హానికరం అంటూ కామెంట్స్ చేశారు. సిగరెట్ పెట్టెల మీద స్టాట్యూరీ వార్నింగ్ ఇచ్చినట్టుగా.. వైసీపీ సమాజానికి హానీకరం అంటూ పదే పదే చెప్పాల్సిన బాధ్యత తమసపై ఉందన్నారు. సభకు రాకుండా డ్రాప్ అవుట్ ఎమ్మెల్యేలు బయట కూర్చొని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం గురించి పదే పదే ప్రస్తావించడం దేనికని



ప్రశ్నిస్తున్నారన్నారు. వైసీపీ హానికరం అనే విషయాన్ని ఇప్పటికే ప్రజలు గుర్తించారని.. అందుకే ఆ పార్టీని 11 స్థానాలకు పరిమితం చేశారని తెలిపారు. ప్రజలు కూటమికి అనుకూలంగా అద్భుతమైన తీర్పు ఇచ్చారని చెప్పుకొచ్చారు. మీరు అనుమతిస్తే నా సమయం తగ్గించుకొని వైసీపీ వారు ఏం మాట్లాడుతారో మాట్లాడమనండి. జీత భత్యాలు, అప్పులు, వడ్డీలకు వచ్చే ఆదాయం సరిపోతుంది అది కూడా 1శాతం లోటు ఉంది ... దీనిలో కమిటెడ్ ఎక్సపెండీచర్ చూపలేదు. అప్పు చేయడం తప్పుకాదు... చేసిన అప్పు క్యాపిటల్ ఇన్వెష్టమెంట్‌లో చేయాలి... ప్రోడక్టవిటీ పెంచాలి. చంద్రబాబు ఉన్నప్పుడు వ్యవసాయ రంగం 16 శాతం.... సేవల రంగం 12 శాతం ఉండగా.. . జగన్ వచ్చాక వ్యవసాయం, సేవల రంగం 3 శాతానికి పడిపోయింది. ఈ మూడు శాతం ఉంటే 76 వేల కోట్లు అదనంగా వచ్చేది. అధికారులను అందరికి ఇదే డైరెక్షన్‌లో ముందుకు వెళ్లే లా చూడాలిని కోరుతున్నా. అప్పుపుట్టే సామర్థ్యం పెరిగితే ప్రాజెక్టులపై పెట్టుబడి పెట్టే శక్తి పెరుగుతుంది. 2014-19 మధ్య ఇరిగేషన్‌లో 40వేల కోట్లు ఖర్చు పెట్టారు. విడిపోతే పడిపోతాం అని అనుకున్నాం అయితే చంద్రబాబు నిలబెట్టాడు పరుగుపెట్టించారు. గత అయిదేళ్లలో వైసీపీ ఏం చేసింది. రాయలసీమ, ఉత్తరాంధ్ర నుంచి నీటి కోసం విజ్ఞప్తులు వచ్చేవి. అయితే ఇప్పుడు కృష్ణ, గుంటూరు, ఉభయగోదావరి జిల్లల నుంచి వస్తున్నాయని మంత్రి కేశవ్ తెలిపారు.

## ఇంటర్ విద్యార్థులకు కేటీఆర్ శుభాకాంక్షలు

**హైదరాబాద్,మార్చి4( వెలుతురు):**



ఇంటర్మీడియట్ పరీక్షలు నేటినుంచి (బుధవారం) ప్రారంభం కానున్న సందర్భంగా విద్యార్థులకు మాజీ మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని సూచించారు. ఎటువంటి టెన్షన్‌కు లోనుకాకుండా అధికారులు నిర్దేశించిన సమయానికి అర్ధగంట ముందుగానే పరీక్షా హాల్‌కు చేరుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తగిన ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా ఉంటూ మీ వంతు కృషి చేయండి అని కేటీఆర్ సూచించారు. మీ కష్టానికి తప్పకుండా అద్భుతమైన ఫలితాలు వస్తాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఇంటర్ వార్షిక పరీక్షలకు ఉదయం 8:45 గంటలలోపు వస్తేనే అనుమతిస్తామన్న నిబంధన పెట్టినా.. 9:05 గంటల వరకు వచ్చిన విద్యార్థులను సైతం పరీక్షకు అనుమతించనున్నట్టు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడించారు. ఈ సారి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన వారిని కూడా పరీక్షకు అనుమతిస్తామని పేర్కొన్నారు. అయితే ఉదయం 8:45 గంటల వరకు వచ్చిన వారిని మాత్రమే అనుమతిస్తామని హాల్‌టికెట్లపై ముద్రించిన మాట వాస్తవమేనని, విద్యార్థులు త్వరగా పరీక్షాకేంద్రాలకు వస్తే టెన్షన్‌కు గురవకుండా పరీక్షరాస్తారన్న ఆలోచనతో అలా ముద్రించామని తెలిపారు.

## పార్టీ మారిని వారితో రాజీనామా చేయించండి

- మరోమారు డిమాండ్ చేసిన కెటిఆర్

**హైదరాబాద్,మార్చి4( వెలుతురు):**

కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి మళ్లీ ప్రజాతీర్పు కోరాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీని ఉద్దేశించి ఆయన ఎక్స్‌లో ఈ వ్యాఖ్యలు చేశారు. భారాస నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ పార్టీ రాజీనామాలు చేయించి ప్రజాతీర్పు కోరాలని కేటీఆర్ అన్నారు. లేదంటే ఫిరాయింపుల గురించి, పార్టీ మారిన వెంటనే అనర్హులను చేసేలా రాజ్యాంగ సవరణ చేస్తామన్న ప్రచారాన్ని మానేయడం మంచిదని రాహుల్‌గాంధీకి సూచించారు.

వ్యవసాయంపై అవగాహనలేని సీఎం

# పంటలు ఎండుతున్నా.. చీమకుట్టినట్టుగా లేదు

- రైతు బీమా పథకానికి ఎగనామం
- గతంలో బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ అండ
- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్,మార్చి4( వెలుతురు):**

వ్యవసాయంపై అసలు సీఎం రేవంత్‌రెడ్డికి కొంచెం కూడా అవగాహన లేదని, అందుకే పంటలు ఎండుతున్నా.. చీమకుట్టినట్టుగా లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో నిరంజన్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతు ఏ కారణం చేత మరణించినా రూ.5 లక్షల పరిహారం అందించే పథకం రైతు బీమా.. రైతు చనిపోయిన ఏడు పని దినాలలో రైతు కుటుంబానికి పరిహారం అందేదన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ పథకాలలో ఒకటి రైతు బీమా, రైతుబంధు అని యూఎన్‌ఓకు చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ సంస్థ ప్రకటించిందని గుర్తుచేవారు. రైతు బీమా పథకం ప్రవేశపెట్టిన తరువాత డిసెంబర్ 4, 2023 బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే వరకు రాష్ట్రంలో 1,18,197 మంది రైతులు మరణించగా రూ.5,909.85 కోట్లు ఆ రైతు కుటుంబాలకు పరిహారంగా అందించడం జరిగిందని పేర్కొన్నారు. రైతు బీమా పథకం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.6122.65 కోట్లు ఎల్ఐసీకి ప్రీమియంగా చెల్లించిందని తెలిపారు. ఏడాదికి రూ.1500 కోట్లకు గాను రెండో విడత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.750 కోట్ల ప్రీమియం చెల్లించని కారణంగా ఏడు వేల పైచిలుకు కుటుంబాల పరిహారం పెండింగ్‌లో ఉన్నాయని నిరంజన్ రెడ్డి తెలిపారు. 15 నెలలలో 440కి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు రాదు, నీళు రావు, రైతుబంధు రాదు, రైతు బీమా ప్రీమియం చెల్లించరు.. మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమిస్తున్నది? కాంగ్రెస్ అభయహస్తంలో వ్యవసాయానికి రూ.3 లక్షల వడ్డీ లేని రుణం అన్నారు. 24 గంటల కరెంటు అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ మొదలే పెట్టలేదు. వ్యవసాయ అనుబంధ రంగాలలో ఖాళీలను భర్తీ చేయలేదని విమర్శించారు. అసైన్డ్ పోడు భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం అని దాని ఊసెత్తడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను కుదువపెట్టి రైతు భరోసా కోసం అని రూ.10 వేల కోట్లు తెచ్చి రెండు నెలలు అవుతుంది.. మూడెకరాల వరకు రైతులకు కూడా రైతు భరోసా నిధులు పడలేదు. మూడెకరాల వరకు రైతు భరోసా ఇచ్చామని వ్యవసాయ మంత్రి చెబుతుంటే.. మూడెకరాల వరకు రైతులకు డబ్బులు వేయాలని ఉప ముఖ్యమంత్రి చెబుతున్నారు. పది వేల కోట్లు తెచ్చిన ప్రభుత్వానికి రూ.750 కోట్లు రైతు బీమా ప్రీమియం చెల్లించడానికి ప్రభుత్వానికి ఎందుకు మనసు రావడంలేదు? ఇది రైతు అనుకూల ప్రభుత్వమా? అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. రైతు బీమాను ప్రభుత్వం నీరు గార్చే ప్రయత్నం చేస్తుంది. రైతులు కష్టపడి పంటలు పండిస్తుంటే సాగునీళు లేక, కరెంటు లేక రైతుల పొలాలు ఎండుతున్నాయి, పశువులకు మేతగా మారుతున్నాయి, రాష్ట్రంలో అనేక సమస్యలతో రైతులు సతమతం అవుతున్నారు. యాసంగి సీజన్ మొదలయ్యే సమయానికి సమీక్ష చేయడంలో ప్రభుత్వం విఫలమయింది. రాష్ట్ర ప్రభుత్వ అన్ని వైఫల్యాలకు కారణం కేసీఆర్ అని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటుంది. రైతులు పంటలు వేసుకున్న తర్వాత రైతు కమీషన్ చైర్మన్ కోదండరెడ్డితో రైతులు పంటలు వేసుకోవద్దు అని చెప్పించారు. ఆ తర్వాత మళ్లీ ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖా మంత్రి చెప్పకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారితో సాగునీళ్లకు కొరత లేదని చెప్పించారు. మరి నీటికి, కరెంటుకు సమస్య లేకుంటే రైతులు దేనికి ఆందోళన చెందుతున్నట్లు ప్రభుత్వం సాగునీటి మీద సమీక్ష ఎందుకు చేయలేదు? అని నిరంజన్ రెడ్డి నిలదీశారు.

## భారతీయ భూవైజ్ఞానిక సర్వే సంస్థ (జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా)

# 175 వ వ్యవస్థాపక దినోత్సవం



**హైదరాబాద్ వెలుతురు మార్చి 04:**

భారత ప్రభుత్వం, గనుల మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ అయిన భారతీయ భూవైజ్ఞానిక సర్వే సంస్థ (జి.ఎస్.ఐ) 1851లో స్థాపించబడి 175 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న ప్రపంచంలోనే రెండవ అతి పురాతన మరియు అతిపెద్ద భువైజ్ఞానిక సర్వే సంస్థ. దేశవ్యాప్తంగా భూవైజ్ఞానిక సర్వే లను నిర్వహించి, ప్రభుత్వ, పరిశ్రమ మరియు ప్రజలకు అవసరమైన అందిస్తోంది.

హైదరాబాద్‌లోని సదరన్ రీజియన్ జి.ఎస్.ఐ అదనపు డైరెక్టర్ జనరల్ మరియు హెచ్.ఓ.డి. శ్రీ ఎస్.డి. పట్నాజే, జి.ఎస్.ఐ సీనియర్ అధికారులతో కలిసి హైదరాబాద్‌లోని జి.ఎస్.ఐ.టి.ఐ. లోని ఎం.ఎస్. కృష్ణన్ ఆడిటోరియంలో దీపం వెలిగించడం ద్వారా వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ ఆచారం 175వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల ప్రారంభోత్సవానికి ప్రతీక.



జి.ఎస్.ఐ శిక్షణ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్. రవి, ప్రముఖులను మరియు అధికారులను స్వాగతిస్తూ, హాజరైన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తన ప్రసంగంలో, ఆయన జి.ఎస్.ఐ యొక్క మార్గదర్శకులకు నివాళులర్పించారు, సంస్థ యొక్క నిర్మాణ సంవత్సరాలను మరియు దేశ నిర్మాణంలో దాని ముఖ్యమైన పాత్రను ప్రతిబింబించారు. ముఖ్యంగా ఇటీవలి భూశాస్త్ర అధ్యయనాలు మరియు ఖనిజ పరిశోధనలలో జి.ఎస్.ఐ సాధించిన విజయాలను కూడా ఆయన హైలైట్ చేశారు, అదే సమయంలో దాని వారసత్వాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

ఈ కార్యక్రమం యొక్క అదనపు డైరెక్టర్ జనరల్ మరియు చైర్మన్ శ్రీ ఎస్.డి. పట్నాజే తన ప్రారంభ ప్రసంగంలో, 1851లో రైల్వేల కోసం బొగ్గును కనుగొనడంలో దాని ప్రారంభ పాత్ర నుండి అత్యాధునిక భౌగోళిక శాస్త్ర ఆవిష్కరణలలో అగ్రగామిగా ప్రస్తుత స్థానం వరకు జి.ఎస్.ఐ పరిణామాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత సవాళ్లను పరిష్కరించడానికి అధిక-నాణ్యత ప్రమాణాలను నిర్వహించడం మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను స్వీకరించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. జాతీయ అభివృద్ధి కోసం ఖనిజ వనరుల అన్వేషణను పెంచడంలో జి.ఎస్.ఐ నిబద్ధతను కూడా ఆయన పునరుద్ఘాటించారు.

ముఖ్య అతిథి డాక్టర్ ఎం. రామకృష్ణన్, సీనియర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (రిటైర్డ్) హాజరైన సభలో ప్రసంగిస్తూ, జి.ఎస్.ఐ 175వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. ఈ మైలురాయి జి.ఎస్.ఐ యొక్క గొప్ప భౌగోళిక వారసత్వాన్ని గౌరవించడమే కాకుండా, దేశ పురోగతికి భౌగోళిక శాస్త్రీయ పరిశోధనలు, ఖనిజ అన్వేషణ మరియు సాంకేతిక ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడంలో దాని నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రసంగాల తర్వాత, జి.ఎస్.ఐ యొక్క మార్గదర్శక నాయకులను సత్కరించే సన్మాన కార్యక్రమం జరిగింది, వారు దేశ నిర్మాణానికి చేసిన అమూల్యమైన కృషిని గుర్తించారు. ఈ కార్యక్రమం సందర్భంగా, జి.ఎస్.ఐ వివిధ ఖనిజాలు, రాతి మరియు శిలాజ నమూనాలను ప్రదర్శించే ప్రదర్శన స్టాల్‌ను నిర్వహించింది. ఈ ప్రదర్శన వివిధ సంస్థల నుండి విద్యార్థులు, పరిశోధకులు మరియు విద్యావేత్తలను ఆకర్షించింది.

ఈ కార్యక్రమంలో 800 మంది పాల్గొన్నారు, వీరిలో ప్రముఖులు, అధికారులు, సిబ్బంది, జి.ఎస్.ఐ యొక్క రిటైర్డ్ ఉద్యోగులు, వాటాదారుల భూవిజ్ఞాన శాస్త్ర సంస్థల నుండి ఆహ్వానించబడిన అతిథులు, పాఠశాలలు, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాల నుండి విద్యార్థులు, పరిశోధకులు మరియు విద్యావేత్తలు పాల్గొన్నారని జి.ఎస్.ఐ పి.ఆర్.ఓ. డాక్టర్ మల్లేష్ గంజి వెల్లడించారు.

సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు

డాక్టర్ ఎం. రామకృష్ణన్, సీనియర్. డి.డి.జి. (రిటైర్డ్.) & ముఖ్య అతిథి
డా. ఎన్. కుటుంబరావు, డి.జి. (రిటైర్డ్.)
ఎం. రాజు, డి.జి. (రిటైర్డ్.)
కె. శశాంక, డైరెక్టర్, డి.ఎం.జి., తెలంగాణ
పి.కె. శర్మ, అదనపు. డైరెక్టర్, ఎ.ఎం.డి.
బి.ఆర్.వి. సుశీల్ కుమార్, వైస్ చైర్మన్ & ఎం.డి., టి.జి.ఎం.డి.సి.
బి. శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్, సింగరేణి
ప్రొఫెసర్ డాక్టర్ కె.వి. సుబ్బారావు (రిటైర్డ్, ఐ.ఐ.టి.-బి)
ఎస్.డి. పట్నాజే, ఎ.డి.జి. & హెచ్.ఓ.డి., జి.ఎస్.ఐ. & చైర్మన్
డాక్టర్ ఎస్. రవి, డి.డి.జి., జి.ఎస్.ఐ.టి.ఐ. & హోస్ట్
డాక్టర్ ఎల్. పి. సింగ్, డి.డి.జి., తెలంగాణ
ఎస్. ఎన్. మహాపాత్రో, డి.డి.జి., ఆంధ్రప్రదేశ్ ఎ. ఆచార్య, డి.డి.జి., & ఆర్.ఎం.హెచ్.-1
డాక్టర్ ఎం.ఎన్. ప్రవీణ్, డి.డి.జి., & ఆర్.ఎం.హెచ్.-2
కె. వి మారుతి, డి.డి.జి., & ఆర్.ఎం.హెచ్.-4

# హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పై ప్రత్యేక ఫోకస్

- మంత్రి పొన్నం ప్రభాకర్

- 7 మండలాల్లో వ్యక్తిగత సమస్యలు, గ్రామాల సమస్యల పై తక్షణ పరిష్కారానికి చొరవ
- సమస్యల పరిష్కారానికి క్యాంప్ ఆఫీస్ వేదికగా రోజంతా వినతుల స్వీకరణ
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళండి
- సంక్షేమ పథకాలు అందని వారి వివరాలు సేకరించండి
- మండలాల వారికి ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రీవెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 4:**

హుస్నాబాద్ నియోజకవర్గానికి శాసన సభ్యుడిగా గెలిచిన తరువాత మంత్రి పొన్నం ప్రభాకర్ తనదైన మార్కు చూపుతున్నారు. ఇప్పటికే ప్రతి మండలంలో అభివృద్ధి వేగంగా పరుగులు పెడుతుండగా అభివృద్ధి తో పాటు ప్రజా సమస్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఒక రోజు మొత్తం మండలాల వారీగా ప్రత్యేక సమయాన్ని కేటాయించి వారికి ఉన్న వ్యక్తిగత సమస్యలు ఆయా గ్రామాలు, మండలాల వారీగా ఉన్న సమస్యల పై హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వినతులు స్వీకరించారు. అక్కడే పలు అంశాలతో అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేశారు. మరిన్ని సమస్యల పై పరిష్కారానికి మార్గాలు చూపుతూ తానున్నంటూ భరోసానిచ్చారు. ప్రధానంగా సమస్యల్లో తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చదువుకున్న యువకులు మంత్రి దృష్టికితీసుకొచ్చారు.విద్య ,వైద్యం,ఉపాధి కల్పన, సాగునీరు అందించడమే తమ ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి రేపు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేశారు. ఇప్పటికే గతంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా ద్వారా 5 వేల మంది నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పించారు. దాంతో పాటు వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ చూపారు. వేసవి కాలం ప్రారంభమైందని గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అటు అధికారులకు ఇటు గ్రామశాఖ అధ్యక్షులకు సూచించారు. గ్రామాల్లో ఉన్న పార్టీ ముఖ్య నేతలకు పలు అంశాల పై సూచించారు. గ్రామాల్లో ఏ సమస్య అన్న తమ దృష్టికి తీసుకురావాలని తమ కార్యాలయంలో నిరంతరం సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం జరుగుతుందని సూచించారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని , గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ వేగంగా జరుగుతుందని త్వరలోనే ఈ ప్రాజెక్టు ల ద్వారా సాగునీరు అందిస్తామన్నారు. నియోజకవర్గంలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. ఇంకా గ్రామాల్లో రోడ్లు అవసరం ఉన్నాయా అని ఆరా తీశారు. పలు గ్రామాల్లో నూతనగ్రామపంచాయతీభవనాలు , కమ్యూనిటీ హాల్ లు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను మంత్రి వద్దకు తీసుకొచ్చారు.గ్రామాల్లో పాత కొత్త నేతలు సమన్వయం చేసుకొని పని చేయాలని పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ మంచి అవకాశాలు వస్తాయని సూచించారు. గ్రామాల్లో ప్రజల చేత నేతలు మంచి పేరు తెచ్చుకోవాలని, గ్రామాల్లో పార్టీ మరింత బలోపేతం దిశగా తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా అన్ని మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నేతలు పని చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్,సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్ అమలు చేస్తున్నామని గ్రామాల్లో ఇవి రాని వారు వెంటనే అధికారుల వద్ద పిర్యాదు చేయాలని సూచించారు. ఇందుకు పార్టీ నేతలు వారికి అండగా ఉండాలన్నారు.రైతులకు 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని ఇంకా ఎవరికైనా రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తి కాకపోతే వెంటనే వ్యవసాయ అధికారులను కలిసి వివరాలు ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని ఇల్లు లేని వారికే మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తున్నామని ఎన్నికల కోడ్ అయిపోయిన తరవాత కొత్త రేషన్ కార్డులు వస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే భూమి లేని ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల అయ్యాయని ఎవరికైనా భూమిలేని ఉపాధి కూలీలకు డబ్బులు జమ కాకపోతే తెలిపాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఎవరెంతో వారికంత న్యాయం చేయడానికి కుల గణన చేశామని ఈనెల 6 న జరిగే కేబినెట్ లో 42 శాతం రిజర్వేషన్ ల చట్టబద్ధత పై కేబినెట్ ఆమోదించుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.



## సంపాదకీయం..

# విస్తరణ దిశగా బిజెపి అడుగులు !

మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో ఘనవిజయం తరవాత బిజెపి ఏ మాత్రం తగ్గడంలేదు. ఢిల్లీ గెలుపును ఆకాశమంత చేసి ప్రచారం చేసుకున్నారు. ఢిల్లీ ఎన్నికలకు ముందే జరిగిన వరుస ఎన్నికల ఫలితాలు బిజెపికి అనుకూలంగా రావడంతో ఇక బిజెపి మరింత దూకుడు ప్రదర్శించే అవకాశం ఉంది. జమిలి ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారం జరుగుతున్న వేళ బీజేపీ సత్తా చాటి తనకు తిరుగులేదన్న సంకేతాలు ఇచ్చింది. బీహార్‌లోనూ సొంతంగా పాగా వేసేలా ప్రయత్నాలు మొదలు పెట్టారు. బెంగాల్లో మరోమారు తమవంతుగా ప్రయత్నాలు చేపట్టారు.ఈ రెండు రాష్ట్రాల ఎన్నికలు బిజెపికి అత్యంత ముఖ్యం. ఓ రకంగా చెప్పాలంటే బిజెపి ఎత్తుల ముందు కాంగ్రెస్ పెద్దగా ప్రభావం చూపలేక పోతోంది. అంబేద్కర్, రాజ్యాంగం పేరుతో కాంగ్రెస్ ఎంత రచ్చ చేసినా ప్రజలు పెద్దగా పట్టించుకోరు. అలాగే బిజెపి ఎత్తులన్నీ కాంగ్రెస్‌ను పెద్ద దెబ్బకొట్టేలా ఉంటాయి. ఇవేవీ పెద్దగా ప్రభావం చూపవని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు కొట్టి పారేసినా.. ప్రజల్లో నాటుకున్న భావనలను మాత్రం తోసిపుచ్చలేం. బీజేపీ కూటమి వరుస విజయాలు బిజెపిని తిన్నగా కూర్చోనివ్వడం లేదు. అందుకే దక్షిణాదిలో పాగా వేసేందుకు పావులు కదుపుతోంది. తమిళనాడు, కేరళలో త్వరలో ఎన్నికలు రానున్నాయి. అన్నీ అనుకున్నట్టు జరిగితే బీజేపీతో చేతులు కలిపేందుకు ఆయా రాష్ట్రాల్లో చిన్నాచితక పార్టీలు క్యూ కడుతున్నాయి.ఢిల్లీ విజయం బీజేపీకి జాతీయ స్థాయిలో మరింత బలాన్ని ఇచ్చింది. అలాగే రేపు జరగగబోయే వివిధ రాష్ట్రాల ఎన్నికలకు కూడా బూస్ట్ కానుంది. తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో మున్ముందు మేలు చేస్తుందనే భావన ఉంది. ఈశాన్య రాష్ట్రాలు దేశ రాజకీయాలను ప్రభావితం చేయలేకపోయినా.. దేశంలో అంతటా బిజెపికి బలం ఉందని చెప్పుకోవడానికి పనికి వస్తుంది. చిన్న రాష్ట్రాలనైనా గుప్పిట పెట్టుకోవాల్సిందే అన్నది బిజెపి రాజకీయం. దేశ రాజకీయాలు ప్రధానంగా ఉత్తర భారతదేశం చుట్టూనే తిరుగుతూ ఉంటాయి. కాబట్టే ఇటు ఈశాన్య రాష్ట్రాలను జాతీయ పార్టీలు పెద్దగా పట్టించుకోలేదు. అక్కడ లోక్‌సభ స్థానాలు కూడా చాలా తక్కువ కావడం అందుకు మరో కారణం. కానీ బిజెపి వచ్చాక ఈ చిన్న రాష్ట్రాల్లో కూడా పాగా వేయాలన్న లక్ష్యంతో పనిచేసింది. ఈ క్రమంలోనే తెలంగాణలో కూడా పాగా వేయాలన్న పట్టుదలతో ఉంది. అందుకే తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎపిలోనూ పాగా వేయకున్నా బలపడాలన్న పట్టుదలతో ఉంది. అందుకే టిడిపితో కలిసి అధికారం పంచుకుంది. పవన్ కళ్యాణ్ ఇప్పుడు దక్షిణాదిలో బిజెపికి తురుపు ముక్క కానున్నారు. ఆయన సనాతన ధర్మం పేరుతో చేస్తున్న యాత్రలకు మంచి స్పందన వచ్చింది. ప్రస్తుత సమీకరణాలను మాత్రం బిజెపి బాగా అధ్యయనం చేయడం ద్వారా రానున్న ఎన్నికల నాటికి బలోపేతం కావాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. వీటన్నింటిపై అమిత్ షా బీజేపీ రాష్ట్ర స్థాయిలో ఉన్న అగ్రనాయకత్వాలతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నారు. ఇలా ప్రతి అంశంపై చర్చించిన బీజేపీ పెద్దలు మార్గనిర్దేశనం చేయబోతున్నట్లు సమాచారం. అమిత్ షా రాష్ట్ర రాజకీయాల్లో తరచూ జోక్యం చేసుకుని ఎలా ముందుకు వెళ్లాలో సూచిస్తున్నారు. విచిత్రమేమంటే ఏడు దశాబ్దాల పాలనలో కాంగ్రెస్ అనుసరించిన సంస్కృతిని ప్రధానమంత్రి నరేంద్రమోద, అమిత్ షాలు అమలు చేస్తున్నారు. దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకోవడం, పార్టీల్లో సీనియర్లను పక్కన పెట్టడం, ముఖ్యమంత్రులను మార్చడం తదితర నిర్ణయాలన్నీ గతంలో కాంగ్రెస్ చేసి చూపింది. బిజెపి రాజకీయాల తీరు కాంగ్రెస్ సంస్కృతికి ఏ మాత్రం భిన్నంగా లేవనడానికి అనేక నిర్ణయాలు ఉదాహరణగా నిలుస్తాయి. ఈ మొత్తం వ్యవహారంలో అధికారమే లక్ష్యంగా మోడీ ద్వయం అడుగులు వేస్తోంది. మన్మోహన్ సింగ్‌ను కీలుబొమ్మ ప్రధానమంత్రిగా అభివర్ణించిన వారే మోడీ హయాంలో ఇప్పుడంతా కీలుబొమ్మలుగా మారారు. మోదీ హయాంలో బిజెపి కూడా కాంగ్రెస్ మాదిరే అధిష్ఠానవర్గాన్ని అత్యంత బలోపేతంగా మార్చి ప్రజలు, వారు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల అభిప్రాయానికి విలువలేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నది. మోదీ హవా కూడా ఆయన ఆకర్షణ ఓట్లు తేగలిగినంత కాలమే సాగుతుంది. స్థానికంగా బలహీనులైన, కీలుబొమ్మలైన నేతలను ప్రోత్సహిస్తే కేంద్రం బలహీనపడ్డప్పుడు తదనుగుణంగా రాష్ట్రాల స్థాయిలో కూడా బిజెపి కుప్పకూలిపోతుంది. అయితే ఇకముందు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్న దానిపైనే భవిష్యత్ రాజకీయం ఆధారపడి ఉంటుంది. ఇప్పుడు బిజెపి అధ్యక్షపదవికి ఎన్నిక జరగాల్సి ఉంది. బలమైన నేతకోసం గాలిస్తున్నారు. పార్టీని వ్యూహాత్మకంగా ముందుకు తీసుకుని వెళ్లగలిగే నేతకావాలి. దక్షిణాదికి చెందిన నేతల్లో ఒకరిని కూడా పరిశీంచే అవకాశం ఉంది. నిజానికి వెంకయ్యనాయుడు లాంటివారు పార్టీలో ఉండివుంటే అధ్యక్షపదవికి అవకాశం ఉండేది. దక్షిణాదిలో అలాంటి నేతలు లేరనే చెప్పాలి. తెలంగాణలో కూడా సమర్థుడైన, బలమైననేతను పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకోవాల్సి ఉంది. నిజానికి బిజెపి ఇప్పుడు మైనార్టీలో ఉంది. ముందుగా మెజార్టీ సాధించే ప్రయత్నాలు చేయడానికి మోడీద్వయం ఆలోచనచేస్తూ ఉంటుంది. ఎన్‌డిఏగా ఉన్నప్పటికీ సొంత బలం కోసమే బిజెపి ప్రయత్నాలు చేస్తుంది. అది కూడా ఈ యేడు మొదలు పెట్టినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. పార్టీని బలోపేతం చేయడం, అన్ని రాష్ట్రాల్లో అధికారం దక్కించు కోవడమే బిజెపి ముందున్న ప్రధాన లక్ష్యంగా చూడాలి. బీజేపీకి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్న పార్టీలు ఒక్క తాటిపైకి రావడానికి కసరత్తు కూడా పెద్దగా జరగడం లేదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీలన్నీ కూడా అవకాశం కోసం చూస్తున్నాయి. ఇప్పటికే బిఆర్‌ఎస్, టీఎంసీ,డీఎంకే,ఎన్సీపీ, శివసేన ,ఎస్పీ, ఆర్జేడీ పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తున్నాయి. హిందీ వ్యతిరేకతతో తమిళనాడు సిఎం స్టాలిన్ తన స్థానం పదిలం చేసుకునే పనిలో ఉన్నారు. బిజెపిని నిలువరించాలని అనుకుంటున్న శక్తులను కూడగట్టాలని చూస్తున్నా.. ఎవరికి కాలం కలసి రావడం లేదు. అన్ని ప్రాంతీయ పార్టీలు జట్టుగా బీజేపీపై రాజకీయ పోరాటం కోసం ఎజెండా సిద్ధం చేసే కసరత్తు చేస్తే తప్ప ఫలితం ఉండదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న ప్రాంతీయ పార్టీలు లెక్కలు వేస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల కూటమి ఏర్పాటుపై మరింత వేగం పెంచే అవకాశం కోసం చూస్తున్నాయి. అయతే అది సాధ్యం కాదని ఇప్పటికే తేలింది.

# కాంగ్రెస్‌లో కీచురాళ్ల రొద

- పదవుల కోసం పార్టీనే భ్రష్టు పట్టించే నేతలు
- గట్టిగానే వార్నింగ్ ఇచ్చేలా మీనాక్షి నటరాజన్ చర్యలు





**హైదరాబాద్,మార్చి4( వెలుతురు):**
తెలంగాణ కాంగ్రెస్‌లో సన్వయం లోపించిందా ..అంటే ఔననే సమాధానం వస్తోంది. విమర్శలను గట్టిగా తిప్పికొడ్డంలో విఫలం అవుతున్నారు. అలాగే మీనాక్షి నటరాజన్ వచ్చాక వేగంగా పరిణామాలు మారు తున్నాయి. వీటిని ఆధారం చేసుకుని సిఎం రేవంత్ రెడ్డిని మార్చడం ఖాయమని బిజెపినేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. ఇవన్నీ ఎలా ఉన్నా కాంగ్రెస్‌లో మాత్రం ఎవరికి వారే యమునా తీరే అన్నచందంగా ఉన్నారు. అయితే మీనాక్ష నటరాజన్ కొంత కటువుగానే ఉంటానని సంకేతాలు ఇచ్చారు. తీన్మార్ మల్లన్న పార్టీ నుంచి సస్పెండ్ చేయడం,కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ నివాసంలో మున్నూరు కాపు నేతల సమావేశంపైనా ఆమె గట్టిగానే మందలించారు. ఈ క్రమంలో ఆమె కటువుగా ఉంటే కనీసం పార్టీలో కట్టుబాట్లు అయినా కఠినంగా ఉంటాయని పలువురు భావిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ. ఎవరికి వారు తామే గొప్పఅనుకుంటారు. వాడి పీకుడెంత అన్న ధోరణిలో ఉంటారు. ఇలాంటి సందర్భంలో మీనాక్షి రావడంతో కొంత పార్టీలో ఆందోళన, అలజడి మొదలయ్యిందనే చెప్పాలి. గత కొంతకాలంగా అధికార కాంగ్రెస్ పార్టీ కట్టుబాట్లకు ఆ పార్టీ సీనియర్ నాయకులే తూట్లు పొడిచేలా వ్యవహరిస్తున్నారు. అధికారం దక్కడంతో తమకు తిరుగు లేదని భావిస్తున్నారు. నిజానికి కెసిఆర్ కుటుంబ పాలన, అహంకారం, బిజెపి నుంచి బండి సంజయ్‌ను మార్చడం ఇత్యాదికారణాల వల్ల కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. అంతేకానీ కాంగ్రెస్‌పై ప్రేమతో ప్రజలు ఓట్లు వేయలేదు. దీనిని విస్మరించిన నేతలు ఇక తమకు తిరుగులేదన్నరీతిలో వ్యాఖ్యలుచేస్తున్నారు. గ్రామస్థాయి లో సమస్యలను విస్మరిస్తున్నారు. అందుకే ఇటీవల హద్దుమీరుతున్న ఈ నాయకుల తీరు పట్ల అధిష్ఠానాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. వీరి వైఖరి వల్ల కాంగ్రెస్ పార్టీ ఎ÷-పుడూ ఇంతేనని ప్రజల్లో బలంగా నాటుకున్న అభిప్రాయం మరింత బలపడింది. అందుకే పార్టీ గీత దాటుతున్న వారిని కట్టడి చేయడంలో భాగంగానే రాష్ట్ర పార్టీ ఇంచార్జిగా మీనాక్షి నటరాజన్‌ను నియమించినట్టు చెబుతున్నారు. తన తొలి సమావేశంలోనే పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని మీనాక్షి నటరాజన్ హెచ్చరించడం ఈ వాదనకు బలం చేకూర్చుతోంది. పార్టీ నేతలను కట్టడి చేయడంలో పూర్వ ఇంచార్జి దీపాదాసు మున్షీ విఫలం అయిందని అధిష్ఠానం భావించడం వల్లనే కొత్త ఇంచార్జిని నియమించినట్టు పార్టీ వర్గాల సమాచారం. అలాగా మీనాక్షి కూడా కటౌట్లకు, పొగడ్తలకు, సన్మానాలకు దూరంగా ఉంటున్నారు. ఇకపోతే అధికారంలోకి రావడంతో కొందను పదవుల కోసం పట్టుబడుతున్నారు.మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టులు ఆశించే కొందరు సీనియర్లు పార్టీ పెద్దలను బ్లాక్‌మెయిల్ చేయడానికి వెనుకాడటం లేదన్న వాదనా ఉంది. వీటికి తోడుగా తాజాగా ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ పదవుల భర్తీ కూడా తోడైందని చెబుతున్నారు. పార్టీలో పదవులను పొందాలనుకునే నాయకులు నయానో భయానో పార్టీ పెద్దలను బెదిరించడానికి కుల రాజకీయాలకు తెర లేపారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మంత్రివర్గం లో ఎలాగైనా స్థానం సంపాదించే వ్యూహంతో మొదట పార్టీ వైఖరితో సంబంధం లేకుండా సీనియర్ నాయకుడు వివేక్ వెంకటస్వామి పెద్ద ఎత్తునా మాలల సభ నిర్వహించారు. నిజానికి ఆయనింటినుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపి ఉన్నా..ఇంకా అసంతృప్తిని ప్రకటిస్తున్నారు. ఎస్సీ వర్గీకరణపై పార్టీ వైఖరిని ప్రశ్నించే విధంగా వివేక్ వెంకటస్వామి తన సామాజిక వర్గాన్ని రెచ్చగొట్టేలా సభలుపెట్టి సవాల్ విసిరారు. మంత్రివర్గ విస్తరణలో స్థానం సంపాదించడానికే ఆయన కొంత బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారన్న ఫిర్యాదులు అధిష్ఠానానికి అందాయి. ఈ నేపథ్యంలో ఆయన ఢిల్లీకి వెళ్లి పార్టీ పెద్దలకు వివరణ ఇచ్చుకోక తప్పలేదని అంటున్నారు. అలాగే ఇటీవల మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్ కూడా తన సామాజికవర్గం నేతలతో సమావేశం నిర్వహించి పార్టీ ముఖ్యులపై తీవ్ర ఆరోపణలు చేసారు. సికింద్రాబాద్ బరిలో దానం నాగేందర్‌కు కాకుండా తనకు టికెట్ ఇచ్చి ఉంటే గెలిచేవాడనని అంజన్‌కుమార్ యాదవ్ వ్యాఖ్యనించారు. ఎంపి టికెట్ నిర్ణయం అనేది అధిష్ఠానం తీసుకున్న నిర్ణయమే తప్ప అది రాష్ట్ర నాయకుల నిర్ణయమన్న విషయం కాదన్నది అంజన్‌కుమార్ యాదవ్ వంటి సీనియర్ నాయకుడికి తెలియదనుకోవడానికి లేదు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీని దక్కించుకోవడానికే తన సామాజికవర్గం నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ పెద్దలను పరోక్షంగా దారికి తెచ్చుకునే వ్యూహంతోనే అంజన్‌కుమార్ యాదవ్ ఈ సమావేశం ఏర్పాటు చేసి ఉంటారని రాజకీయ పరిశీలకులు కూడా అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పటికే ఆయన తనయుడు రాజ్యసభ ఎంపిగా ఉన్నారు. అయినా తనకు కూడాపదవి కావాలన్నది ఆయన కోరిక.అంజన్‌కుమార్ యాదవ్ బాటలోనే మరో సీనియర్ నాయకుడు వి హనుమంతరావు తన సామాజిక వర్గం నేతలతో సమావేశం ఏర్పాటు చేసి పదవులలో తమ సామాజికవర్గం నేతలకు అన్యాయం జరిగిందనే వాదన గట్టిగా వినిపించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవి కోసమే విహెచ్ ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు అధిష్టానం పెద్దలు భావిస్తున్నట్టు తెలిసింది. సొంత పార్టీ నేతలతో కాకుండా ప్రతిపక్ష పార్టీలలో ఉన్న తమ సామాజిక వర్గం నేతలను కూడా ఈ సమావేశానికి విహెచ్ ఆహ్వానించడమే కాకుండా మున్నూరు కాపులకు కాంగ్రెస్ హయాంలో అన్యాయం జరుగుతుందనే విమర్శలు చేయించడాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం కోరేలా ఉంది.ఇవన్నీకూడా మీనాక్షి నటరాజన్ అధ్యయనం చేస్తున్నారు. ఇకపోతే మరో సీనియర్ నాయకుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తనకు కేబినేట్ బెర్త్ కల్పించాలి. పరోక్షంగా అధిష్టానానికి హెచ్చరికలు చేశారు. మల్‌రెడ్డి వర్గీయులు ఓ అడుగు ముందుకేసి కాబోయే మంత్రి మల్‌రెడ్డి రంగారెడ్డి అనే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన విషయం అధిష్ఠానం దృష్టికి వెళ్లినట్టు తెలిసింది. మూసీనది ప్రక్షాళనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రా ఏర్పాటు చేయగా, దానిని ప్రతిపక్ష నాయకుల కంటే ముందుగానే 'హైడ్రా..గిడ్రా జానా నహీ' అంటూ ప్రభుత్వ నిర్ణయాన్ని ఎమ్మెల్యే దానం నాగేందర్ తప్పు పట్టారు. తన వ్యాఖ్యలకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నట్టు పలుమార్లు చెబుతున్నా ఆయన నుంచి పార్టీ వివరణ కోరలేక పోయింది. అలాగే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా మందునుంచీ మంత్రిపదవి కావాలని కోరుకుంటు న్నారు. తనకు హోంమంత్రిపదవి ఇస్తే కెసిఆర్‌ను బొక్కలో వేస్తానని ప్రకటించారు. టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా ఉన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి కూడా వివాదంలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ప్రస్తుత వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పార్టీలో కొందరు నాయకులకు డబ్బులు ఇచ్చి టికెట్ తెచ్చుకున్నారని చిన్నారెడ్డి స్వయంగా ఆరోపించారు. పైగా మహబూబ్‌నగర్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి రూ. 90 కోట్లు తీసుకొని పార్టీని మోసం చేసారని కూడా చిన్నారెడ్డి తీవ్ర ఆరోపణలు చేసారు. పార్టీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ పదవిలో ఉన్న నాయకుడే ఈ విధంగా క్రమశిక్షణ తప్పి మాట్లాడటం ఎంత వరకు సమంజసమని పార్టీలో చర్చగా మారింది. ఇలా ఒకరి తర్వాత ఒకరు పార్టీ సీనియర్ నాయకులే ప్రభుత్వానికి, పార్టీకి తలనొప్పిగా మారడాన్ని అధిష్ఠానం సీరియస్‌గా తీసుకుందని పార్టీ వవర్గాల సమాచారం. వీరందరిని దారిలో పెట్టేందుకే మీనాక్షికి పూర్తి అధికారాలు ఇచ్చారని అంటున్నారు.

# భారత్‌లో టెస్లా పరుగులు ఖాయం

## ముంబైలో తొలి షారూమ్ కోసం ఒప్పందం

**ముంబై,మార్చి4( వెలుతురు):**
ముంబైలో తన మొదటి షోరూమ్ కోసం ఒప్పందాన్ని ఖరారు చేయడంతో టెస్లా భారతదేశంలో ప్రారంభించటానికి దగ్గరగా ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశించడానికి సిద్ధమవుతున్న ఈ సమయంలో కంపెనీకి ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఇటీవలి మీడియా నివేదికల ప్రకారం, టెస్లా ముంబైలోని ప్రధాన బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ లో 4,000 చదరపు అడుగుల వాణిజ్య సముదాయాన్ని బుక్ చేసుకుంది. ఈ ఫ్లాగ్‌షిప్ షోరూమ్ టెస్లా తాజా ఎలక్ట్రిక్ మోడళ్లను ప్రదర్శిస్తుంది. టెస్లా నెలవారీ అద్దెను దాదాపు రూ.35 లక్షలు అంటే చదరపు అడుగుకు రూ.900 గా నిర్ణయించింది. లీజు ఒప్పందం ఐదు సంవత్సరాలు. టెస్లా ఇప్పటికే ఢిల్లీలోని ఏరోసిటీ కాంప్లెక్స్‌లో రెండవ షోరూమ్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. టెస్లా భారతదేశంలో తన ఉనికిని విస్తరించాలని యోచిస్తోంది. అలాగే దీని కోసం కంపెనీ ఢిల్లీ, ముంబై, పూణెళి వంటి నగరాల్లో అనేక ప్రాంతాలను ఎంచుకోగా, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ కంపెనీ తన మొదటి షోరూమ్‌ను




ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ప్రారంభించాలని యోచిస్తోంది. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రాంతాలలో ఒకటి. దీనితో పాటు టెస్లా ఢిల్లీలోని ఏరోసిటీలో తన షోరూమ్‌ను కూడా ప్రారంభించాలని యోచిస్తోంది. భారతదేశంలోకి టెస్లా ప్రవేశం ఎలక్ట్రిక్ వాహన (ఇ÷ఎ) మార్కెట్‌లో పోటీని పెంచడమే కాకుండా భారతదేశ ఆటోమొబైల్ రంగానికి ఒక కొత్త విప్లవంగా కూడా నిరూపించుకోనుంది.టెస్లా మోడల్స్ భారతదేశంలో ప్రీమియం ఆఫర్‌లుగా ఉండనున్నాయి. ధరలు దాదాపు రూ. 21 లక్షల నుండి ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

**( ఆధ్యాత్మిక చింతన )**

# భక్తులకు అండగా పరమాత్ముడు!

**తిరుమల,మార్చి4( వెలుతురు):**
భగవంతుడు ఎల్లవేళలా తనయందు భక్తి కలిగిన వారికి ఏదో రూపంలో అండగా ఉంటూనే ఉంటారు. శరణాగతి కోరుకుంటే అభయం ఇస్తుంటాడు. భక్తితో తనను శరుణు వేడుకున్న వారికి అండగా ఉంటానని మన పురాణాలు, ఉపనిశత్తులు చెబుతున్నాయి. పురాణాలు, ఇతిహాసాల్లో ప్రహ్లాదాదులంతా ఇలాగే భక్తిని చాటారు. భగవంతుడు వారికి అండగా నిలిచాడు. అంటే భక్తికి భగవంతుడు వశమవుతాడన్నది సత్యం. ప్రతిఫలాపేక్ష లేకుండా తనను కొలువుమని గీతాచార్యుడు చెప్పాడు. ఆధునిక కాలంలోనూ ఇదే పద్ధి కొనసాగుతోంది. గుడికి వెళ్లడం భక్తితో చేయాలని అంటారు. భగవంతుని మీద పరిపూర్ణమయైన ప్రేమ కలిగి ఉండడమే భక్తి. అది అమృతానంద స్వరూపం. త్యాగరూపమైనది అయి ఏ కోర్కెలూ లేని స్థితిలో ఉండాలి. అదే మోక్ష అని నారద భక్తి సూత్రాలు చెబుతున్నాయి. భగవద్గీతలోని 'భక్తియోగం' భక్తి తత్త్వాన్నీ, లక్షణాల్నీ విపులంగా తెలిపింది. శ్రీమద్భాగవతం భగవద్భక్తుల లక్షణాలను, భక్తి స్వరూపాన్నీ సవిస్తరంగా ఆవిష్కరించింది. మానవునికి క్రోధం, శోకం లాంటి ఎన్నెన్నో అనుభూతులు ఉన్నా ప్రేమ లాంటి మధురమైన అనుభూతి మరేదీ లేదు! ప్రేమ పొందడం కన్నా ప్రేమించడం ఇంకా మధురం. మానవునికి స్వతహాగా ప్రేమించే లక్షణం ఉన్నా... ఆ ప్రేమ ఒక వ్యక్తికో, ఒక వస్తువుకో మాత్రమే పరిమితమవుతుంది. అప్పుడప్పుడు మాత్రమే కనిపిస్తూ, స్వార్థభావంతో కలుషితమౌతూ, విచ్ఛిన్నమైపోతూ ఉంటుంది. దీనినుంచి బయటపడి ప్రేమతత్వాన్ని అలవర్చుకుంటే భగవంతుడు వశమవుతాడని పురాణాలు చెబుతున్నాయి. నిష్కామంగా ప్రేమించడాన్ని సాధన చెయ్యాలి. ఈ జగత్తులో భగవంతుడు సర్వవ్యాప్తి. సమష్టి రూపమైన భగవంతుని పట్ల... సాధకులు చేసే 'నిష్కామప్రేమ' అనే ఈ ఉపాసనాక్రమానికి కూడా 'భక్తి' అనేదే వ్యవహార నామం. భక్తి సార్వజనీనం, భేదరహితం కావడంవల్ల నిజమైన భక్తిలో లోపాలు ఉండవు. అనంతమైన భగవత్తత్త్వానికి అనంతమైన కళ్యాణ గుణాలు, రూపాలు, నామాలు ఉన్నాయి! వాటిలో రాముడు, కృష్ణుడు, శివుడు, లలిత తదితర సంపూర్ణ దేవతామూర్తుల్ని ఉపాసనా సౌలభ్యం కోసం వేద, పురాణాలు మనకు అందించాయి. భక్తులు తమకు ఇష్టమైన ఒక దేవతా మూర్తిని స్వీకరించి, సమస్త దేవతలనూ, సమస్త జగత్తునూ ఆ మూర్తిలోనే ఉన్నట్టు భావించి, పరదేవతగా ఉపాసించడం ద్వారా భక్తిని కలిగి ఉండాలి. మనసు మరే ఇతర విషయాల మీద, ఇతర దేవతా రూపాల మీద కాకుండా... ఆ ఇష్టదేవతామూర్తి పైనే నిరంతరం లగ్నం కావాలి. భగవంతుడు అనేక విభూతులలో, అనేక కార్యాలు చేస్తూ, వేర్వేరు పేర్లతో, వేర్వేరు రూపాలతో, వేర్వేరు తత్త్వాలుగా కనిపిస్తాడు. మనం ఏ రూపంలో భక్తితో కొలిస్తే భగవంతుడు ఆ రూపంలో మనకు సాక్షాత్కరిస్తాడు. మానవుడు తాను కల్పించుకొనే మానవ సంబంధాలనే భగవంతునితో కల్పించు కొని... తద్వారా భగవంతునికి మరింత చేరువ కాగలడు. భగవంతునితో అవిచ్ఛిన్నమైన నిరంతర సాన్నిహిత్యం కలిగిన నాడు మానవుడు నిత్యానంద స్థితిని చేరుకుంటాడు.



# పిగ్లీ పూర్ ఆంజనేయ దేవాలయంలో చోరీ ముఠా అరెస్ట్

## - సీఐ అంజిరెడ్డి



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, మార్చి 4:**
పలు ప్రాంతాల్లో వివిధ దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న ముఠాను రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ పోలీసులు పట్టుకున్నారు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లా పూర్ మెట్ మండలం పిగ్లీ పూర్ గ్రామంలోని అభయ ఆంజనేయ ఆలయంలో చోరీ చేసిన మేడ్చల్ జిల్లా కు చెందిన రంగ వేణు,ఇయాజ్ షరీఫ్ లను అరెస్టు చేసినట్లు అబ్దుల్లా పూర్ మెట్ పోలీస్ స్టేషన్ సీఐ అంజిరెడ్డి తెలిపారు,వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానం గా బైక్ పై ఉన్న వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా పిగ్లి పూర్ గ్రామం తో పాటు ఇబ్రహీం పట్నం, దుండిగల్,బీబీనగర్, ఘట్కేసర్ ప్రాంతాల్లోని పలు దేవాలయాల్లో చోరీలను చేసినట్లుగా వారు అంగీకరించారని సీఐ అంజిరెడ్డి వివరించారు, అయితే పిగ్లి పూర్ గ్రామంలోని అభయ ఆంజనేయ ఆలయంలో వెండిని చోరీ చేసినట్లు వాటిన్ని స్వాధీనం చేసుకున్నామని సీఐ అంజిరెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా మునగపాటి పరమేష్ నేత





**రంగారెడ్డి జిల్లా వెలుతురు మార్చి 04:**
తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ నేత ఆధ్వర్యంలో మునగపాటి పరమేష నేత కి తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పదవి కి ఉత్తర్వులు జారీ చేసినారు ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొసికే ఐలయ్య చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాన్ని అందజేసినారు మరియు ఈ యొక్క కార్యక్రమంలో పద్మశాలి ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు హృదయపూర్వక అభినందనలు.

# కిండర్ షేన్ స్కూల్ లో ఆందోళన చేసిన విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు

- స్కూల్ ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేసిన స్కూల్ యాజమాన్యం



**వెలుతురు, పెద్ద అంబర్ పేట్, మార్చి 4 :**
రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ పరిధిలోని కిండర్ షెన్ స్కూల్ లో చదువుతున్న ఓ విద్యార్థి పై స్కూల్ ప్రిన్సిపాల్ నుదిటి బొట్టు పెట్టుకొని స్కూల్ కు వచ్చాడనే విషయం లో విద్యార్థి పై దాడి చేయగా స్కూల్ లో విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు, దీంతో స్కూల్ యాజమాన్యం వెంటనే స్పందించి తప్పు జరిగిందని విద్యార్థి కి క్షమాపణ చెప్పి స్కూల్ లో ఎలాంటి సంఘనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు, ఈ ఘటనపై స్కూల్ యాజమాన్యం వెంటనే స్పందించి ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేసింది,అయితే విద్యార్థి ని వాష్ రూమ్ లోకి తీసుకెళ్లి బలవంతంగా బొట్టు ను నీటి తో కడిగివేయించడం తో విద్యార్థి పాఠశాలలో జరిగిన సంఘటన పై తన తండ్రి ఫిర్యాదు చేసినట్లు దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు , విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనకు దిగడంతో కిండర్ షెన్ స్కూల్ లో గందరగోళం ఏర్పడింది, దీంతో విద్యార్థి సంఘాల నాయకుల ఆందోళన కు దిగి వచ్చిన పాఠశాల యాజమాన్యం వెంటనే స్కూల్ ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేసింది, దీంతో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థుల సంఘాల నాయకులు ఆందోళన ను విరమించారు, అయితే మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,



# సాహెబ్ నగర్ 201/1 సర్వే నెంబరు లో ఉన్న భూ రిజిస్ట్రేషన్ల నిలిపివేత

- ఫారెస్ట్- రిజిస్ట్రేజన్ల అధికారుల తో మాట్లాడిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి
- కొంతకాలంగా ప్లాట్ల రిజిస్ట్రేషన్ ఆగిపోవడం తో ప్రజల ఆందోళనలు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 4:**
గత కొన్ని రోజులుగా వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం అవుతున్న బి.యన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ కలన్ 201/1 సర్వే నెంబర్లో రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని గుర్రంగూడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (FRO) వనస్థలిపురం సబ్-రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు లేఖ రాశారు , దీంతో సబ్-రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్లు నిలిపివేశారు ,ఈ విషయాన్ని కాలనీవాసులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే సంబంధిత ఫారెస్ట్ అధికారులతో డీఎఫ్ ఓ సుధాకర్ రెడ్డి ,మరియు ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాస్ రెడ్డి లతో ఫోన్‌లో మాట్లాడి,ఆ భూమి అటవీ భూమి కాదని వివరించారు. గతంలో హుడ్ (A) లేఅవుట్ కోసం 77 ఎకరాలకు ఫారెస్ట్ ఎన్ ఓ సి కూడా మంజూరయ్యిందని, అలాగే 118 జీఓ ప్రకారం కాలనీవాసులకు కన్వీనియన్స్ డీడ్లు కూడా జారీ చేయబడినట్లు ఆయన తెలియజేశారు. రిజిస్ట్రేషన్ల పునరుద్ధరణ కోసం డీఎఫ్ ఓ కు ఒక లేఖను కాలనీవాసులతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అందజేశారు. ఈ ప్రక్రియ ఆలస్యం అవుతుందని ఈ రోజు కాలనీ సంక్షేమ సంఘ నాయకులతో కలిసి ఎమ్మెల్యే సైఫాబాద్‌లోని అరణ్య భవన్‌లో డీఎఫ్ ఓ సుధాకర్ రెడ్డిని కలసి సమస్యను వివరించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు, సమస్యను సమగ్రంగా అర్థం చేసుకున్న డీఎఫ్ ఓ సానుకూలంగా స్పందించి, రిజిస్ట్రేషన్ల పునరుద్ధరణ కోసం తాను మరో లేఖను ఎఫ్ ఆర్ ఓ మరియు వనస్థలిపురం సబ్-రిజిస్ట్రార్‌కు పంపుతానని, దీంతో కొద్దిరోజుల్లో ఈ సమస్యను పరిష్కరిస్తాననిడి ఎఫ్ ఓ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, కాలనీవాసులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చెప్పారు. 201/1 సర్వే నెంబర్‌లో ఉన్న బి.యన్. రెడ్డి నగర్, ఎస్.కె.డి. నగర్, శ్రీరామ నగర్, మరియు బి.ఎన్. రెడ్డి నగర్ ఫేజ్-3 కాలనీలకు కోర్టు కేసు వర్తించదని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసు కేవలం 102 ఎకరాల అటవీ భూమికి మాత్రమే సంబంధించినదని, కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కోర్టులో వేసిన కేసు కారణంగా ఫారెస్ట్ అధికారులు ముందు జాగ్రత్త చర్యగా 201/1 రిజిస్ట్రేషన్లను నిలిపివేయాలని సూచించారని ఆయన వివరణ ఇచ్చారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, 102 ఎకరాల ఫారెస్ట్ ల్యాండ్‌కు మాత్రమే రిజిస్ట్రేషన్లపై ఆంక్షలు ఉండాలని, మిగతా ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్లను పునరుద్ధరించాలని డీఎఫ్ ఓ ను కోరినట్లు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ సమస్య కొద్ది రోజుల్లో పరిష్కారంఅవుతుందని, 118 జీఓ కింద ఉన్న కాలనీవాసులు ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే పుకార్లు నమ్మొద్దు. ఈ విషయంపై అవగాహన లేని వారు మాట్లాడటం హాస్యాస్పదం. ప్రతి ఇంటికి కన్వీనియన్స్ డీడ్ ఇప్పించే బాధ్యత నాది" ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో బి.ఎన్. రెడ్డి నగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, బి.ఎన్. రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, సెక్రటరీ ధనరాజ్, ఎస్.కె.డి. నగర్ కాలనీ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, సెక్రటరీ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను శాస్త్రీయబద్ధంగా చేయాలి

## మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు పదవులు ఇవ్వాలి



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చ్ 4 :**
తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు జనాభా దమషా ప్రకారం మాదిగలకు రావలసిన 11 శాతం అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ఈ నెల తేదీ 4 నుండి 10 తేదీ వరకు మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాలలో డప్పు బృందాలతో వివిధ రూపాలతో ప్రదర్శనలు చేయాలని, మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు పదవులు కేటాయించాలని డిమాండ్ చేసి,మాదిగ మరియు ఉప కులాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మంగళవారం రోజున మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ, మండల కార్యదర్శి బొడ్డు గణేష్ మాదిగ, బోయ శ్రీకాంత్, అరవింద్, నవీన్, శివ, ఆకాష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు .

# శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయానికి నూతన కమిటీ నియామకం



## ఆలయ కమిటీ చైర్మన్ బైరబోయిన లక్ష్మణ్, వైస్ చైర్మన్ జెల్ల వెంకటేష్

రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 4 పట్టణ కేంద్రంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో దేవాలయ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ గా బైరబోయిన లక్ష్మణ్, వైస్ చైర్మన్ జెల్ల వెంకటేష్, జనరల్ సెక్రెటరీగా కడారి మల్లేష్, సెక్రటరీలుగా జాల శేఖర్ రెడ్డి ,మస్కు బాబు,కసిరెడ్డి ఇంద్రారెడ్డి, సాల్వేరు లింగం, ట్రెజరర్ గా మోటే గోపాల్, జాయింట్ సెక్రటరీలుగా కందుకూరి దుర్యోధన, కామిశెట్టి చంద్రశేఖర్, గంగాపురం ప్రవీణ్, బోడ మార్కండేయ, కమిటీ సభ్యులుగా కోట నరేందర్,మోటె మల్లేష్, రుద్రా గణేష్, వడ్లకొండ నరసింహ, కునూరు సుధాకర్, పాండురంగ చారి, నామానంది పురుషోత్తం, ఐలాపురం నగేష్, బింగి సైదులు, బెదరకోట లక్ష్మణ్, పల్లపు రవి, లవణ%శీ% ఉపేందర్, ఈతాపుల రాజు, కునూరు నరసింహ, సుర్వి లింగస్వామి, బాకూరి శివ, నూకల రమేష్ లను ఎన్నుకోవడం జరిగింది.

# కుంకుడు పాముల పాఠశాలలో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి4**
కుంకుడు పాముల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజున స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యారులు ఒకరోజు ఒకరు కలెక్టర్ గా, ఒకరు డీఈవో గా, ఎంఈఓ, ఉపాధ్యాయులు, తదితర పాలనా అధికారులుగా ,స్వయం పాలనలో పాల్గొని, తమ, తమ విధులు నిర్వర్తించారు. అనంతరం ముగింపు సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి ఉమారాణి మాట్లాడుతూ, రేపటి పౌరులుగా మంచి స్థితిలోకి రావాలని భావి సైంటిస్టులుగా, గొప్ప నాయకులుగా ఎదగాలని, రేపటి పౌరులుగా ఈ దేశం భవిష్యత్తు నిర్మాణంలో కీలకపాత్ర వహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పాల్వంచ హరికిషన్, అంగన్ వాడి టీచర్, విజయ మేడం, సిబ్బంది నర్సింహ, పిచ్చమ్మ, యాదమ్మ, విద్యారులు తదితరులు పాల్గొన్నారు..



# రామకృష్ణ కుటుంబానికి ఆర్థిక సహాయం

## మేమున్నామంటూ ఆర్థిక సాయం అందించిన తోటి ఫోటోగ్రాఫర్స్ యూనియన్స్



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 4**
సిరిపురం గ్రామం తోటి ఫోటోగ్రాఫర్ అయినటువంటి రామకృష్ణకు మండల మరియు జిల్లా తరపున33,100 రూపాయలు ఆర్థిక సహకారం అందించడం జరిగింది. రాష్ట్ర సహకారంతో మొత్తం యూనియన్ తరపున రామకృష్ణ కుటుంబానికి, మొత్తానికి 20,33,100 రెండు లక్షల ముప్పై మూడు వేల ఒక వంద ఆర్థిక సహాయం అందడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమిడి మాధవ రెడ్డి, జిల్లా అధ్యక్షులు భోగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి హరి రెడ్డి, కోశాధికారి తునికి దశరథ, అధ్యక్షులు బొమ్మగాని గణేష్, కీస దశరథ, రెడ్డప్ప, యజ్ఞమాచారి, మరియు కాటమరాజు , జిల్లా ప్రచార కార్యదర్శి భాషా మల్ల సంతోష్ కుమార్, మండల అధ్యక్షులు రుద్ర గణేష్, సలహాదారులు నాగటి యాదయ్య, మండల అధ్యక్షులు మేడబోయిన ఉపేందర్, ప్రధాన కార్యదర్శి నామిని అశోక్ బాబు, కోశాధికారి శ్రీకాంత్, కుటుంబ భరోసా ఇంచార్జ్ శివ గణేష్, మరియు మొగిలి రమేష్, నకిరేకంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా పదవ తరగతి పరీక్షలు రాయాలి



### రామన్నపేట ఎస్.ఐ మల్లయ్య

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 4**
విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా పదవ తరగతి పరీక్షలను రాయాలని ఎస్సై పి, మల్లయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్థానిక శ్రీ హిందూ కళాశాల ఆడిటోరియంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో, పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించి అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ త్వరలో, రాబోయే పదవ తరగతి పరీక్షలను ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా ధైర్యంగా రాసి ఫలితాలు సాధించాలని తల్లిదండ్రుల కళల్ని నిలబెట్టాలని అన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు, పరీక్షల భయాన్ని పోగొట్టేందుకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. చదివే అన్నింటికీ మూలమని ఉన్నతంగా చదివి జీవితంలో మంచి స్థానంలో ఉండాలని అన్నారు. ఉన్న తక్కువ సమయాన్ని ఎక్కువగా ఉపయోగించుకోవాలని సమయాన్ని వృధా చేసుకోవద్దని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్టులో 153 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షకు హాజరై పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు, మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,పిఎన్ఎం జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, మండల నాయకురాలు పొట్లచెరువు గాయత్రి, దామెర వంశీకృష్ణ, బోనగిరి సాయి, గట్టు గోపిక, ఈటెల్లి నిషి, కొండగడప చరణ్, సంతోష్ నాయక్, నీల స్ఫూర్తి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మూసి జలాలు వద్దు... కృష్ణా జలాలు ముద్దు...

### జలసాధన సమితి ఏర్పాటు చేసిన సమావేశంలో గందరగోళం



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు మార్చ్ 04:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్వేలు గ్రామంలో ఏర్పాటు చేసిన ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి సమావేశంలో మూసి జలాలు వద్దు కృష్ణా జలాలే మాకు కావాలని గందరగోళ వాతావరణం రైతులు ఆ ప్రాంత ప్రజల మధ్య నెలకొంది. మునుగోడు నియోజకవర్గం ప్రాంతానికి నక్కలగండి కాల్వ ద్వారా చెరువులను,కుంటలను నింపి సాగు త్రాగు నీటి అవసరాలు తీర్చాలని రాజకీయ పార్టీలు వివిధ వేదికల ద్వారా వారి అభిప్రాయాలను తెలిపారు. రైతులు నాయకులు మాట్లాడుతూ మూసి జాలలు తీసుకువచ్చి మన చెరువులు నింపుదామని కొంతమంది నాయకులు రైతులు పేరు చెప్పుకొని ప్రజలను రైతులను విష జలాలు తేవడానికి పనిచేస్తున్నారని మండిపడ్డారు. నారాయణపురం మండలం కరువు ప్రాంతంగా ఏర్పడి ఈ ప్రాంత ప్రజలు సాగునీరు లేక రైతులు నానా అవస్థలకు గురవుతుంటే స్థానిక ఎమ్మెల్యే స్పందించి రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ వెంటనే ప్రారంభించి మండల ప్రజలకు సాగునీరు అందించాలని కోరారు.కరువు ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతానికి మూసి జలాలను అందించి భూగర్భ జలాలు నిల్వ చేస్తే బాగుంటుందని ఉద్దేశంతో జలసాధన సమితి ప్రతిపాదన చేసి ఉద్యమాన్ని ప్రారంభించాలని అనుకుంది. అయినా రైతులు ఈ ప్రాంతంలో ఫ్లోరైడ్ ఎక్కువ ఉన్నందున ఈ ప్రాంత ప్రజలు దాంతోనే ఇబ్బంది పడుతుంటే మళ్ళీ మూసి జలాలు తెచ్చి ఇంకా రైతులను ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు కరెక్ట్ అని వాగ్వాదం చోటుచేసుకుంది. కాసేపు రైతులకు జల సాధన సమితి వారికి ఘర్షణ వాతావరణం నెలకొనడం జరిగింది. ఏది ఏమైనా ఈ ప్రాంతం శశ్యాశమలంగా రైతులు పంటలు పండించాలంటే కృష్ణా జలాల సాగునీరు అందించి ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నారు, మూసి జలాల ద్వారా ప్రజలు అనారోగ్యానికి గురి అయితే తీవ్రమైన అనారోగ్యాలకు గురయ్యే పరిస్థితి నెలకొంటుందని పేర్కొన్నారు. చివరికి సాగు నీరు కోసం అందరం కృషి చేసి రైతులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి సభ్యులు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర సహాయ మంత్రిని కలిసిని జహీరాబాద్ బీజేపీ శ్రేణులు...



**జహీరాబాద్ వెలుతురు మార్చి 04:**
బీజేపీ రాష్ట్ర నాయకులు గొల్ల భాస్కర్, బీజేపీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ లు మంగళవారం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర హొం సహాయ శాఖమంత్రి బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఎం. జి.దుర్గయ్య, రమేష్ రెడ్డి, అప్పం శ్రవణ్, నరేష్ పాటిల్, జీవన్ జైన్, క్షీరసాగర్ సంతోష్ దుర్గేష్ టేకూరి వెంకట్ సందీప్ రెడ్డి తదితరులు యున్నారు.

# వరిధాన్యం కొనుగోలు కొరకు ముందస్తు ఏర్పాట్లు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చ్ 04**



ప్రభుత్వ ఆదేశాల మేరకు వరిధాన్యం కొనుగోలు కొరకు రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి, బ్యాంకింగ్, పౌరసరఫరాలు, వ్యవసాయ, సహకార, రవాణా, మార్కెటింగ్ శాఖల అధికారులు, మెప్మా అధికారులతో కలిసి రైస్ మిల్లుల సంఘం ప్రతినిధులు, అధికారులతో యాసంగి 2024-25 వరిధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి నాణ్యమైన వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. యాసంగి 2024-25 సంవత్సరానికి గాను గ్రేడ్ ఎ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. వేసవి అయినందున నీడ, త్రాగునీరు ఇతర సౌకర్యాలు కల్పించడంతో పాటు ఓ. ఆర్. ఎస్. మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. తూకము చేయడానికి వినియోగించే కాంటా, బాట్లు, తేమ శాతాన్ని పరిశీలించే మాయిశ్చర్ మీటర్, గన్నీ సంచులు సమకూర్చుకోవాలని, అకాల వర్షాల నుండి ధాన్యాన్ని రక్షించుకోవడానికి అవసరమైన టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ధాన్యం తూకం చేయడానికి ముందే సంబంధిత రైతు వద్ద నుండి కూపన్, బ్యాంక్ పాస్ పుస్తకం, ఆధార్కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం నకలు ప్రతులను తీసుకోవాలని, ఇట్టి వివరాలను ట్యాబ్లలో నమోదు చేసి ధాన్యం కొనుగోలు చేసి రశీదు జారీ చేయాలని తెలిపారు. సన్నరకం, దొడ్డురకం ధాన్యాన్ని వేర్వేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో రైతులు విక్రయించనున్న సన్నరకం ధాన్యానికి వ్యవసాయ విస్తరణాధికారి ధృవీకరణ పత్రం అందించాలని తెలిపారు. కొనుగోలు వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్లో నమోదు చేయాలని తెలిపారు. కేంద్రానికి వచ్చిన గన్నీ సంచులను సరి చూసుకొని రిజిస్టర్ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. వరిధాన్యం కొనుగోలు వివరాలను ప్రతి రోజు ట్యాబ్లలో తప్పనిసరిగా నమోదు చేయాలని, నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. రైతులు కల్లాలలో ధాన్యాన్ని ఆరబెట్టి తప్ప, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనల ప్రకారం పరిశీలించుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు ప్రక్రియకు కావలసిన తూకం యంత్రాలు, తేమ శాతం మీటర్లు, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్ల కొరకు టెండర్లు ఆహ్వానించి కొనుగోలు చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ పరిధిలో సన్నరకం, దొడ్డురకం గుర్తించి ధృవీకరణ పత్రం అందించాలని, పంట కోత సమయంలో హార్వెస్టర్ నియంత్రణ వ్యవసాయ విస్తరణ అధికారులు చేపట్టాలని తెలిపారు. తూనికలు, కొలతల శాఖ ద్వారా పరీక్షించబడి ధృవీకరించబడిన తూకం యంత్రాలను మాత్రమే కొనుగోలు ప్రక్రియలో వినియోగించాలని, కొనుగోలు కేంద్రాలలో మాన్యువల్ తూకం జరుగకుండా డిజిటల్ తూకం యంత్రాల ద్వారా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో 92 కొనుగోలు కేంద్రాలు, డి.సి.ఎం.ఎస్. ఆధ్వర్యంలో 67 కొనుగోలు కేంద్రాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 150 కొనుగోలు కేంద్రాలు, మెప్మా ఆధ్వర్యంలో 10 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. బ్యాంక్ గ్యారంటీ ఇచ్చిన వారికి, సి. ఎం.ఆర్. డెలివరీ సకాలంలో చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ప్యాడీ క్లీనర్లు అవసరమైన చోట ఏజెన్సీల ఆధ్వర్యంలో విద్యుత్ సౌకర్యం లేని కొనుగోలు కేంద్రాలలో తాత్కాలిక మీటర్లు ఏర్పాటు చేసుకొని వినియోగించాలని తెలిపారు. గన్నీ సంచుల నిర్వహణ పక్కదారి పట్టకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. బెల్లంపల్లి, చెన్నూర్ ప్రాంతాలలో వరిధాన్యం పంట కోత ఆలస్యంగా ఒకేసారిగా వచ్చే అవకాశం ఉన్నందున రవాణా ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబొద్దీన్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నల్మాసు కాంతయ్య, చిలువేరు వైకుంఠం, చిలువేరు శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భయం వద్దు.. ప్రశాంతంగా పరీక్షలు రాయండి.

**పరీక్షలు రాస్తున్న ఇంటర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రియదర్శిని మేడి**



**రామన్నపేట వెల్తురు న్యూస్ మార్చి 4**
ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలను పొందాలని రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి ఇంటర్ విద్యార్థులకు సూచించారు. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పరీక్షలు రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం పరీక్షలు అంటే భయపడవలసిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. అధ్యాపకులు, తల్లిదండ్రులు పరీక్షల పేరుతో తమ పిల్లలపై ఒత్తిడి తేవద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా ప్రోత్సహించాలని కోరారు. సమయపాలన పాటిస్తూ, ఆందోళనకు గురి కాకుండా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలను పొందాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువులు చదవాలని ఆమె కోరారు.

## బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య గెలుపు పట్ల హర్షం

- **బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం**
- **పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్**





**వెలుతురు నారాయణఖేడ్ మార్చి 04 :**
నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్... కరీంనగర్ ఉపాధ్యాయ బిజెపి తపస్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలవడం పట్ల పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ హర్షం వ్యక్తం చేశారు.. మంగళవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద మండల బిజెపి నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు.. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కోణం విఠల్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.. పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి సైతం భారీ మెజార్టీతో గెలుపొందుతారు అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు బిజెపి కైవసం చేసుకుంటుందన్నారు.. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రజలు బిజెపి వైపు మొగ్గుచూపుతున్నారు అన్నారు.. మోడీ నాయకత్వంలో అన్ని రంగాల్లో భారతదేశం అభివృద్ధి వైపు దూసుకు వెళుతుందని వివరించారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్ .. నాయకులు బుగుడాల కృష్ణ.. సుకుమార్ సురేష్ రాజు పటేల్ . నార్సింగ్ కృష్ణ ఆయా గ్రామాల బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా లింగాభిషేకాలు



**వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 04 :**
నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తాలో నూతనంగా నిర్మించిన మార్కండేయ ఆలయ ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం గణపతి పూజ, మహా హోమం, లింగాభిషేకాల కార్యక్రమాలని బ్రహ్మశ్రీ గురు రాజ్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ నిర్వాహకులు,భక్తులు, పద్మశాలి కులు బాంధవులు కుటుంబ సభ్యులతో కలిసి వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయాన్ని చేరుకుని ఆయా కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా విగ్రహాలకు క్షీరాభిషేకం, కుంకుమార్చన, సహస్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించగా మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు

- **జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్...**

**జహీరాబాద్ వెలుతురు మార్చి 04:**



బీజేపీ బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కుమారయ్య మొదటి ప్రాధాన్య ఓటుతో విజయం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్ ఓటేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. వారు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో 317 జీవో విషయంలో వారు తమ గొంతును శాసనమండలిలో వినిపించి పరిష్కరిస్తారని, ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తారన్నారు.

# అక్రమంగా రవాణా చేస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చ్ 04**
ఆటో లో అక్రమంగా రవాణా చేస్తున్న 30 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు. రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు సీఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ లచ్చన్న, టాస్క్ ఫోర్సు సిబ్బంది తో మంచిర్యాల జిల్లా తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయపల్లి బోర్డ్ వద్ద, బెల్లంపల్లి నుండి నుండి తాండూరు వైపుగా వెళుతున్న ఆటో (TS15UE 2353 ) ద్వారా అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, ఆటోలో తరలిస్తున్న సుమారు 30 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిందితుడి వివరాలు: దుర్గం. శ్రీకాంత్, బుల్లి.చందు, కనుగుల తిరుపతి , పరారిలో ఉన్న వారు.., గోవిందుల శ్రీనివాస్ , స్వాదినపరుచుకున్న 30 క్వింటాళ్ల పిడిఎస్ రైస్, ఆటో, నిందితులను తదుపరి విచారణ నిమిత్తం తాండూర్ ఎస్ఐ కి అప్పగించడం జరిగిందన్నారు.

# అదిలాబాద్ పట్టణంలో విజయోత్సవ సంబరాలు





**ఆదిలాబాద్ వెలుతురు మార్చి 04:**
అధికార మదంతో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఎన్నికలకు వెళ్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఓడిపోతుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ద్వారా నిరూపించబడ్డది. అదిలాబాద్ పట్టణ అధ్యక్షులు వేదవ్యాస్ మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయుడు 100 ఓటర్లతోటి సమానం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు 15 నెలలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాలేవని ఇప్పుడున్న పరిస్థితులు రాష్ట్ర ప్రభుత్వం యొక్క అభ్యర్థిని గెలిపించుకుంటే సమస్యలు తీరవని ఉపాధ్యాయులకు భావించి ప్రత్యర్థి బిజెపి పార్టీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య గారిని ఉపాధ్యాయ బృందం గెలిపించుకోవడం జరిగింది. జాతీయ పార్టీ ,రాష్ట్ర పార్టీ మరియు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు యొక్క సూచన మేరకు ఒక మంచి ప్రణాళిక బద్ధంగా ప్రచారం జరపడం జరిగింది.ఈ గెలుపు కారణమైన ఉపాధ్యాయ బృందాలు, తపస్ బృందానికి మరియు బిజెపి నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈనాటి విజయోత్సవ కార్యక్రమంలో గంద్రత్ మహేందర్ ,జోగు రవి, దినేష్ మాటోలియా, దయాకర్, రాకేష్, భీమ్సేన్ రెడ్డి, జ్యోతి రెడ్డి, కొర్రి భూమేష్ ఇతర బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం: మంత్రి సీతక్క

**(రాపర్తి భాస్కర్ గౌడ్)**
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 4:**




రాష్ట్ర మంత్రి సీతక్క చొరవతో రాష్ట్రంలోని మహిళా సంఘాలు స్వయం ఉపాధి నుంచి పదుల సంఖ్యలో ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగుతున్నాయి. రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల నిర్వహణతోపాటు, వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని మంత్రి సీతక్క తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ని కోటి మంది మహిళలను లక్ష్యంగా కోటీశ్వరులుగా మహిళలను తయారు చేయాలని సీఎం సూచించారని తాము అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు,

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## CER క్లబ్ లో మహిళలందరికీ ఆటల పోటీలు నిర్వహించిన మందమర్రి జనరల్ మేనేజర్ దేవేందర్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చ్ 04:**




మంచిర్యాల జిల్లా మందమరి సింగరేణి జనరల్ మేనేజర్ జి. స్వరూప రాణి దేవేందర్ విచ్చేసి మహిళలందరికీ ముందస్తుగా ( అడ్వాన్స్) మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేసి పోటీలను ప్రారంభించారు. సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. గ్లాస్ బాల్, బాల్ స్ట్రా, గ్లాస్ ఆన్ హెడ్, బాంబ్ ఇన్ బ్లాస్ట్, నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలకు మందమర్రి ఏరియాలోని సుమారు 200 మంది మహిళలు, సింగరేణిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో గెలుపొందిన మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనికేషన్ సెల్ , సేవాసమితి కోఆర్డినేటింగ్ ఆఫీసర్ ఎండీ . ఆసిఫ్ (DYPM), మహిళా ఉద్యోగులు, చుట్టుపక్క ప్రాంత ప్రజలు, సేవ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ ఆస్పత్రులకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు

- బలవంతంగా మందులు అంటగడుతున్న ఆస్పత్రులు
- రాష్ట్రప్రభుత్వాల తీరుపై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ,మార్చి4( వెలుతురు):**
అందుబాటు ధరల్లో వైద్య సంరక్షణ, సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే.. ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రోత్సాహకంగా మారిందని విమర్శించింది. ప్రైవేట్ ఆసుపత్రులన్నీ రోగులు, వారి బంధువులతో బలవంతంగా అధిక ధరలతో మందులు కొనుగోలు చేయిస్తున్నాయంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్పై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. తమ పార్మసీల నుంచి మందులు కొనుగోలు చేయాలంటూ.. రోగులను బలవంతం చేయకుండా ప్రైవేట్ ఆసుపత్రులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తన పిటిషన్లో స్పష్టం చేశారు. దీంతో రోగులు దోపిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. అయితే పిటిషనర్ వాదనతో సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. రోగులకు సూచించిన ఔషధం వేరే పార్మసీలో స్వల్ప ధరకు లభ్యమవుతుంటే.. దానిని తమ పార్మసీలోనే కొనుగోలు చేయాలంటూ ప్రైవేట్ ఆసుపత్రులు రోగులపై ఒత్తిడి తీసుకు రాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మాజంలోని పేద వర్గాలకు ప్రాణాధార మందులు అందుబాటు ధరల్లో లభించడం కష్టమై పోయిందంటూ




వ్యాఖ్యానించింది. పౌరులు ఈ రకమైన దోపిడికి గురి కాకుండా రక్షించేందుకు తగిన మార్గ దర్శకాలను రూపొందించాలంటూ కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే గతంలో ఇదే అంశంపై పలు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. వాటికి ఒడిశా, ఛత్తీస్గఢ్, బిహార్, అరుణాచల్ ప్రదేశ్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు స్పందించాయి. క్రమంలో కౌంటర్ అఫిడవిట్ను దాఖలు చేశాయి. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ధరల నియంత్రణపైనే తాము ఆధారపడతామని ఆయా రాష్ట్రాలు స్పష్టం చేశాయి. అత్యవసర మందులు అందుబాటు ధరల్లో లభ్యమయ్యేలా చూసేందుకు వాటి ధరలు నిర్ణయించినట్లు తెలిపాయి. అయితే ఆసుపత్రిలోనే మందులు కొనుగోలు చేయాలనే ఒత్తిడి ఏమి లేదని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది.

# రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు

- సీఎం సన్నిహితుడు వేంనరేందర్రెడ్డికి ఎమ్మెల్సీ చేయటానికి ప్రయత్నాలు

**హైదరాబాద్,మార్చి4( వెలుతురు):**
తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకోబోతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత సన్నిహితుడైన వేం నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ చేయడానికి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ ఎన్నిక వెనుక ఉన్న కథను చూస్తే, ఇది కేవలం ఒక ఎమ్మెల్సీ పదవి కోసం జరిగే పోటీ కాదనిపిస్తుంది. కొన్ని దశాబ్దాల క్రితం ప్రారంభమైన స్నేహం, అరెస్టులు, రివెంజ్ ల సమాహారంగా కనిపిస్తోంది. 2015లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో 'ఓటుకు నోటు' కేసు సంచలనం సృష్టించింది. అప్పుడు రేవంత్ రెడ్డి తెలుగు దేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యేగా ఉండగా, వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా పోటీ చేశారు. ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేయడం జరిగిందనే ఆరోపణలతో కేసు నమోదైంది. ఆ ఘటనలో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లారు. వేం నరేందర్ రెడ్డి రాజకీయంగా వెనుకబడ్డారు. అయితే, రాజకీయ సమీకరణాలు మారిన తర్వాత రేవంత్ కాంగ్రెస్లో చేరగా, వేం నరేందర్ రెడ్డి కూడా అదే బాటలో నడిచారు. అప్పటి నుంచి వేం నరేందర్ రెడ్డి – రేవంత్ రెడ్డికి నీడలా ఉండి ఆయన్ని అనుసరించారు. ఆ తర్వాత మారిన పరిణామాలతో కాంగ్రెస్ లో చేరిన రేవంత్ వేంటే వేం కూడా చేరారు. అప్పటి నుండి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్పుడు ముఖ్యమంత్రి ఈ కాలంలో మొత్తం రేవంత్ వేంటే నీడై నడిచారు వేం నరేందర్ రెడ్డి. కనీసం ఎమ్మెల్యే టిక్కెట్ కూడా అడగకుండా ఎన్నికలను దగ్గరుండి రేవంత్ యాక్షన్ను ప్లాన్ చేశారు. ఈలోపే ఎన్నికలు వచ్చాయి సీఎంగా రేవంత్ రెడ్డి భాధ్యతలు చేపట్టారు. ఇక రేవంత్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వేం నరేందర్ రెడ్డి చాలా కీలకంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే వేం నరేందర్ రెడ్డిని ముఖ్యమంత్రి సలహాదారుగా నియమించారు. అప్పటి నుండి పార్టీతోపాటు, ప్రభుత్వ కార్యకలాపాలు, సీఎం యాక్టివిటి అంత వేం నరేందర్ రెడ్డి అన్ని తానై చూసుకుంటున్నారు. ఇక ఇప్పుడు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిపికేషన్ రావడంతో ఇప్పుడు అందరి చూపు వేం వైపు మళ్లింది. అయితే తాజాగా తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను ఖరారు చేయడానికి కసరత్తు ప్రారంభించింది. ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి బీఆర్ఎసకు వెళ్లే అవకాశముండగా, నాలుగింట్లో కాంగ్రెస్ పార్టీ పాగా వేయనుంది. దీంతో ఇప్పుడు స్నేహం కోసం అనే మాట మళ్లీ వినిపిస్తుంది. 5 ఎమ్మెల్సీలలో నాలుగు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీకి రానున్నాయి. దీంతో ఇప్పుడు ఒక ఎమ్మెల్సీని వేం నరేందర్ రెడ్డికి ఇవ్వడం పక్కా అనే ప్రచారం జరుగుతుంది. వేం నరేందర్కు ఎమ్మెల్సీ ఇచ్చి పెద్దల సభకు పంపడం ఖాయంగా కనిపిస్తోంది.



# విసిల రాజీనామాలపై సభలో రగడ

- ఎవ్వరినీ బెదిరించాల్సిన అసవరం లేదు
- మండలిలో చర్చ సందర్భగా లోకేశ్ స్పష్టీకరణ
- ఆధాఆలు చూపినా వియరణ లేదన్న బొత్స

**అమరావతి,మార్చి4( వెలుతురు):**
వీసీల రాజీనామా అంశంపై శాసన మండలిలో వాడీవేడీ చర్చ జరిగింది. వైకాపా ఆరోపణలపై నిగ్గుతేల్చేందుకు ప్రివిలేజ్ కమిటీకి పంపాలని మంత్రి లోకేశ్.. స్పీకర్ను కోరారు. వీసీల రాజీనామా లేఖల్లో 'బెదిరించినట్లు' అనే పదం ఎక్కడా లేదని లోకేశ్ స్పష్టం చేశారు. వైకాపా నియమించిన వీసీలకు బేసిక్ ఇంగ్లిష్ గ్రామర్ కూడా రాదని ఎద్దేవా చేశారు. వీసీల రాజీనామా లేఖల్లో బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయా అని ప్రశ్నించారు. 'రాజీనామా చేసిన ఒక వీసీ.. రాజారెడ్డి చెల్లెలి కోడలు. రాజీనామా చేసిన ప్రసాద్రెడ్డి.. వైకాపా కార్యకర్త. జగన్ పుట్టినరోజు వేడుకలు వర్సిటీలో చేసిన వ్యక్తి ఈ ప్రసాద్ రెడ్డి అని పేర్కొన్నారు. పార్టీ కోసం సర్వేలు చేయించిన ఘనత ఆనాటి వీసీలదని లోకేశ్ వ్యాఖ్యానించారు. వీసీలను బెదరించిన వ్యవహారంపై ఏపీ శాసనమండలిలో రగడ చోటు చేసుకోవడంతో సభ వాయిదా పడింది. అనంతరం శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. వీసీల రాజనామాలపై దర్యాప్తు జరపమని రెండు రోజుల క్రితం కోరామని.. ఆధారాలు ఇవ్వాలని ప్రభుత్వం కోరిందన్నారు. అన్ని ఆధారాలు నేడు మండలి ముందుకి తీసుకొని వచ్చినట్లు తెలిపారు. గవర్నర్ నియమించిన వీసీలను ఉన్నత విద్యాశాఖ అధికారులు ఏ విధంగా రాజీనామాలు చేయమని చెపుతారని విచారణ చేయమని చెప్పామన్నారు. అయితే ప్రభుత్వం తోక ముడుచుకొని వెళ్ళిందని విమర్శించారు. విచారణ చేయకుండా సవాల్ విసిరారని.. ఈ రోజు ఏమైందని ప్రశ్నించారు. సమాధానం చెప్పలేక దాబాయింపు, బుకాయింపులు, పరుష పదజాలంతో దూషణలు చేశారన్నారు. విచారణ జరగాలని.. వాస్తవాలు బయటకు రావాలని డిమాండ్ చేశారు. వీసీలు తప్పులు చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. బెదిరింపులాతో రాజీనామాలు చేయించడం విద్యా వ్యవస్థకు కళంకమని ఎమ్మెల్సీ అన్నారు. వీసీలుగా క్వాల్గి÷డ్ వాళ్ళను మాత్రమే నియమిస్తారని... దానికి ఒక కమిటి ఉందని తెలిపారు. వీసీలుగా క్వాల్గి÷డ్ కానీ వాళ్ళని నియమిస్తే విచారణ జరపాలన్నారు. ఉన్నత విద్యా శాఖ ఆదేశాలతో రాజీనామా చేయాలని ఆదేశించారని.. అన్న దానిపై విచారణ జరపాలని అడుగుతున్నామన్నారు.



## కొనసాగుతున్న పట్టభద్ర ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

- ముందంజలో ఉన్న బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి

**కరీంనగర్,మార్చి4( వెలుతురు):**



కరీంనగర్– నిజామాబాద్– మెదక్– ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. ఇప్పటికి వరకు 3 రౌండ్లలో 63వేల ఓట్లను అధికారులు లెక్కించారు. భాజపా అభ్యర్థి అంజిరెడ్డి ఆధిక్యంలో ఉన్నారు. భాజపా అభ్యర్థికి 23,310 ఓట్లు రాగా.. సమీప కాంగ్రెస్ అభ్యర్థికి 18,812 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 15,880 ఓట్లు పోలయ్యాయి. ప్రస్తుతం అంజిరెడ్డి 4,498 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఇంకా దాదాపు 1,33,000 వేల ఓట్లు లెక్కించాల్సి ఉంది. ఏ అభ్యర్థి అయినా విజయం సాధించాలంటే 1,12,000 ఓట్లు రావాల్సి ఉంటుంది. ఇదే ట్రెండ్ కొనసాగితే మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలే అవకాశం లేదు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే.

## కష్టంతో కాకుండా ఇష్టంతో పరీక్షలు రాయండి

- ఇంటర్ విద్యార్థులకు కవిత ఆల్‌దిబెస్ట్



**హైదరాబాద్,మార్చి4( వెలుతురు):**

కష్టంతో కాకుండా ఇష్టంతో పరీక్షలు రాయాలని ఎమ్మెల్సీ కవిత విద్యార్థులకు సూచించారు. ఇంటర్ పరీక్షలు ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఈ నేపథ్యంలో పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ కవిత శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలకు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని కవిత కోరుకున్నారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థులకు కవిత ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## 15కిలోల బంగారం తరలింపు

- డిఆర్ఐ అధికారులకు పట్టుబడిన కన్నడ నటి

**బెంగళూరు,మార్చి4( వెలుతురు):**

బంగారాన్ని అక్రమంగా తీసుకొచ్చారనే కారణంతో కన్నడ నటి రాన్యా రావ్ అరెస్టు అయ్యారు. దుబాయ్ నుంచి ఆమె తీసుకొచ్చిన దాదాపు 15 కేజీల బంగారాన్ని బెంగళూరు విమానాశ్రయంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాన్యా ఇటీవల తరచూ దుబాయ్ వెళ్లి వస్తుండడంతో ఆమెపై నిఘా పెట్టారు. గత 15 రోజుల్లో 4 సార్లు దుబాయ్ వెళ్లొచ్చిన రాన్యా.. ఎలాంటి అనుమానం రాకుండా.. గోల్డ్ బిస్కెట్లను దుస్తుల్లో దాచి, తీసుకొచ్చేవారని డీఆర్ఐ అధికారులు తెలిపారు. ప్రణాళిక ప్రకారం తాజాగా ఆమెను అరెస్ట్ చేశారు. కర్ణాటకకు చెందిన ఓ పోలీసు అధికారికి రాన్యా బంధువని సమాచారం. డీఆర్ఐ అధికారులు ప్రశ్నించగా.. తాను డీజీపీ కుమార్తెనని చెప్పి.. ఇంటి వద్ద డ్రాప్ చేసేందుకుగానూ ఆమె పోలీసులకు కాల్ చేసినట్టు తెలిసింది. అసలు పోలీసు అధికారులతో రాన్యాకు సంబంధమేంటి? ఆ స్మగ్లింగ్‌లో వారి ప్రమేయం ఏమైనా ఉందా? అన్న కోణంలో డీఆర్ఐ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. కిచ్చా సుదీప్ హీరోగా నటించిన 'మాణిక్య' చిత్రంతో తెరంగేట్రం చేశారు రాన్యా రావ్. ఆ తర్వాత 'వాఘా', 'పటాకీ' సినిమాల్లో నటించారు.

## ఆదోనికి పోసాని తరలింపు

**గుంటూరు,మార్చి4( వెలుతురు):**

సినీ నటుడు పోసాని కృష్ణమురళిని వరుస కేసులు వెంటాడుతున్నాయి. రోజుకు ఒక జైలు అన్నట్టుగా ఆయన జీవితం మారిపోయింది. అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నరసరావుపేట పీఎస్ లో నమోదైన కేసులో పోసాని గుంటూరు జైల్లో ఉన్నారు. మరోవైపు కర్నూలు జిల్లా ఆదోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో కూడా పోసానిపై కేసు నమోదయింది. దీంతో, ఆదోని త్రీ టౌన్ పోలీసులు గుంటూరు జిల్లా జైల్లో ఉన్న పోసానిని పీటీ వారెంట్‌పై అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం గుంటూరు నుంచి ఆయనను ఆదోనికి తరలించారు.

## అన్ని రాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలు

- స్థలాలు కేటాయించాలంటూ ఛైర్మన్ లేఖలు

**తిరుమల,మార్చి4( వెలుతురు):**

దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి ఉచితంగా స్థలం కేటాయించాలని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు కోరారు. ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. సమాజ అభివృద్ధికి దోహదపడతాయి. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రత్యేక పాత్ర పోషిస్తోంది. ఆధ్యాత్మికత వైపు అందరూ అడుగులు వేస్తున్నారు. ప్రతి రాష్ట్ర రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలి. కోట్లాది మంది భక్తులు దేవాలయాలకు విరాళాలు ఇస్తున్నారు. వాటిని విద్య, వైద్యం సహా ఇతర సేవా కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తున్నాం. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణకు దేవాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని లేఖలో పేర్కొన్నారు.

## ఎస్ఎల్‌బిసి చర్యల్లో కీలక ముందడుగు

- సొరంగంలో కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ

**నాగర్ కర్నూల్,మార్చి4( వెలుతురు):**

నాగర్ కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం వద్ద సహాయక చర్యల్లో కీలక ముందడుగు పడింది. ఇటీవల 14వ కిలోమీటరు వద్ద సొరంగం పైకప్పు ఒక్కసారిగా కూలిన ఘటనలో 8 మంది సిబ్బంది అందులో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ప్రమాదం జరిగిన 11 రోజులకు టన్నెల్‌లోని కన్వేయర్ బెల్ట్‌ను సాంకేతిక సిబ్బంది పునరుద్ధరించారు. కన్వేయర్ బెల్ట్ పనిచేస్తుండటంతో బురద, మట్టి తొలగింపు పనులు వేగవంతం కానున్నాయి. 200 అడుగులు పేరుకుపోయిన మట్టి, బురద, రాళ్లు, సెగ్మెంట్, టీబీఎం శిథిలాలు ఉండటంతో ఇప్పటి వరకు ఆ 8మంది జాడ గుర్తించలేకపోయారు. దాదాపు 6 వేల క్యూబిక్ మీటర్ల పూడికను తొలగించాల్సి ఉందని అధికారులు అంచనా వేశారు.



# బిజెపి రాష్ట్ర కార్యాలయంలో విజయోత్సవాలు

- రేవంత్ పతనం మొదలయ్యిందన్న లక్ష్మణ్

**హైదరాబాద్,మార్చి4( వెలుతురు):**



కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య విజయం సాధించిన నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఎదుట సంబరాలు వెల్లివిరిశాయి. ఈ కార్యక్రమంలో మల్క కొమురయ్యతో పాటు బీజేపీ రాజ్యసభ సభ్యులు కే.లక్ష్మణ్, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొని విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు కే.లక్ష్మణ్ మాట్లాడుతూ.. మల్క కొమురయ్య గెలుపుతో రేవంత్ సర్కార్ పతనానికి నాంది పడ్డట్లు వ్యాఖ్యానించారు. 317 జీవోపై బీజేపీ అలుపెరగని పోరాటం చేసిందని గుర్తుచేశారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో మల్క కొమురయ్య మండలిలో వినిపిస్తారని అన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పరిస్థితులు దయనీయంగా ఉన్నాయని, ఉపాధ్యాయుల ఆవేదన ప్రభుత్వానికి తీవ్ర ఝలక్ ఇస్తుందని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతోందనడానికి నిదర్శనమని కే.లక్ష్మణ్ స్పష్టం చేశారు. బీజేపీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, పార్టీపై ఎదురు దాడులు చేయడం తగదని అన్నారు. తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చేందుకు బీజేపీ సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. ఇక ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ.. తన విజయంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర, రాష్ట్ర పార్టీ నాయకత్వాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో తనపై జరిగిన దుష్ప్రచారాలను తిప్పికొట్టిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెప్పారు. తనను కార్పొరేట్ అభ్యర్థిగా ప్రచారం చేశారని.. కానీ, తాను ఎడ్యుకేషన్ సిస్టమ్ మీద పూర్తి పట్టుదలతో ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. 317 జీవో చాలా దుర్మార్గమైనదని, దానిపై తమ పోరాటం కొనసాగుతుందని మల్క కొమురయ్య హామీ ఇచ్చారు. విద్యాశాఖలో అనేక సమస్యలు ఉన్నాయని, ఉపాధ్యాయులు సతమతమవుతున్నారని, దానితో పిల్లలకు నాణ్యమైన విద్య ఎలా అందుతుందని ప్రశ్నించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి ఎప్పుడూ అండగా ఉంటానని ఆయన అన్నారు. వీలైనంతవరకు ఉపాధ్యాయులతోనే ఉంటానని మల్క కొమురయ్య తెలిపారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్లలో చెల్లని ఓట్లు

- ఎలా ఓటు వేయాలో తెలియని అక్షరస్యులు
- మండిపడుతున్న నెటిజన్లు

**హైదరాబాద్,మార్చి4( వెలుతురు):**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చెల్లని ఓట్లు నమోదు కావడం కలకలం రేపుతోంది. అక్షర జ్ఞానం లేని నిరక్షరాస్యులు కూడా ఓటు ఎలా వేయాలో తెలుసుకొని ఓటేస్తున్నారు. అయితే నిరక్షరాస్యులు ఇంత సులువుగా చేసిన పని గ్రాడ్యుయేట్లు చేయలేకపోతున్నారు. సరిగ్గా ఓటు వేయకుండా గందరగోళం నెలకొనేలా చేస్తున్నారు. తాజా గ్రాడ్యుయేట్ ఎన్నికల ఫలితాలే దీనికి అతిపెద్ద ఉదాహరణ. ఉభయ రాష్ట్రాల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌లో పలు చోట్ల గందరగోళం నెలకొంది. ముఖ్యంగా కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్ల లెక్కింపులో వేలకు వేలు చెల్లని ఓట్లు నమోదయ్యాయని తెలుస్తోంది. మొత్తం 2 లక్షల 50 వేల ఓట్లు పోలైతే.. అందులో దాదాపుగా 40 వేల ఓట్ల పైచిలుకు చెల్లనివిగా తేలాయని సమాచారం. దీంతో అంతా షాక్ అవుతున్నారు. పట్టభద్రులై ఉండి ఓట్లు సరిగ్గా వేయకపోవడం ఏంటని బిత్తరపోతున్నారు. ఇన్ని చదువులు చదువుకొని కనీసం ఓటు కూడా కరెక్ట్‌గా వేయడం లేదు.. ఇన్ని వేల ఓట్లు చెల్లకపోవడం ఏంటని విస్మయానికి లోనవుతున్నారు. చెల్లని ఓట్లు భారీగా కావడంతో అభ్యర్థులు టెన్షన్ పడుతున్నారు. అధికారుల అలసత్వమే దీనికి కారణమని.. ఓటు అవేర్నెస్ సరిగ్గా చేయకపోవడం వల్లే ఓటర్లు వేసిన ఓట్లు చెల్లకుండా పోయాయని అంటున్నారు. ఈ విషయంపై ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆరా తీశారు. చెల్లని ఓట్ల గురించి తెలుసుకొని ఆయన షాక్ అయ్యారు. చదువుకున్న వారికి ఓటు ఎలా వేయాలో కూడా తెలియకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. తగినంత పరిజ్ఞానం లేకపోవడం వల్లే నమోదయ్యాయని తెలుస్తోంది. పట్టభద్రుల అవగాహన లోపంతో ఎక్కువగా చెల్లని ఓట్లు నమోదయ్యాయని వినిపిస్తోంది. కొందరు బ్యాలెట్ పేపర్ల మీద రైట్ గుర్తుపెట్టగా.. ఇంకొందరు బ్యాలెట్ పేపర్ తిరగేసి అంకెలు వేశారు. చెల్లని ఓట్ల ఇష్యూ వల్ల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కౌంటింగ్ లేట్ అవుతోందని సమాచారం. ఫలితాల్లో ఒక్కో ఓటు కీలకమైన నేపథ్యంలో ఏకంగా వేలకు వేలు ఓట్లు చెల్లనివిగా తేలడంతో అభ్యర్థులకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. చదువుకున్న వారు కనీసం ఓటు సరిగ్గా వేయకపోవడం ఏంటి.. అసలు వీళ్లను ఏమనాలి అంటూ ఈ విషయంపై సోషల్ మీడియాలో నెటిజన్స్ సీరియస్ అవుతున్నారు.

## సర్పంచ్ దారుణ హత్య వ్యవహారం

- మంత్రి ధనంజయ్ ముండే రాజీనామా



**ముంబై,మార్చి4( వెలుతురు):**

మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలో సర్పంచ్ దారుణ హత్య వ్యవహారం రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ధనంజయ్ ముండే తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. సర్పంచ్ సంతోష్ దేశ్‌ముఖ్ హత్య కేసులో ఆయనపై ఆరోపణలు రావడంతో మంత్రి పదవికి రాజీనామా చేయాలని ధనంజయ్ ముండేను సీఎం దేవేంద్ర ఫడణవీస్ ఆదేశించినట్లు సమాచారం. దీంతో ఆయన తన రాజీనామాను సమర్పించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై ఫడణవీస్ మాట్లాడుతూ ముండే రాజీనామాను తాను ఆమోదించి.. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు పంపానని మీడియాకు తెలిపారు. ఎన్సీపీ అజిత్ పవార్ వర్గంలో కీలకనేత అయిన ధనంజయ్ ముండే సొంత జిల్లా బీడ్‌లో మసాజోగ్ గ్రామ సర్పంచి సంతోష్ దేశ్‌ముఖ్‌ను కిడ్నాప్ చేసి ఆ తర్వాత చిత్రహింసలకు గురిచేసి చంపిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ హత్యోదంతానికి సంబంధించిన కేసులో మంత్రి సన్నిహితుడు వాల్మిక్ కరాడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి రాజీనామా చేయాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. మరోవైపు, మంత్రి ధనంజయ్ ముండేకు గట్టి మద్దతు ఇస్తున్న ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్‌కు, మంత్రికి వ్యతిరేకంగా ఉన్న ఆధారాలను తాను సమర్పించినట్లు సామాజిక కార్యకర్త అంజలి దమానియా పేర్కొనడంతో మంత్రి రాజీనామా చేయాలన్న డిమాండ్లు మళ్లీ మొదలయ్యాయి. ఎన్సీపీ (శరద్ పవార్) కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుప్రియా సూలే సైతం ధనంజయ్ ముండే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల ధనంజయ్ మాట్లాడుతూ.. తనను మంత్రి పదవికి రాజీనామా చేయాలని సీఎం దేవేంద్ర ఫడణవీస్ లేదా డిప్యూటీ సీఎం అజిత్ పవార్ చెప్తే వెంటనే రాజీనామా చేస్తానన్నారు.

## మహిళల రక్షణ కోసం శక్తియాప్: అనిత

**అమరావతి,మార్చి4( వెలుతురు):**

మహిళలపై లైంగిక వేధింపులు అరికట్టేందుకు, పని ప్రదేశాలలో వారికి రక్షణ కల్పించేందుకు కొత్తగా 'శక్తి' యాప్‌ను తీసుకొస్తున్నామని ఏపీ హోంశాఖ మంత్రి అనిత తెలిపారు. మహిళా దినోత్సవం రోజున ఈ యాప్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించబోతున్నారని వెల్లడించారు. మహిళలపై లైంగిక వేధింపులు, దిశ చట్టంపై శాసనమండలిలో వైకాపా ఎమ్మెల్సీ వరుదు కల్యాణి అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. గత ప్రభుత్వం దిశ చట్టానికి చట్టబద్ధత కల్పించిందో లేదో గుండెలపై చేయి వేసుకొని చెప్పాలని అనిత నిలదీశారు.

## డీ లిమిటేషన్‌తో ఎంపి సీట్లు తగ్గవు

- త్వరలో రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులు
- మీడియాతో బిజెపి ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్,మార్చి4( వెలుతురు):**

డీలిమిటేషన్ ద్వారా దక్షిణాదిలో ఒక్క పార్లమెంట్ సీటు కూడా తగ్గదని ప్రధాని మోదీ చెప్పారని భాజపా రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ తెలిపారు. జనగణన చేసిన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ ఖరారు చేస్తారని వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎంపీ లక్ష్మణ్ మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. 2011తో పోలిస్తే రెండు తెలుగు రాష్ట్రాల్లో జనాభా తగ్గింది. జనాభా తగ్గినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్లమెంట్ సీట్లు తగ్గవు. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టంలో 153 సీట్లు తెలంగాణలో పెంచాలని పెట్టారు. దక్షిణాది వ్యక్తికి జాతీయ అధ్యక్ష పదవి అని ఎక్కడా చర్చలేదు. 11 రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించాం.. త్వరలోనే అన్ని రాష్ట్రాలకు ప్రకటిస్తాం. డీపీఆర్ సర్వే సక్రమంగా చేయకపోతే ట్రిపుల్ ఆర్ వెనుకకు వెళ్తుంది. భారాస చేసిన తప్పునే కాంగ్రెస్ చేస్తే ఎట్లా? బీసీల్లో 10శాతం ముస్లింలను కలపకపోతే ఆమోదిస్తాం. కులగణన తప్పుల తడకగా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డికి అవగాహన లేదు. భాజపా బలం పెరుగుతుందని రేవంత్‌రెడ్డికి భయం పట్టుకుంది. ఆయనే మిగతా నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నాం. సీఎం మార్పు అనేది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అంశం. జమిలి ఎన్నికలపై చర్చ జరుగుతోంది.. ఇప్పటికే రెండు మూడు సమావేశాలు జరిగాయి. కుల గణన చేపట్టి రేవంత్ రెడ్డి ఏ ఒక్కరిని సంతృప్తి పరచలేదని లక్ష్మణ్ అన్నారు.

## అంబులెన్స్‌ను తనిఖీ చేసిన పోలీసులు

- కుక్కలను తీసుకెళ్తూ సైరన్ మోగిస్తూ స్పీడ్ డ్రైవర్
- వాహనాన్ని సీజ్ చేసిన పోలీసులు



**హైదరాబాద్,మార్చి4( వెలుతురు):**

అంబులెన్స్ సైరన్ వినిపిస్తే.. ఎవరైనా సరే సైడ్ ఇస్తారు. ఎందుకంటే అందులోని బాధితుడు.. త్వరగా ఆస్పత్రికి వెళ్తే.. ప్రాణం నిలబడుతుందేమో ఆశ. అయితే అంబులెన్స్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు కొందరు. అత్యవసర సమయాల్లో రోగులను ఆస్పత్రులకు చేర్చి ప్రాణాలు కాపాడే అంబులెన్స్‌లను కొందరు తప్పుగా ఉపయోగిస్తున్నారు. వాటిని నడిపిస్తున్న డ్రైవర్లు, నిర్వాహకులు అంబులెన్స్‌ల ముసుగులో దందాలు చేస్తున్నారు. లోపల ఎవరు రోగులు లేకున్నా.. సైరన్ వేసుకుని ట్రాఫిక్ నిబంధనలను దుర్వినియోగం చేస్తున్నారు. దీంతో అంబులెన్స్‌లపై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. దీంతో షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. సైరన్ వేసుకొని కుక్కల్ని తీసుకెళ్తున్న అంబులెన్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. హిమాయత్ నగర్ నుంచి మదినగూడ వైపు వెళ్తుండగా పంజాగుట్ట దగ్గర ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. పంజాగుట్ట ఏసీపీ హరిప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. అంబులెన్స్ పేరుతో.. లోపల ఎలాంటి రోగులు లేకున్నా.. సైరన్ వేసుకుని ఎంచక్కా వెళ్లిపోతున్నట్లు పోలీసులు గుర్తించారు. అంబులెన్స్ వాహనాలకు ట్రాఫిక్ నిబంధనల నుంచి మినహాయింపు కల్పించటంతో.. దాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. గతంలో మిర్చి బజ్జి తినేందుకు అంబులెన్స్ డ్రైవర్ సైరన్ వేసుకొని వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పుడు కుక్కలను తీసుకె ళ్తున్న అంబులెన్స్‌ను పంజాగుట్ట ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేశారు.

## వరకట్నం వేధింపులకు నవవధువు బలి

**హైదరాబాద్,మార్చి4( వెలుతురు):**

రాయదుర్గంలో అదనపు కట్నం వేధింపులకు బలైపోయింది నవవధువు. భర్త, అత్తింటి వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంది దేవిక. ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకొని బలవంతంగా ప్రాణం తీసుకుంది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.. కానీ, పెళ్లయిన 2నెలలకే వేధించడం మొదలుపెట్టాడు. మొదట.. నువ్వుంటే చాలన్నవాడే.. ఆ తర్వాత కట్నం కావాలంటూ టార్చర్ స్టార్ట్ చేశాడు. దాంతో, కూతురి కోసం.. అల్లుడు అడిగినంత కట్నం ఇచ్చింది తల్లి. ఐదు లక్షల రూపాయల నగదు, 15 తులాల బంగారం ముట్టజెప్పింది. అయినా, అతని.. కట్నదాహం తీరలేదు. ఇంకా ఇంకా డబ్బు తీసుకురావాలని వేధించాడు. వికారాబాద్ జిల్లా తోర్ మామిడికి చెందిన దేవిక ఎంబీఏ పూర్తిచేసింది. హైదరాబాద్‌లోనే ప్రైవేట్ ఉద్యోగం చేస్తోంది. 7 నెలల క్రితం పరిచయమైన మంచిర్యాలకు చెందిన సతీష్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది దేవిక. ఇరు కుటుంబాల అంగీకారంతో గోవాలో గ్రాండ్‌గా మ్యారేజ్ చేసుకున్నారు.. ఆ తర్వాత హైదరాబాద్‌లో అంతే గ్రాండ్‌గా రిసెప్షన్‌ని కూడా సెలబ్రేట్ చేసుకున్నారు. ఆ తర్వాత రాయదుర్గం పరిధిలో ఓ ప్లాట్ తీసుకుని నివాసముంటున్నారు. అయితే, పెళ్లయిన రెండు నెలలకే ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయ్.. గొడవలు మొదలయ్యాయ్. ఈ గొడవలకు అదనపు కట్నమే కారణమంటోంది దేవిక తల్లి రామలక్ష్మి ఆరోపించింది. దేవిక మృతిపై అనుమానాలు ఉన్నాయంటున్నారు కుటుంబ సభ్యులు. అదనపు కట్నం కోసం తన కూతురిని భర్త శరత్ వేధించే వాడని చెబుతోంది. దేవికను కొట్టి చంపేసి.. ఫ్యాన్‌కు ఉరేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని ఆందోళనకు దిగారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం




**గుంటూరు,మార్చి4( వెలుతురు):**
ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించారు. మొత్తం తొమ్మిది రౌండ్లకు గానూ, మంగళవారం తెల్లవారుజామున 5:50 గంటల సమయంలో చివరి రౌండ్ పూర్తయ్యే సరికి ఆయనకు 82,320 ఓట్ల ఆధిక్యం వచ్చింది. 7వ రౌండ్ ముగిసే సరికి ఆయనకు 1,18,070 ఓట్లు వచ్చాయి. మొత్తం 2,41,873 ఓట్లు పోలవగా, ఏడో రౌండ్ పూర్తయ్యే సరికి 21,577 చెల్లని ఓట్లుగా గుర్తించారు. దీంతో 50 శాతానికి పైగా ఓట్లు సాధించడంతో ఆలపాటిని విజేతగా ప్రకటించారు. ఇక తొమ్మిదో రౌండ్ పూర్తయ్యే సరికి ఆలపాటికి 1,45,057 ఓట్లు వచ్చాయి. సమీప ప్రత్యర్థి లక్ష్మణరావు 62,737 ఓట్లు సాధించారు. ఆలపాటి రాజాకి 82,320 ఓట్ల మెజార్టీ దక్కింది. చెల్లుబాటు అయిన ఓట్లలో 60 శాతం పైగా ఓట్లను ఆలపాటి సాధించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ తరఫున పోటీచేసిన గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. పోటాపోటీగా సాగిన ఎన్నికలో ఏపీటీఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ మీద ఆయన గెలుపొందారు. ఏయూలో జరిగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చివరివరకు ఉత్కంఠగా సాగింది. ఈ ఎన్నికల్లో 10 మంది బరిలో ఉన్నా.. పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీనివాసులునాయుడు, పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి, ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మ మధ్యే పోటీ నెలకొంది. నువ్వానేనా అన్నట్లు పోటీ సాగగా ఆఖరుకు రఘువర్మను ఎలిమినేట్ చేశారు. మొత్తం పోలైన ఓట్లు 20,791 అయితే చెల్లిన ఓట్లు 20,135. ఇందులో 10,068 ఓట్లతో మేజిక్ ఫిగర్ని అందుకోవాల్సి ఉండగా గాదెకు 12,035 ఓట్లు వచ్చాయి. దీంతో ఆయన గెలిచినట్లు ప్రకటించారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖరం విజయం



**ఏలూరు,మార్చి4( వెలుతురు):**
ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వచ్చేశాయి. ఉభయగోదావరి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా టీడీపీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించారు. పీడీఎఫ్ అభ్యర్థి వీర రాఘవులుపై పేరాబత్తుల గెలుపొందారు. ఇప్పటి వరకు జరిగిన ఏడు రౌండ్లలోనూ రాజశేఖరం ఆధిక్యంలో నిలిచారు. ఆయన మొత్తం లక్షా 12వేల 331 ఓట్లు సాధించారు. అలాగే పీడీఎఫ్ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులుకు 41,268 ఓట్లు వచ్చాయి. ఈ క్రమంలో వీర రాఘవులుపై పేరాబత్తుల రాజశేఖరం 71,063 ఓట్ల ఆధిక్యతలో నిలిచారు. విజయానికి కావాల్సిన పోలైన ఓట్లలో 50 శాతం మొదటి ప్రాధాన్యత ఓట్లను కూటమి అభ్యర్థి సాధించారు. మ్యాజిక్ ఫిగర్ దాటడంతో పేరాబత్తుల రాజశేఖరం విజయం ఖాయమైంది.

## బిసిల సంక్షేమంపై వైసిపి మొసలి కన్నీరు

- ఐదేళ్ల పాలనలో వారిని విస్మరించారు
- మండలిలో చర్చలో మంత్రులు లోకేశ్, సవితల ఆగ్రహం



**అమరావతి,మార్చి4( వెలుతురు):**
ఏపీ శాసనమండలిలో ప్రశ్నోత్తరాలపై చర్చ వాడి వేడిగా జరిగింది. బీసీల సంక్షేమానికి నిధుల కేటాయింపుపై వైసీపీ సభ్యుల ఆరోపణలకు ధీటుగా మంత్రులు నారా లోకేష్, సవిత సమాధానం చెప్పారు. బీసీలకు గత వైసిపి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో విద్యార్థి అమర్నాథ్ గౌడ్‌ను ఎలా హత్య చేశారో చర్చించేందుకు సిద్ధమా? అని లోకేశ్ సవాల్ విసిరారు. బీసీల సంక్షేమానికి నిధుల కేటాయింపుపై శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో లోకేశ్ మాట్లాడారు. ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడిని చంపి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేయలేదా?చేశారా? అనేది వైకాపా సభ్యుడు త్రిమూర్తులు చెప్పాలి. వైకాపా హయాంలో బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు తగ్గించారో ఆ పార్టీ సభ్యులు చెప్పాలని లోకేశ్ డిమాండ్ చేశారు. మంత్రి సవిత మాట్లాడుతూ...నా బీసీలు అంటూ గొప్పలు చెప్పిన జగన్.. గత ఐదేళ్ల పాలనలో బీసీలకు ద్రోహం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 8 నెలల్లోనే రూ. 1,977 కోట్లు స్వయం ఉపాధి పథకాలకే కేటాయించాం. రూ.200 కోట్లతో 1.2 లక్షల మందికి ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇస్తూ కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నాం. బీసీల కోసం కార్పొరేషన్ల ద్వారా రాయితీపై రుణాలు అందిస్తున్నాం. ఆదరణ పథకానికి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాం. 26 జిల్లాల్లో బీసీ భవన్‌లను నిర్మించబోతున్నాం అని మంత్రి తెలిపారు. బీసీ హాస్టళ్లు, గురుకులాలు మరమ్మతులు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు.

# కిషన్ వర్సెస్ రేవంత్ ఎక్కడ చెడింది....





**హైదరాబాద్, మార్చి 4, ( వెలుతురు)**
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. ఒకవైపు ప్రతిపక్షాలను ఎదర్కొంటూ.. ఇంకోవైపు అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టారు. ఏడాది పాలనలో పెద్దగా పొరపాట్లు ఏమీ లేకపోయినా.. సడెన్‌గా ఇప్పుడు కేంద్ర మంత్రిని టార్గెట్ చేయడం తెలంగాణలో హాట్ టాపిక్ అయింది. ఈ విమర్శలు ప్రధానంగా తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టులు, నిధులు, మరియు కేంద్ర-రాష్ట్ర సంబంధాల చుట్టూ తిరుగుతున్నాయి. రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యల్లో కిషన్ రెడ్డిని తెలంగాణ అభివృద్ధికి అడ్డంకిగా చిత్రీకరిస్తూ, రాజకీయంగా బీజేపీని రక్షణాత్మకంగా నిలబెట్టే ప్రయత్నం చేశారు.రేవంత్ రెడ్డి తరచూ కిషన్ రెడ్డిని హైదరాబాద్ మెట్రో ఫేజ్-2, రీజనల్ రింగ్ రోడ్ మూసీ రివర్ పునరుజ్జీవన ప్రాజెక్టు వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం నుంచి నిధులు, అనుమతులు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. 2025 ఫిబ్రవరి 24న ఒక సభలో, 'నా మీద కోపంతో హైదరాబాను, తెలంగాణను అభివృద్ధి చేయకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నాడు. బీజేపీ ఎంపీలు నాతో చెప్పారు నిధులు, పథకాలు తెలంగాణకు ఇవ్వొద్దని కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నాడని' అని రేవంత్ వ్యాఖ్యానించారు. ఈ ఆరోపణల ద్వారా కిషన్ రెడ్డిని వ్యక్తిగత దురుద్దేశంతో పనిచేస్తున్నట్లు చిత్రీకరించారు.రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన విమర్శ ఏమిటంటే, కిషన్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో రహస్య ఒప్పందం కలిగి ఉన్నారని ఆరోపించడం. ఫిబ్రవరి 28, 2025న ఒక పత్రికా సమావేశంలో, 'కిషన్ రెడ్డి తెలంగాణ ప్రాజెక్టులను కేసీఆర్‌ను సంతోషపెట్టడానికి అడ్డుకుంటున్నారు. ఆరు సంవత్సరాల కేంద్ర మంత్రిగా ఒక్క ప్రాజెక్టును కూడా కేబినెట్‌లో తేలేలా చేయలేదు' అని విమర్శించారు. ఈ వ్యాఖ్యల ద్వారా కిషన్ రెడ్డి మరియు బీజేపీపై ప్రజల్లో అనుమానాలు సృష్టించే ప్రయత్నం చేశారు.మూసీ రివర్ పునరుజ్జీవన ప్రాజెక్టు విషయంలో కిషన్ రెడ్డి ద్వంద్వ వైఖరిని రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. 'సబర్మతి, గంగా నదుల పునరుద్ధరణకు బీజేపీ నిధులు ఇస్తుంది, కానీ మూసీ ప్రాజెక్టుకు వస్తే కిషన్ రెడ్డి విషం చిమ్ముతున్నారు. ఇది రెండు మనసుల వైఖరి కాదా?' అని ప్రశ్నించారు. ఈ విమర్శ ద్వారా కిషన్ రెడ్డిని తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిలబెట్టే ప్రయత్నం చేశారు.రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డిని కేంద్ర మంత్రిగా విఫలమైనట్లు పదేపదే ఆరోపించారు. ఫిబ్రవరి 28, 2025న ఆయన రాసిన లేఖలో, 'తెలంగాణ కోసం రూ.1.63 లక్షల కోట్ల ప్రాజెక్టులకు నిధులు తెచ్చే బాధ్యత కిషన్ రెడ్డిది. కానీ ఆయన తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి విమర్శలు చేస్తున్నారు' అని పేర్కొన్నారు. గతంలో జైపాల్ రెడ్డి, వెంకటస్వామి వంటి నాయకులు కేంద్ర మంత్రులుగా తెలంగాణకు ఎంతో చేశారని, కిషన్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి ఈ విమర్శల ద్వారా కిషన్ రెడ్డిని టార్గెట్ చేయడం వెనుక రాజకీయ లక్ష్యం కనిపిస్తుంది. బీజేపీని తెలంగాణలో బలహీనపరచడం, కాంగ్రెస్ ప్రభుత్వ విజయాలను హైలైట్ చేయడం, మరియు ప్రతిపక్షాలైన BRS, బీజేపీల మధ్య సంబంధం ఉన్నట్లు నరేటివ్ సృష్టించడం దీని ఉద్దేశంగా కనిపిస్తోంది. ఉదాహరణకు, 'కిషన్ రెడ్డి ఇదేనా నీ నీతి? నిధులు తీసుకరాని దద్దమ్మ.. నీకు ఓట్లు అడిగే అర్హత ఎక్కడిది?' అని రేవంత్ వ్యాఖ్యానించడం ద్వారా కిషన్ రెడ్డిని ప్రజల ముందు బాధ్యతారహితంగా చిత్రీకరించారు.ఈ విమర్శలకు కిషన్ రెడ్డి కూడా తీవ్రంగా స్పందిస్తూ, రేవంత్ ఆరోపణలను తిరస్కరించారు. ఫిబ్రవరి 28, 2025న ఆయన మాట్లాడుతూ, 'రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించడానికి నన్ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. కేంద్రం పాలసీల ప్రకారం పనిచేస్తుంది, రేవంత్ బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారు' అని ఎదురుదాడి చేశారు. ఖఖఖప్రాజెక్టుకు ఇప్పటికే అనుమతులు మంజూరైనట్లు, రాష్ట్రం సహకరించడం లేదని కూడా ఆరోపించారు.రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డిని టార్గెట్ చేయడం రాజకీయ వ్యూహంలో భాగంగా కనిపిస్తుంది. ఈ విమర్శలు తెలంగాణ అభివద్ధి చుట్టూ కేంద్రీకతమై ఉన్నప్పటికీ, వ్యక్తిగత దాడులు, రాజకీయ ఆరోపణలతో కూడి ఉన్నాయి. ఈ రాజకీయ ఘర్షణ రాష్ట్రంలో కాంగ్రెస్-బీజేపీ మధ్య ఉద్రిక్తతను మరింత పెంచింది. మీకు ఈ విషయంలో ఏదైనా నిర్దిష్ట సంఘటన గురించి తెలుసుకోవాలనుకుంటే, దయచేసి చెప్పండి, మరింత వివరంగా సమాధానం ఇవ్వగలను!

# గులాబీ భజనలో తీన్మార్ టీమ్





**వరంగల్, హైదరాబాద్, మార్చి 4, ( వెలుతురు)**
అధికారంతమున చూడాలి అయ్య వారి చిత్రాలు.. ఈ సామెత కేవలం రాజకీయ నాయకులకే కాదు.. మీడియా అధిపతులకు.. యూట్యూబర్లకు కూడా ఇది వర్తిస్తుంది.. అందువల్లే నయా కాలంలో ప్రజలు ఎవరినీ నమ్మని పరిస్థితి నెలకొంది. మీడియాధిపతులు చెబుతున్న నీతులను.. ప్రసారం చేస్తున్న వార్తలను ఎవరూ విశ్వసించని దుస్థితి ఏర్పడింది.తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ మొదట్లో వి6 ఛానల్ లో పనిచేసేవారు. ఆ తర్వాత క్యూ న్యూస్ పేరుతో యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేశారు. ప్రశ్నించే గొంతుకగా తనను తాను అభివర్ణించుకున్నారు. నాడు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంపై ఏకంగా యుద్ధమే ప్రకటించారు. ఒక సైన్యాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నారు. నాడు భారత రాష్ట్ర సమితి తీన్మార్ మల్లన్న పై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఒత్తిడి తీసుకొచ్చింది. పలుమార్లు కేసులు పెట్టింది. జైళ్లకు కూడా పంపించింది. ఈ క్రమంలో తీన్మార్ మల్లన్న ను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ బయటికి తీసుకొచ్చారు. అమిత్ షా సమక్షంలో బిజెపిలో చేర్పించారు. ఆ తర్వాత కొంతకాలానికే తీన్మార్ మల్లన్న బిజెపి నుంచి బయటికి వచ్చారు. అనంతరం కాంగ్రెస్ లో చేరారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామా ద్వారా ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానంలో పోటీ చేశారు. కాంగ్రెస్ తరపున తీన్మార్ మల్లన్న పోటీ చేసి గెలిచారు.కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన మల్లన్న.. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన కుల గణనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఓ సామాజిక వర్గంపై మండిపడ్డారు. అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీస్ జారీ చేసింది. దీనికి తీన్మార్ మల్లన్న సమాధానం చెప్పకపోవడంతో వేచి చూసిన పార్టీ అధిష్టానం ఆయనను సస్పెండ్ చేసింది. ఆ తర్వాత తీన్మార్ మల్లన్న తన క్యూన్యూస్ ద్వారా కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మొదలుపెట్టారు. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని ఎండగట్టడం ప్రారంభించారు. ఇదే క్రమంలో భారత రాష్ట్ర సమితి కీలక నాయకులు కవిత, హరీష్ రావు, కేటీఆర్ మాట్లాడిన మాటలకు ప్రయారిటీ ఇవ్వడం మొదలుపెట్టారు. దీంతో సోషల్ మీడియాలో రకరకాలుగా చర్చలు జరుగుతున్నాయి. క్యూ న్యూస్ లో వస్తున్న వీడియోలను భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రచారం చేయడం సరికొత్త చర్చకు కారణమవుతోంది. ఈ లెక్కన తీన్మార్ మల్లన్న భారత రాష్ట్ర సమితిలో చేరుతారని కొంతమంది కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యలు చేస్తున్నారు. మొదట్లో బిజెపి.. తర్వాత కాంగ్రెస్.. ఇప్పుడు భారత రాష్ట్ర సమితి.. అతి తక్కువ కాలంలోనే ఎక్కువ పార్టీలు మారిన నాయకుడిగా తీన్మార్ మల్లన్న నిలిచిపోతారని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేస్తున్నారు. ఇప్పుడు భారత రాష్ట్ర సమితికి భజన చేయడానికి తీన్మార్ మల్లన్న కంకణం పట్టుకున్నారని.. ఇకపై అదే పని చేస్తారని వారు ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న పై విమర్శలు గుప్పిస్తున్నారు.

# జగన్ ప్రభుత్వంపై విషం చిమ్మే యత్నం

### మండలిలో బడ్జెట్ చర్చలో కుంభ రవిబాబు

**అమరావతి,మార్చి4( వెలుతురు):**
టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రతి సందర్భంలోను గత ప్రభుత్వ విధ్వంసం అంటూ ప్రజల మనస్సుల్లో కాలకూట విషం నింపే ప్రయత్నం చేస్తోందని.. ఎవరిది విధ్వంసం అనేది ప్రజలకు తెలుసునని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ కుంభ రవిబాబు నిప్పులు చెరిగారు.బడ్జెట్‌పై మండలిలో చర్చ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దు?రష్ప్రచారాలను తూర్పారబట్టారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో సాధించిన ప్రగతిని అంకెలు, రుజువులతో సహా వివరించారు. అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం అబద్దాలు చెబుతోందని రవిబాబు అన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు, కూటమి నేతలు కలిసి రాష్ట్ర ప్రజలకు సూపర్ సిక్స్‌తోపాటు అనేక హామీలు గుప్పించారు. అధికారంలోకి వచ్చాక చంద్రబాబు ఎప్పటిలాగే తన మేనిఫెస్టోను ఏ చెత్తబుట్టలో వేశారో ప్రజలు గమనిస్తున్నారు. విశాల తీర ప్రాంతాన్ని వినియోగించుకుని ఏడు పోర్టులు నిర్మించి రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచే



ప్రయత్నం చేయడం విధ్వంసమా? ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టి రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు విప్లవాత్మక చర్యలు తీసుకోవడమే విధ్వంసమా? ఇక కనీవినీ ఎరుగని రీతిలో ఏకంగా రూ.32వివేల కోట్లు ఖర్చుపెట్టి ప్రాథమిక విద్యలో మౌలిక వసతులు కల్పించడం విధ్వంసమా? నవరత్నాల ద్వారా డీబీటీ పద్ధతిలో రూ.2.70 లక్షల కోట్లకు పైగా ప్రజల ఖాతాలకు నేరుగా జమ చేయడం విధ్వంసమా? ఆర్బీకేల ద్వారా రైతులకు విత్తనం నుంచి ధాన్యం సేకరణ వరకు సేవలు అందించడం విధ్వంసమా? ఏకంగా 31 లక్షలకు పైగా ఇళ్ల స్థలాలిచ్చి, ఇళ్లు నిర్మాణం చేపట్టడం విధ్వంసమా? 2.36 లక్షల మంది వలంటీర్ల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల గడప వద్దకే అందించడం విధ్వంసమా?.. లేక ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బ్జడెట్‌లో కోతవిలు పెట్టిన చంద్రబాబు విధ్వంవిసవికారుడా? ఎవవిరు విధ్వంసకారుడు? ఎవరు విధ్వంసం సృష్టిస్తున్నారో అనేది ప్రజలు ఇప్పటికే గుర్తించారు. టీడీపీ విప్ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ.. 2019 నుంచి 2024 వరకు వైఎస్ జగన్ ఆర్థిక అరాచకాన్ని సృష్టిస్తే.. అందులోంచి బయవటకు రావడానికి చంద్రబాబు అధ్యక్షతన ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర వ్యవస్థను గాడిలో పెట్టేలా రూ.3,22,359 కోట్లతో బడ్జెట్ పెట్టారన్నారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిని విధ్వంసం చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వ అరాచకాలను సరిదిద్దడానికి చంద్రబాబు సమీక్షలు పెడితే ఐదేసి గంటలు పడుతోందన్నారు.

## మామునూరు వద్ద తీవ్ర ఉదిక్తత

**భారీగా తరలివచ్చిన రైతులు.. మహిళలతో కలిసి ఆందోళన**

**భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేయాలని డిమాండ్**

**హైదరాబాద్,మార్చి4( వెలుతురు):**
మామునూరు ఎయిర్‌పోర్టు సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని అన్నదాతలు మంగళవారం ఉదయం నిరసనకు దిగారు. నక్కలపల్లి రోడ్డు తీసేయవద్దని డిమాండ్ చేశారు. తమకు రోడ్డు మార్గం చూపాలని ఆందోళనకు దిగారు రైతులు. ఆందోళనలో భారీగా మహిళలు పాల్గొన్నారు. సమాచారం అందిన వెంటనే మామూనూరు ఎయిర్‌పోర్టు వద్దకు భారీగా పోలీసులు మోహరించారు. మామునూరు ఎయిర్‌పోర్టు రావడం సంతోషకరమే అయినా భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మాములూరుకు సమీపంలో ఉన్న గవిచర్ల క్రాస్ రోడ్డు మీదుగా నక్కలపల్లి, గుంటూరుపల్లి, నెక్కొండ వెళ్లే ప్రధాన రహదారి మొత్తం ఎయిర్‌పోర్టులో కలిసిపోతుంది. రహదారి మూసివేస్తుండటంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నక్కలపల్లి ప్రధాన రహదారిపై రైతులు ఆందోళనకు దిగారు. ఎయిర్‌పోర్టును తామేమి వ్యతిరేకించడం లేదని రైతులు చెబుతున్నారు. ఇక్కడ విమానాశ్రయం రావడం సంతోషకరమన్నారు. ఎయిర్‌పోర్టు రావడం వల్ల ఎంతైతే లాభపడుతున్నామో.. అంతకంటే ఎక్కువ నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. తమకు న్యాయం చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన రాకపోవడంతో ధర్నాకు దిగినట్లు వారు తెలిపారు. మార్కెట్ వాల్యూ ప్రకారమే రేట్ ఇస్తామని లేదా రైతులు కోరుకున్న చోటే వ్యవసాయ ఆమోద యోగ్యమైన భూములు ఇస్తామని మంత్రి సురేఖ చెప్పారని అన్నారు. నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని కూడా మాట ఇచ్చినట్లు తెలిపారు. కానీ ఇప్పుడు భూములకు భూమి ఇవ్వకపోవడమే కాకుండా.. తమ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గాన్ని కూడా మూసి వేస్తున్నారని.. అంతే కాకుండా కొత్తగా రోడ్డు మార్గానికి ప్రభుత్వం ఆసక్తి చూపించడం లేదని అన్నదాతలు వాపోయారు. తమకు కచ్చితంగా న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కాగా.. తెలంగాణ రెండవ ఎయిర్‌పోర్టుకు మార్గం సుగమం అయిన నేపథ్యంలో ఇక్కడ భూసేకరణకు అధికార యంత్రాంగం ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం భూసేకరణ సర్వే చేయాలని నిర్ణయించారు అధికారులు. అయితే సర్వేను అడ్డుకునేందుకు రైతులు, మహిళలు పెద్ద ఎత్తున అక్కడకు తరలి వచ్చారు. కాసేపటి క్రితమే ఎయిర్ పోర్ట్ భూసేకరణ సర్వేకోసం హనుమకొండ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ నాగేశ్వరరావు అక్కడకు వెళ్లారు. దీంతో అధికారులను రైతులు, మహిళలు నిలదీశారు. తమకు న్యాయం చేయాలని అధికారులను నిర్వాసితులు అడ్డుకున్నారు. రైతుల ఆందోళన నేపథ్యంలో కలెక్టర్‌తో వరంగల్ ఆర్డీవో, తహసీల్దార్ ఫోన్ లో సంప్రదింపులు జరుపారు. ప్రస్తుతం భూసేకరణ సర్వే తాత్కాలికంగా నిలిచిపోయింది.

## పిల్లల్ని కనండి.... మహాప్రభో...



**చెన్నై, మార్చి 4, ( వెలుతురు)**

చైనాలో జనాభా సంక్షోభం ఏర్పడింది. జనాభాను పెంచడానికి ఆ దేశం రకరకాల ప్రయత్నాలు చేస్తోంది. ఉద్యోగులకు సరికొత్త అవకాశాలు కల్పిస్తోంది. ఇక జపాన్ కూడా అదే పని చేస్తోంది. దక్షిణ కొరియాలోను జనాభా సంక్షోభం తీవ్రంగా ఉంది.. ఇక మన దేశంలో అలాంటి పరిస్థితులు లేకపోయినప్పటికీ.. భవిష్యత్తులో ఇలాంటి దుస్థితి ఉండదన్న గ్యారెంటీ లేదు మన దేశానికి వస్తే దక్షిణ భారతదేశంలో జనాభా సంక్షోభం ఉంది. అందువల్లే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పిల్లల్ని కనాలని ప్రజలకు పిలుపునిస్తున్నారు. వీలైనంతమంది ఎక్కువ పిల్లల్ని కంటే బాగుంటుందని.. వినియోగదారుల మార్కెట్ పెరిగి రాష్ట్రాలు బాగుపడతాయని చెబుతున్నారు. జనాభా ఎక్కువగా ఉండటం వల్లే ఉత్తర భారత దేశంలో పార్లమెంటు స్థానాలు ఎక్కువగా ఉన్నాయని.. ఆ రాష్ట్రాలకు చెందిన నాయకులే దేశాన్ని పరిపాలిస్తున్నారని వారు చెబుతున్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో చంద్రబాబు ఉన్న నేపథ్యంలో పార్లమెంటు స్థానాల గురించి మాట్లాడకపోయినప్పటికీ.. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాత్రం నేరుగా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. త్వరలో తమిళనాడు రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో స్టాలిన్ పార్లమెంటు స్థానాలు, హిందీ వ్యతిరేక అంశాలను తెరపైకి తెచ్చారు. ప్రస్తుతం తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం అధికారంలో ఉంది. ముఖ్యమంత్రిగా స్టాలిన్ ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానానికి వ్యతిరేకంగా డీఎంకే కార్యకర్తలు అక్కడ ఉద్యమం చేస్తున్నారు. తమిళనాడు రాష్ట్రంపై హిందీని బలవంతంగా రుద్దకూడదని డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలపై హిందీతో రాసిన అక్షరాలను నలుపు రంగుతో తుడిచివేస్తున్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మరోసారి అధికారం దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా తమ ప్రభుత్వం చేసిన తప్పులను డైవర్ట్ చేయడానికి తెలివిగా జాతీయ అంశాలను ఎంచుకుంటున్నారు.. రాజకీయ ప్రాబల్యం తగ్గిపోతున్న నేపథ్యంలో.. వీలైనంత ఎక్కువ మంది పిల్లల్ని కనాలని.. అప్పుడే దక్షిణ భారత దేశంలో తమిళనాడు కీలకంగా ఉంటుందని స్టాలిన్ వ్యాఖ్యానించారు. తమిళనాడులో జరిగిన ఓ సభలో స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు."గతంలో కుటుంబ నియంత్రణను విజయవంతంగా అమలు చేశాం. ఇప్పుడు పిల్లల్ని కనాలని పిలుపునిస్తున్నాం. అందువల్లే ప్రజలు నా మాట వినడానికి కోరుతున్నామని" స్టాలిన్ పేర్కొన్నారు.. స్టాలిన్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బిజెపి, ఇతర పార్టీలు భిన్నంగా స్పందిస్తున్నాయి. "డీఎంకే ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక కుంభకోణాలు జరిగాయి. ఇప్పుడు ఎన్నికల్లో ఆ విషయం బయటపడుతుందని స్టాలిన్ భయపడుతున్నారు. అందువల్లే డైవర్ట్ పాలిటిక్స్ కు తెర తీశారు. ఇప్పటికే డిఎంకె నేతలపై ఈడీ కేసులు నమోదు చేసింది. అక్రమాలకు పాల్పడ్డారని అభియోగాలు నమోదు చేసింది. అవినీతి మరకలను తుడిచి వేసుకునే ధైర్యం లేక స్టాలిన్ ఇలాంటి పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలకు వాస్తవాలు మొత్తం తెలుసని" బిజెపి నాయకులు ఆరోపిస్తున్నారు.

## కశ్మీర్ లా మారిపోయిన రాజస్థాన్



**జైపూర్, మార్చి 4, ( వెలుతురు)**

రాజస్థాన్ ఈ పేరు వినిపిస్తే చాలు ఎడారి గుర్తుకువస్తుంది.. మండే ఎండలు, ఇసుక దిబ్బల ప్రాంతం కళ్ళ ముందు కనిపిస్తుంది. ఇక మామూలుగా ఫిబ్రవరి నుంచే అక్కడ ఉష్ణోగ్రతలు మండిపోతుంటాయి.. జనాలకు చుక్కలు చూపిస్తుంటాయి. విస్తరించిన ఎడారికి, కనుచూపుమేర కనిపించే ఇసుకదిబ్బలకు నెలవైన రాజస్థాన్ రాష్ట్రంలో ఫిబ్రవరి నెల నుంచే ఎండలు మండిపోతుంటాయి. ఈ ఎండల వల్ల అక్కడ అనధికారిక కర్ఫ్యూ వాతావరణం నెలకొంటుంది. అయితే ఇప్పుడు రాజస్థాన్ రాష్ట్రం కాశ్మీర్ ప్రాంతాన్ని తలపిస్తోంది. రాజస్థాన్ రాష్ట్రంలోని చురు ప్రాంతం మంచుతో నిండిపోయింది. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల వల్ల రాజస్థాన్ లో శుక్రవారం వడగళ్ల వర్షం కురిసింది. దీంతో ఆ ప్రాంతం మొత్తం మంచు గడ్డలతో నిండిపోయింది. ఫలితంగా అది కాశ్మీర్ ప్రాంతాన్ని తలపిస్తోంది. వడగళ్ల వర్షం కురవడం వల్ల పంటలు మొత్తం దెబ్బతిన్నాయి. ప్రస్తుతం అక్కడ రాగి, సజ్జ, బంగాళదుంప పంటలు కోతకు వచ్చాయి.. ఈ సమయంలో వడగళ్ల వర్షం కురవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.. సాధారణంగా ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజస్థాన్ రాష్ట్రంలో ఎండలు విపరీతంగా ఉంటాయి. ఈ ఎండల వల్ల అక్కడ జనజీవనం స్తంభించిపోతుంది..రాజస్థాన్ రాష్ట్రం అంటే నిప్పులు కురిపించే ఎండలు గుర్తుకు వస్తాయి. విస్తరించిన థార్ ఎడారి మదిలో మెదులుతుంది. ఇసుక దిబ్బలు, ఒంటెలతో ఆ ప్రాంతం ఒక రకమైన వాతావరణంలో కనిపిస్తుంది. సాధారణంగా ఫిబ్రవరి నెల నుంచే రాజస్థాన్ రైతులు గొర్రెలు, మేకలు, ఆవులను మేత కోసం ఇతర ప్రాంతాలకు తీసుకెళ్తుంటారు. జూన్ వరకు కూడా వారు అక్కడే ఉంటారు. ఫిబ్రవరి నుంచి రాజస్థాన్ లో ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగానే నమోదవుతుంటాయి. ఇక మార్చిలో అయితే ఎండలు మండిపోతుంటాయి. ఏప్రిల్, మే నెలల గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. అయితే ఫిబ్రవరి నెలలో ఎండలు కొట్టాల్సిన రాజస్థాన్ రాష్ట్రంలో.. వడగళ్ల వర్షం కురిసింది. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల వల్ల మంచు గడ్డలు పడ్డాయి . దీంతో ఆ ప్రాంతం మొత్తం కాశ్మీర్ రాష్ట్రాన్ని తలపిస్తోంది. రాజస్థాన్ రాష్ట్రం లోని కొంత ప్రాంతం హిమాలయాలకు దగ్గరగా ఉంటుంది. చలికాలంలో ఇక్కడ ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతుంటాయి. మంచు కూడా విపరీతంగా కురుస్తూ ఉంటుంది. అయితే అలాంటి వాతావరణం ఫిబ్రవరిలో చోటు చేసుకోవడం అక్కడి ప్రజలకు కూడా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. చేతికి వచ్చిన పంటలు దెబ్బ తినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇక రాజస్థాన్ రాష్ట్రంలో కురిసిన మంచి వర్షానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. "మండే ఎండలతో ఉక్కిరిబిక్కిరయ్యే మాకు మంచు వర్షం కాస్త సాంత్వన కలిగించింది. దీనివల్ల మాకు ఎండ నుంచి ఉపశమనం దక్కిందని" సోషల్ మీడియాలో రాజస్థాన్ వాసులు పేర్కొంటున్నారు.రాజస్థాన్ రాష్ట్రంలో నిత్యం భారీగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతుంటాయి. ప్రస్తుతం మొన్నటి వరకు అక్కడ ఎండలు దంచి కొట్టాయి. అలాంటి చోట మంచు వర్షం కురిసింది. ఇప్పుడు ఆ ప్రాంతం మొత్తం కాశ్మీర్ రాష్ట్రాన్ని తలపిస్తోంది.

# పడిపోతున్న ఫెర్టిలిటీ రేటు



**హైదరాబాద్, మార్చి 4, ( వెలుతురు)**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఫర్టిలిటీ రేటు క్రమంగా తగ్గుతోంది. ఇది భారతదేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే గణనీయమైన ధోరణిని సూచిస్తోంది. ఫర్టిలిటీ రేటు అనేది ఒక స్త్రీ తన జీవితకాలంలో సగటున ఎంతమంది పిల్లలకు జన్మనిస్తుందనే సూచిక. ఈ రేటు తగ్గడం వల్ల జనాభా వృద్ధి, సామాజిక-ఆర్థిక పరిస్థితులపై ప్రభావం పడుతుంది. తాజా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం, తెలంగాణలో ఫర్టిలిటీ రేటు 1.8కి పడిపోయింది. ఇది రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి (2014) గణనీయమైన తగ్గుదలను చూపిస్తోంది. 2015-16)లో ఈ రేటు 1.9గా ఉండగా, దీనికి ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో (2011 సమయంలో) ఇది 1.8-2.0 మధ్య ఉండేది. నగరీకరణ: హైదరాబాద్ వంటి పెద్ద నగరాల్లో జీవనశైలి మార్పులు, విద్య, ఉపాధి అవకాశాలు పెరగడం. విద్య, అవగాహన: మహిళల్లో విద్యాస్థాయి పెరగడం, కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి అవగాహన పెరగడం. వివాహ వయస్సు పెరుగుదల: ఆలస్యంగా వివాహాలు జరగడం వల్ల పిల్లల సంఖ్య తగ్గుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఫర్టిలిటీ రేటు NFHS-5 ప్రకారం 1.7కి తగ్గింది, ఇది NFHS-4లో 1.8గా ఉండేది. దీని అర్థం ఈ రాష్ట్రంలోనూ జననాల సంఖ్య స్థిరంగా తగ్గుతోంది. ఈ రాష్ట్రంలో తగ్గుదలకు కారణాలు తెలంగాణతో సమానంగా ఉన్నప్పటికీ, కొన్ని అదనపు అంశాలు కూడా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మార్పు: గ్రామీణ ప్రాంతాల్లో కూడా కుటుంబ నియంత్రణ పద్ధతుల వినియోగం పెరగడం. ఆర్థిక ఒత్తిడి: జీవన వ్యయం పెరగడం వల్ల చిన్న కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వడం. ప్రభుత్వ విధానాలు: కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్య సేవలు మెరుగుపడటం. భారతదేశంలో జనాభా స్థిరీకరణకు అవసరమైన రీప్లేస్‌మెంట్ రేటు 2.1 కాగా, తెలంగాణ (1.8), ఆంధ్రప్రదేశ్ (1.7) రెండూ ఈ స్థాయి కంటే తక్కువగా ఉన్నాయి. దీని వల్ల భవిష్యత్తులో జనాభా వృద్ధాప్యం సమస్య ఎదురవొచ్చే అవకాశం ఉంది. ఈ రెండు రాష్ట్రాల్లోనూ నగర ప్రాంతాల్లో ఫెర్టిలిటీ రేటు (తెలంగాణలో 1.7, ఆంధ్రప్రదేశ్‌లో 1.5) గ్రామీణ ప్రాంతాల కంటే (తెలంగాణలో 1.9, ఆంధ్రప్రదేశ్‌లో 1.8) తక్కువగా ఉంది. జనాభా సమతుల్యత సమస్య: ఫర్టిలిటీ రేటు ఇలాగే తగ్గితే, యువత సంఖ్య తగ్గి, వృద్ధుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది. ఆర్థిక ప్రభావం: కార్మిక శక్తి తగ్గడం వల్ల ఆర్థిక వద్ధిపై ప్రతికూల ప్రభావం పడవచ్చు. సామాజిక మార్పులు: చిన్న కుటుంబాల వల్ల సాంప్రదాయ కుటుంబ వ్యవస్థలో మార్పులు రావచ్చు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఫర్టిలిటీ రేటు తగ్గడం విద్య, నగరీకరణ, ఆర్థిక అవసరాలు వంటి ఆధునిక జీవన శైలి కారణాల వల్ల జరుగుతోంది. ఇది స్వాగతించదగిన మార్పు అయినప్పటికీ, దీర్ఘకాలంలో జనాభా సంబంధిత సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉంది.

# సీఎం మార్పు తప్పదా...

### వరుస కామెంట్స్ పై అనుమానాలు



**హైదరాబాద్, మార్చి 4, ( వెలుతురు)**

తెలంగాణలో రోజురోజుకు రాజకీయ పరిణామాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఎప్పుడు ఏ నేత ఏ బాంబు పేలుస్తాడో.. మంటలు రేపే మాటలు ఏం మాట్లాడుతారో అర్థం కాని పరిస్థితి. రాజకీయ పార్టీల్లో చోటుచేసుకునే పరిణామాలు కూడా ఊహించలేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో.. త్వరలోనే తెలంగాణ సీఎం మార్పు ఉంటుందని.. తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్తగా నియామకమైన ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ వచ్చింది అదే పని మీద అంటూ బాంబు పేల్చారు బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించిన ఏలేటి.. సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో అతి త్వరలోనే ముఖ్యమంత్రి మార్పు ఉంటుందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయంటూ ఏలేటి మహేశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మిషన్ ఛేంజ్ టాస్క్ మీదనే మీనాక్షి నటరాజన్ తెలంగాణకు ఏఐసీసీ ఇంఛార్జిగా వచ్చారంటూ కీలక కామెంట్ చేశారు. డిసెంబర్‌లోపే ముఖ్యమంత్రిని మార్చేందుకు మీనాక్షి రంగం సిద్ధం చేస్తున్నారని సంచలన ఆరోపణ చేశారు. మీనాక్షి నటరాజన్ ను తీసుకురావడం వెనుక ఉత్తమ్ కే కీలక పాత్ర అని అన్నారు. రేవంత్ కి రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడం వెనుక ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారనే చర్చ జరుగుతోందని మీడియాతో అన్నారు ఏలేటి. గతంలో తాను కాంగ్రెస్ లో పని చేశానని ఏలేటి గుర్తు చేశారు. ఢిల్లీలో తనకున్న సోర్స్, కాంగ్రెస్ ఇంటర్నల్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు తానీ వ్యాఖ్యలు చేశానన్నారు. డిసెంబర్ లో తెలంగాణ సీఎం మార్పు ఖాయమన్నారు. మీనాక్షి నటరాజన్ కు అదే టాస్క్ అప్పగించారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు ఆమె వచ్చింది అదే పనిపై అన్నారు. ఇప్పటికే సీఎం కుర్చీ మీద భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కన్నేశారంటూ ఆరోపించారు. వనపర్తిలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడ నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ఇంకా 20 ఏళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానంటూ చెప్పారని ఏలేటి గుర్తు చేశారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదం కంటే.. ఢిల్లీ నుంచి వచ్చిన ఆడబిడ్డ ఆశీర్వాదమే ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డికి చాలా ముఖ్యమంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా గాడి తప్పిందని ఏలేటి విమర్శించారు. మంత్రుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉందని మండిపడ్డారు. ఒక్క మంత్రి కూడా సీఎంను లెక్కచేయడం లేదని ఎద్దేవా చేశారు. మంత్రుల పనితీరులోనూ చాలా మార్పులు వచ్చాయన్నారు. ఎవరికీ శాఖల మీద అవగాహన లేదని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు రూ.2500, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, కొత్త రేషన్ కార్డులు.. ఇలా అనేక పథకాలను గంగలో కలిపేశారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని గద్దె దింపేందుకే కింద నెగిటివ్ అయ్యేలా మంత్రులు ప్రవర్తిస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌లో ఏం జరిగేది ఎవరికీ తెలియదంటూ ఏలేటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉంటే.. తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ ఇటీవలే బాధ్యతలు చేపట్టారు. ఈ బాధ్యతలు చేపట్టినప్పటిన క్షణం నుంచే.. ఆమె తనదైన స్టైల్‌లో ముందుకెళ్తున్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు మీనాక్షీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారరు. ఇప్పటికే.. విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి ముఖ్య నేతలకు దిశానిర్దేశం చేసిన మీనాక్షి.. కీలక నిర్ణయాలు కూడా తీసుకున్నట్టు టాక్ నడుస్తోంది. ఈ క్రమంలోనే.. ప్రతిపక్ష నేతలు మీనాక్షి రాక గురించి తమదైన శైలిలో విమర్శలు, ఆరోపణలతో పాటు జోష్యాలు కూడా చెప్పేస్తున్నారు.

# మంత్రివర్గ విస్తరణపై ప్లాన్ బీ



**హైదరాబాద్, మార్చి 4, ( వెలుతురు)**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై.. చాలామంది మంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. అమాత్య పదవి కోసం ఇప్పుడు వాళ్లంతా సరికొత్త వ్యూహాన్ని ఫాలో అవుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వంలో ఆరు బెర్తులు ఖాళీగా ఉండగా.. వీటిని దక్కించుకోవడం కోసం నేతలు వ్యూహ ప్రతివ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారు. నేరుగా మంత్రి పదవి కావాలని అడుగుతూనే.. ప్లాన్ Bలో భాగంగా మరో ఎత్తుగడ వేస్తున్నారు. దీనిపై పార్టీలో ఆసక్తికర చర్చ మొదలైంది. ఇంతకీ మంత్రి పదవి రేసులో ఉన్న నేతలు ఎవరు.. వాళ్లు అనుసరిస్తున్న స్ట్రాటజీ ఏంటి..తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి.. ఏడాదిన్నర కావొస్తోంది. ఇప్పటికీ పూర్తి స్థాయిలో మంత్రివర్గం లేకుండానే.. ప్రభుత్వం రన్ అవుతోంది. ఖాళీగా ఉన్న బెర్తులను భర్తీ చేయాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. దీంతో ఖాళీగా ఉన్న ఆరు స్థానాల కోసం.. భారీ పోటీ కనిపిస్తోంది. ఇప్పటికే ఢిల్లీ వెళ్లి కొంతమంది నేతలు.. అధిష్టాన పెద్దల ముందు తమ మనసులో కోరిక బయట పెట్టుకున్నారు. ఇదంతా ఒక వైపు చేస్తూనే.. మరోవైపు ప్లాన్ B ఫాలో అవుతున్నారు. మంత్రి పదవి విషయంలో పార్టీపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఇదే ఇప్పుడు పార్టీలో కొత్త చర్చకు దారి తీస్తోంది. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి.. మంత్రి పదవిపై కన్నేశారు. ఎప్పటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నారు. ఐతే ఇప్పుడు ప్లాన్ B ఫాలో అవుతున్నారు. మంత్రి పదవి విషయంలో రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేయొద్దనే నినాదం అందుకున్నారు. రాష్ట్ర జనాభాలో 42శాతం జనాభా.. ఒక్క ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే ఉందని.. దీంతో తనకు మంత్రిపదవి ఇవ్వాలని కోరుతున్నారు. తనకు మంత్రి పదవి ఇచ్చేందుకు సామాజిక సమీకరణాలు అడ్డుగా మారితే.. తాను రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమంటున్నారు. తన నియోజకవర్గం నుంచి పార్టీ ఎవరిని సూచిస్తే వారిని గెలిపిస్తానని.. వారికైనా మంత్రి పదవి కట్టబెట్టాలని సూచిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు కూడా ఇదే వరుసలో ఉన్నారు. జిల్లాలో పార్టీ కోసం పడిన కష్టాన్ని లెక్కలోకి తీసుకోవాలని.. తనకు కేబినెట్‌లో ఛాన్స్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. మంత్రి పదవి దక్కకపోతే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని పార్టీ సీనియర్లు, సన్నిహితుల దగ్గర చెప్తున్నారట. ఇక మంత్రి పదవుల విషయంలో.. గతంలో తమకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్ పట్టుబడుతున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే పార్టీ అగ్రనేతలను కలిసి.. తమకిచ్చిన హామీలను గుర్తు చేశారు. భువనగిరి పార్లమెంట్ గెలిపించుకొని వస్తే మంత్రి పదవి ఛాన్స్ ఉంటుందని.. లోక్‌సభ ఎన్నికల సమయంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌కు పార్టీ పెద్దలు హామీ ఇచ్చారట. ఆ విషయాన్ని పదేపదే గుర్తుచేస్తూ.. పార్టీపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు రాజగోపాల్. ఇక బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చేప్పుడు తనకు మంత్రి పదవి హామీ ఇచ్చారని.. దాన్ని నిలబెట్టుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కూడా పార్టీపై ప్రెషర్ పెంచినట్లు తెలుస్తోంది. ఇక అటు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు కూడా.. రాహుల్ కోటరి నుంచి ఒత్తిడి తీసుకొస్తున్నారట. ఇక అటు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కూడా.. యాదవ సామాజికవర్గానికి కేబినెట్‌లో స్థానం కల్పించాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఉమ్మడి ఏపీలో యాదవ సామాజికవర్గానికి ఖచ్చితంగా అవకాశం ఉండేదని.. ఇప్పుడు తనకు అవకాశం కల్పించాలని పట్టినపట్టు వీడడం లేదని టాక్. ఇక ఈ మధ్య సీనియర్ నేత వీహెచ్ ఇంట్లో మున్నూరు కాపు సామాజికవర్గ నేతల సమావేశం జరిగింది. మున్నూరుకాపు ఈక్వేషన్‌లో భాగంగా.. మంత్రి పదవి కోసం ఆది శ్రీనివాస్ కూడా ఒత్తిడి పెంచుతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఓవరాల్‌గా అగ్రనేతలను కలవడం, విన్నపాలు వినిపించుకోవడంతో పాటు.. పార్టీ మీద ఒత్తిడి తీసుకువచ్చేలా ప్లాన్ బీతో నేతలు సరికొత్త వ్యూహాల అమలు చేస్తున్నారు. మరి ఇది వర్కౌట్ అవుతుందో లేదో చూడాలి

## విద్యుత్ ఛార్జీలను పెంచేది లేదు

- మండలిలో స్పష్టం చేసిన మంత్రి గొట్టిపాటి

**అమరావతి,మార్చి4( వెలుతురు):**


కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచలేదని, పెంచదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు పాపం మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదే అని, వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారన్నారు. విద్యుత్ ఛార్జీలు వాళ్లే పెంచి, వాళ్లే ధర్నాలు చేసి, వాళ్లే ప్రశ్నలు అడగడం ఒక వింత పరిస్థితి అని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. విద్యుత్ ఛార్జీల పెంపు అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ప్రశ్నోత్తరాలు కొనసాగాయి. సభ్యుల ప్రశ్నలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి సమాధానం ఇచ్చారు. ఈ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచబోదు. ప్రభుత్వం దానికి కట్టుబడి ఉంది. గత కౌన్సిల్ సమావేశాల నుంచి పదే పదే సత్యదూరమైన ప్రచారం చేస్తున్నారు. వారు పెంచిన విద్యుత్ చార్జీలకు వారే ధర్నాలకు పిలుపునిస్తున్నారు, వాళ్లే ప్రశ్నలు వేస్తున్నారు. వైసీపీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. 2023-24 లోనే 15 వేల కోట్ల భారాలు వేశారు. రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడిదారులను తరిమికొట్టారు. కృష్ణపట్నం, వీటీపీఎస్ ఎ÷-లాంట్లను గత టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి చేయాలని చూస్తే.. ఆ తర్వాత వచ్చిన వైసీపీ షట్ డౌన్ చేసింది. విద్యుత్ వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ఘటన వైసీపీది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సొంతగా తయారీపై దృష్టి పెట్టింది. రైతులకు పగటి పూట కరెంట్ ఇచ్చేందుకే కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచలేదు, పెంచదు' అని మంత్రి గొట్టిపాటి చెప్పారు.

## 15 ఏళ్లలో ప్రేమ, పెళ్లి, విడాకులు

# సమంత సినీజీవితంలో ఎన్నో మలుపులు



టాలీవుడ్ అందాల ముద్దుగుమ్మ సమంత గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. స్టార్ హీరోయిన్‌గా ఓ రేంజ్‌లో పాపులారిటీ సంపాదించుకున్న ఈ భామ ఆ తర్వాత నాగ చైతన్యని ప్రేమించి పెళ్లి చేసుకుంది. సంసారం సజావుగా సాగుతున్న సమయంలో ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చి అతని నుండి విడిపోయింది. ఇక ప్రస్తుతం సింగిల్‌గా ఉంటుంది. ఇక చైతూ నుండి విడిపోయిన తర్వాత సమంతకి మయోసైటిస్ అనే వ్యాధి బయటపడింది. చాలా రోజుల పాటు ఈ వ్యాధితో బాధపడ్డ సమంత సినిమాలకి కూడా బ్రేక్ ఇచ్చింది. అయితే చివరికి ఆ వ్యాధితో ధీటుగా ఎదుర్కొని మళ్లీ సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతుంది. అయితే సమంత సినిమాల్లోకి వచ్చి 15 ఏళ్లు పూర్తయ్యాయి. 2010లో విడుదలైన ఏ మాయ చేసావే సినిమా ద్వారా సమంత ఆరంగేట్రం చేసింది. ఈ మూవీ ఫిబ్రవరి 26,2010న విడుదలై పెద్ద విజయం సాధించింది. ఈ సినిమాలో సమంతతో చైతూ జంటగా నటించాడు. ఈ మూవీ సమయంలోనే వారిద్దరి మధ్య ప్రేమ పుట్టిందని టాక్. అయితే ఏ మాయ చేశావే సినిమా విడుదలై 15 ఏళ్లు కావడంతో, సమంత సినీ జర్నీ కూడా 15 ఏళ్లు పూర్తి అయింది. ఈ సినీ ప్రయాణంలో సమంత.. అల్లు అర్జున్, ఎన్టీఆర్, పవన్ , మహేష్, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోల సరసన నటించి అలరించిఆంది. తమిళంలో కూడా వరుస సినిమాలు చేసింది. చివరిగా సమంత తెలుగులో ఖుషి, తమిళంలో కాతువాక్కుల రెండు కాదల్ సినిమాల్లో నటించింది. ఈ సినిమాల తరువాత సమంత జీవితంలో అనేక సవాళ్లు ఎదురయ్యాయి. విడాకులు, మయోసైటిస్ వ్యాధి , తండ్రి చనిపోవడం ఇలా సమంతని అనేక సమస్యలు చాలా ఇబ్బంది పెట్టాయి. ఇప్పుడిప్పుడే వాటి నుండి బయటపడుతున్న సమంత.. మా ఇంటి బంగారం అనే తెలుగు సినిమా ద్వారా రీ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ సినిమా ద్వారా నిర్మాతగా కూడా పరిచయం కానుంది. ఈ క్రమంలోనే సమంత సినీ రంగంలోకి వచ్చి 15 ఏళ్లు పూర్తి కావడంతో తన ఇన్ స్టాగ్రామ్ లో ఫోటోలను పంచుకుంటూ కృతజ్ఞతలు తెలిపింది. జీవితంలో ఎన్నో సవాళ్లని ఎదుర్కొన్న సమంత ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలుస్తోంది.




# ఒకేసారి 500 మందితో హృతిక్, ఎన్‌టీఆర్ డ్యాన్స్

దేవరతో సాలిడ్ హిట్ అందుకున్న అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ప్రస్తుతం వార్ 2 సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వార్ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రంలో హృతికి రోషన్ కథానాయకుడిగా నటిస్తుండగా.. తారక్ కీలక పాత్రలో మెరుస్తున్నాడు. ఆదిత్య చోప్రా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమాలో హృతిక్, ఎన్టీఆర్ మధ్య క్రేజీ డ్యాన్స్ సీక్వెన్స్ ఉండబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజాగా సినిమాలోని పాట కోసమే ఏకంగా 500 మంది డ్యాన్స్?ర్లను రంగంలోకి దింపినట్లు వార్తలు వస్తున్నాయి. 500 మంది డ్యాన్సర్లతో హృతిక్, ఎన్టీఆర్ డ్యాన్స్ చేస్తుంటే థియేటర్‌లు ఏ రేంజ్‌లో ఊగిపోతాయో అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. హృతిక్, ఎన్టీఆర్ మధ్య వచ్చే ఈ డ్యాన్స్‌లో మునుపెన్నడూ చూడని విధంగా ఓ సరికొత్త గీతాన్ని తీర్చిదిద్దుతుంది చిత్రబృందం. యష్‌రాజ్ స్టూడియోలో ప్రస్తుతం ఈ డ్యాన్స్ షూటింగ్ జరుగుతున్నట్లు సమాచారం.

# సిరాజ్‌తో డేటింగ్‌పై నోరువిప్పిన బిగ్‌బాస్ బ్యూటీ

ఇండియన్ స్టార్ క్రికెటర్‌లు, బాలీవుడ్ హీరోయిన్‌ల మధ్య డేటింగ్ వార్తలు రావడం సహజమే అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలువురు క్రీడ ప్రముఖులు సినీ నటుల మధ్య వార్తలు రాగా.. అందులో కొన్ని నిజం కూడా అయ్యాయి. అయితే తాజాగా స్టార్ క్రికెటర్ మొహమ్మద్ సిరాజ్‌తో బిగ్‌బాస్ 13 ఫేమ్ నటి మహిరా శర్మ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వైరల్ అయ్యాయి. దీనికి ముఖ్య కారణం సిరాజ్, మహిరాలు ఇన్‌స్టాగ్రామ్ ఒకరినొకరు ఫాలో అవ్వడమే. అయితే ఈ ఫాలోయింగ్ లైక్‌ల వరకు వెళ్లడంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారా అని గాసిప్స్ స్టార్ట్ అయ్యాయి. అయితే ఈ పుకార్లపై తాజాగా స్పందించింది మహిరా శర్మ. బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. నేను ఎవరినీ డేట్ చేయడం లేదు. సిరాజ్‌తో డేటింగ్ అంటూ వస్తున్న వార్తలు నిజం కాదు. పబ్లిక్ ఫిగర్‌గా ఇలాంటి పుకార్లను ఎదుర్కోవడం సర్వసాధారణం. అభిమానులు తమకు నచ్చిన విధంగా ఎవరితోనైనా లింక్‌లు పెడుతారు. ఇంతకుముందు బిగ్ బాస్‌లో ఉన్నప్పుడు కూడా ఇలాంటివి జరిగాయంటూ మహిరా చెప్పుకొచ్చింది.






# బిగ్‌బాస్9 సీజన్‌కు హోస్ట్‌గా విజయ్‌దేవరకొండ

బుల్లితెర రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగుకి ప్రేక్షకులలో మంచి ఫాలోయింగ్ ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు 8 సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో 9వ సీజన్‌కి సిద్ధమవుతుంది. ఇక 9వ సీజన్ మరింత రసవత్తరంగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే కొత్త సీజన్‌కి కొత్త హోస్ట్ రాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే వచ్చిన 8 సీజనలలో మొదటి సీజన్‌కి అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ హోస్ట్ చేయగా ఆ తర్వాత వచ్చిన సెకండ్ సీజన్‌కి నాని వ్యాఖ్యతగా వ్యవహారించాడు. ఇక మూడవ సీజన్ నుంచి ఇప్పటివరకు సక్సెస్‌ఫుల్ హోస్ట్‌గా రాణిస్తున్నాడు కింగ్ నాగార్జున. అయితే తాజాగా వచ్చే కొత్త సీజన్‌కి టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ హోస్ట్‌గా చేయబోతున్నట్లు తెలుస్తుంది. దీపికి సంబంధించిన వార్తలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ఈ వార్త విన్న విజయ్ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేయడం మొదలుపెట్టారు. కాగా ఇందుకు సంబంధించి బిగ్ బాస్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. విజయ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరితో కింగ్‌డమ్ అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాను సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై సూర్య దేవర నాగవంశీ నిర్మిస్తుండగా.. అనిరుధ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం మే 30న ప్రేక్షకుల ముందుకు రానుంది.




# మాధురిని రక్తంవచ్చేలా ముద్దుపెట్టిన హీరో

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ మాధురి దీక్షిత్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన నటనతో 1980–90ల్లో బాలీవుడ్‌ని ఓ ఊపు ఊపేసింది. దాదాపు 70కి పైగా చిత్రాల్లో నటించిన ఈ ముద్దుగుమ్మ తన డ్యాన్స్‌తో పాటు న టనతో ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. అయితే 'బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్'గా పేరు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ కెరీర్‌లో కూడా ఒక మరిచిపోలేని చేదు సంఘటన ఉంది. తన కెరీర్‌లో బిగినింగ్ టైంలో వినోద్ ఖన్నాతో చేసిన ఒక మూవీలో ఈ ఘటన జరిగింది. 1984లో "అబోధ్" సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టింది మాధురి దీక్షిత్. తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ నటి. అయితే 1988లో బాలీవుడ్ సీనియర్ నటుడు వినోద్ ఖన్నా ప్రధాన పాత్రలో వచ్చిన చిత్రం దయావన్. 1987లో కమల్ హాసన్ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం నాయకన్ సినిమాకి ఇది రీమేక్‌గా తెరకెక్కింది. ఈ చిత్రంలో మాధూరి కథానాయికగా నటించగా.. ఫిరోజ్ ఖాన్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమా షూటింగ్‌లో భాగంగా వినోద్ ఖాన్నా మాధూరి పెదవులు కొరకడం అప్పట్లో పెద్ద వివాదానికి దారి తీసింది. చిత్ర షూటింగ్‌లో భాగంగా.. ఆజ్ ఫిర్ తుమ్ పే ప్యార్ ఆయా హైపాట చిత్రీకరిస్తుండగా.. వినోద్ మాధురిని ముద్దు పెట్టుకోవాల్సి వచ్చింది. అయితే ఈ సీన్ కంప్లీట్ అయ్యి దర్శకుడు కట్ చెప్పిన అనంతరం కూడా వినోద్ మాధూరిని ముద్దు పెట్టుకోవడం ఆపకపోగా.. ఆమె పెదవి కొరకడంతో రక్తం కారి ఆమె ఏడ్చినట్లు నివేదికలు తెలిపాయి. దీంతో షూటింగ్ అనంతరం మాధురికి వినోద్ క్షమాపణలు చెప్పినట్లు సమాచారం.



# టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్న సోనాక్షి సిన్హా

హిట్టు, ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు సుధీర్ బాబు. గతేడాది హరోంహర, మా నాన్న సూపర్ హీరో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాగా.. ఇవి మిక్స్‌డ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలనే కసితో ప్రస్తుతం జటాధర అనే సినిమా చేస్తున్నాడు. మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకి వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తుండగా.. తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాతో బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మార్చి 08 నుంచి సోనాక్షి జటాధర షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇటీవలే హీరమండి: డైమండ్ బజార్ అనే వెబ్ సిరీస్‌తో వచ్చి సూపర్ హిట్ అందుకుంది సోనాక్షి.



# ఆ ముద్దు జీవితాంతం గుర్తిండిపోతుంది : నాగచైతన్య

అక్కినేని మూడో వారసుడు నాగ చైతన్య ఈ మధ్య కాలంలో తెగ హాట్ టాపిక్ అవుతున్నాడు. పెళ్లిళ్లు, సినిమాలతో చైతూ పేరు మారుమ్రోగిపోతుంది. ముందుగా చైతూ ఏ మాయ చేశావే సినిమా సమయంలో సమంతతో ప్రేమలో పడి ఆ తర్వాత పెళ్లి చేసుకున్నాడు. కొన్నాళ్లు మంచిగానే ఉన్న ఈ జంట 2021లో విడాకులు తీసుకున్నారు.వారి నిర్ణయం అందరిని ఆశ్చర్యపరచింది. అసలు ఎంతో అన్యోన్యంగా ఉండే ఈ జంట ఈ విడాకులు తీసుకోవడానికి గల కారణం ఏంటనేది ఇప్పటికీ ఎవరికి తెలియదు. ఇక సమంత నుండి విడిపోయిన తర్వాత కొన్నాళ్ల పాటు సింగిల్‌గా ఉన్న నాగ చైతన్య మరో టాలీవుడ్ నటి శోభిత ధూళిపాళ్లతో ప్రేమాయణం నడిపి ఆమెని పెళ్లి చేసుకున్నాడు. వీరి పెళ్లి అన్నపూర్ణ స్టూడియోలో అట్టహాసంగా జరిగింది. ఇక ఈ జంట కూడా అడపాదడపా తళుక్కున మెరుస్తూ అందరిని దృష్టిని ఆకర్షిస్తున్నారు. అయితే నాగ చైతన్యని రానా ఇంటర్వ్యూ చేసిన పాత వీడియో ఒకటి నెట్టింట తెగ హల్‌చల్ చేస్తుంది. ఇందులో రానా.. చైతూని తొలి ముద్దు అనుభవం గురించి అడగగా, తాను తొమ్మిదో తరగతిలోనే మొదటి ముద్ద ఇచ్చిన విషయాన్ని బయటపెట్టారు. అప్పుడు ఇచ్చిన ఆ ముద్దు నా జీవితమంతా పని చేసింది అంటూ నవ్వుతూ నాగ చైతన్య చెప్పుకు రావడం విశేషం. ఇక ఇదే సమయంలో ఓ అభిమాని తనతో ..సమంత కంటే మీరే తెల్లగా ఉన్నారని చెప్పిందట. ఇది తనకు జీవితాంతం గుర్తుండే జ్ఞాపకం అని కూడా చైతూ అన్నారు.



# పోసానిపై 20కు పైగా కేసులు

- స్టేషన్స్ టూర్ లో కృష్ణమురళి



**విజయవాడ, మార్చి 4, ( వెలుతురు)**

సినీ నటుడు పోసాని కృష్ణమురళిపై ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పోలీసులు కేసు నమోదయ్యాయి. నరసరావుపేట, బాపట్ల, అనంతపురం, శ్రీకుకుళం, విజయవాడ వంటి చోట్ల కేసులు నమోదయ్యాయి. దాదాపు 30కి పైగా ఫిర్యాదులు నమోదయ్యాయి. అయితే ఇందులో పథ్నాలుగు కేసులు నమోదయినట్లు చెబుతున్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ పోసాని కృష్ణమురళిపై వరస కేసులు నమోదు కావడంతో ఆయన ఇప్పట్లో బయటకు వచ్చే అవకాశం లేదంటున్నారు. ఒకదాని తర్వాత మరొక కేసు పోసాని మెడకు చుట్టుకుంటుంది.గత వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పోసాని కృష్ణమురళి చేసిన కామెంట్స్ నేడు ఆయన పాలిట శాపంగా పరిణమించాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తో పాటు వారి కుటుంబసభ్యులను దూషించిన కేసులు వరసగా నమోదయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో ఫిర్యాదులు చేసినా నాడు పోలీసులు కేసు నమోదు చేయలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వరస కేసులు పోలీసులు నమోదవుతున్నాయి. దీంతో పోసాని కృష్ణమురళిని ఏపీ అంతటా తిప్పుతూ జైళ్లను మార్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.ఇప్పటికే పథ్నాలుగు నుంచి పదిహేడు కేసులు నమోదయ్యాయి. రాజంపేట సబ్ జైలులో ఉన్న పోసాని కృష్ణమురళిని ప్రస్తుతం పీటీ వారెంట్ పై నరసరావుపేటకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి మరొకచోటకు.. ఇలా ఏపీ అంతా ఆయనపై కేసులు నమోదు కావడంతో దాదాపు అన్ని సబ్ జైళ్లను చూపించే అవకాశముందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఒక కేసులో బెయిల్ వచ్చినా, మరొక కేసు రెడీగా ఉండటంతో ఆయన నాలుగు గోడల మధ్య నుంచి ఇప్పట్లో బయటకు వచ్చే అవకాశం లేదని న్యాయనిపుణులు సయితం అంగీకరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోసానిపై వివిధ స్టేషన్లలో 30 పైగా ఫిర్యాదులు పోలీసులకు అందాయి. వాటిల్లో 17 కేసులు నమోదయ్యాయి. లేటెస్ట్‌గా మూడు జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు రాజంపేట జైలుకి వెళ్లారు. గుంటూరుజిల్లా నరసరావుపేట టూ టౌన్ పోలీసులు, అనంతపురం రూరల్, అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు.. పోసానిని తమకు అప్పగించాలని రాజంపేట జైలు అధికారులకు పీటీ వారెంట్లు అందించారు. పోసానిని అప్పగిస్తే తీసుకెళ్లేందుకు వాహనాలు కూడా సిద్ధం చేసుకున్నారట.మూడు జిల్లాల పోలీసులు ఒకేసారి రావడంతో.. ముందుగా పోసానిని ఎవరికి అప్పగించాలనే దానిపై రాజంపేట పోలీసులు ఉన్నతాధికారులతో చర్చించారు. నిబంధనలు పరిశీలించిన అనంతరం పోసానిని పల్నాడుజిల్లా నరసరావుపేట పోలీసులకు అప్పగించారు. వైద్య పరీక్షల అనంతరం పోసానిని నరసరావుపేటకు తరలించారు. వరుసగా కేసులు.. పీటీ వారెంట్లు పోసానిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.పోసానితో పాటు వైసీపీ నేతలపై తీవ్రంగా మండిపడ్డారు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి. పోసాని ఒక మూరు?డు. పోసాని లాంటి వాళ్లతో అప్పుడు తిట్టించి ఇప్పుడు గగ్గోలు పెడతారా? అని నిలదీశారు. తప్పు చేసిన వాళ్లను ఈ ప్రభుత్వం వదిలిపెట్టదన్నారుమొత్తం మీద పోసాని ఏపీ టూర్ వేయక తప్పదన్న సెటైర్లు సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి.

# రుషికొండకు బ్లూ ఫ్లాగ్... కథేంటీ



**విశాఖపట్టణం, మార్చి 4, ( వెలుతురు)**

విశాఖలోని రుషికొండ బీచ్ బ్లూ ఫ్లాగ్ గుర్తింపును కోల్పోయింది. నిర్వహణపై ఫిర్యాదులు రావడంతో ఎఫ్.ఈ.ఈ గుర్తింపును రద్దు చేసింది. ఈ వ్యవహారంపై ప్రభుత్వం సీరియస్ అయ్యింది. తక్షణమే పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. దీనిఖపట్నంలోని రుషికొండ బీచ్ 'బ్లూ ఫ్లాగ్' గుర్తింపును కోల్పోయింది. డెన్మార్క్‌కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్.ఈ.ఈ) సంస్థ గుర్తింపును తాత్కాలికంగా రద్దు చేసింది. రుషికొండ బీచ్ నిర్వహణ అధ్వానంగా ఉందని ఎఫ్.ఈ.ఈకి ఫిర్యాదులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఎఫ్.ఈ.ఈ గుర్తింపును తాత్కాలికంగా రద్దు చేస్తూ చర్యలు తీసుకుంది. దీనికి సంబంధించిన 9 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి..బీచ్ పరిసరాల్లో వ్యర్థాలు పేరుకుపోవడం, బట్టలు మార్చుకునే గదుల దగ్గర శుభ్రత లోపించటం, నడక దారి ధ్వంసం అవ్వటం వంటి కారణాల వల్ల బ్లూ ఫ్లాగ్ ట్యాగ్‌ను తొలగించారు.రుషికొండ బీచ్‌లోకి శునకాలు రావడం, సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి..బీచ్ నిర్వహణను ప్రైవేటు సంస్థ గాలికొదిలేయడం, పర్యాటక శాఖ అధికారుల మధ్య సమన్వయలోపం కారణంగానే ఇది జరిగింది..ఈ సర్టిఫికెట్ ఉపసంహరణ తాత్కాలికమేనని, భద్రతా ఆడిట్ తర్వాత బ్లూఫ్లాగ్‌ను పునరుద్ధరించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు..రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ ట్యాగ్ ఉపసంహరణపై.. ఏపీ ప్రభుత్వం సీరియస్ అయ్యింది. తక్షణమే పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.ఈ వివాదంపై ఏపీ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్‌ను రద్దు చేయలేదు.. తాత్కాలికంగా మాత్రమే ఉపసంహరించారని స్పష్టం చేసింది. సేఫ్టీ ప్రోటోకాల్స్ అప్‌డేట్ చేయాలని.. బ్లూఫ్లాగ్ ఫౌండేషన్ సూచించింది. 2 రోజుల్లో ఆడిట్ తర్వాత పునరుద్ధరిస్తామని ప్రభుత్వం వెల్లడించింది.రుషికొండ బీచ్ వైజాగ్ రైల్వే స్టేషన్ నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉంది. పర్యాటకులను, స్థానికులను బాగా ఆకర్షిస్తుంది. ఈ బీచ్‌ను 'జ్యువెల్ ఆఫ్ ది ఈస్ట్ కోస్ట్' అని కూడా పిలుస్తారు. భారతదేశ బ్లూ ఫ్లాగ్ బీచ్ మిషన్ నుండి రుషికొండ బీచ్‌కు ఎకో లేబుల్ 'బ్లూ ఫ్లాగ్' వచ్చింది. దాంతో ఈ బీచ్‌కు ఇప్పుడు గ్లోబల్ పర్యాటకం మ్యాప్‌లో స్థానం లభించింది..బ్లూ ఫ్లాగ్ గుర్తింపు పొందిన బీచ్‌లు పర్యాటకులను ఆకర్షిస్తాయి. పర్యాటకుల సంఖ్య పెరగడం వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుంది. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన బ్లూ ఫ్లాగ్ ట్యాగ్ వల్ల.. ఆయా ప్రదేశాల ప్రతిష్ట పెరుగుతుంది. బ్లూ ఫ్లాగ్ ప్రమాణాలు బీచ్‌ల వద్ద భద్రతా చర్యలను పెంపొందిస్తాయి. లైఫ్ గార్డ్స్, ప్రథమ చికిత్స సౌకర్యాలు వంటివి అందుబాటులో ఉంటాయి.ఈ ట్యాగ్ వల్ల నీటి నాణ్యతను కాపాడతారు. నీటి నాణ్యతను పరీక్షించి పర్యాటకులకు అనుకూలంగా ఉండేలా చూస్తారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండడం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుంది. బ్లూ ఫ్లాగ్ ప్రమాణాలు బీచ్‌లు పర్యావరణానికి అనుకూలంగా ఉండేలా ప్రోత్సహిస్తాయి.

# ఏపీలో రీవెంజ్ పాలిటిక్స్



**విజయవాడ,మార్చి 4, ( వెలుతురు)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు ఎప్పుడూ ఇలాంటి రాజకీయాలు చూడలేదు. ఇప్పుడు కొత్త తరహా పాలిటిక్స్ ను చూస్తున్నాం. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ, విపక్షాలను కేసులతో ఇబ్బందులు పెట్టడం పరిపాటిగా మారింది. ఇక ఇది సంప్రదాయంగా కొనసాగే అవకాశముంది. పార్టీ నాయకత్వాలు ఊరుకున్నా, క్యాడర్ మాత్రం ఊరుకునేట్లు కనిపించడం లేదు. నాడు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు నుంచి పార్టీ నేతలు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర వంటి నేతలను అరెస్ట్ చేసి జైల్లోకి పంపారు. ఇక క్యాడర్ సంగతి చెప్పాల్సిన పనిలేదు. అనేక అక్రమ కేసులు 2019 నుంచి 2024 మధ్య కాలంలో నమోదయ్యాయి.ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. వారు మాత్రం ఎందుకు ఊరుకుంటారు. చట్ట ప్రకారం అరెస్ట్ లు చేస్తామని చెబుతున్నప్పటికీ రివెంజ్ మాత్రం తప్పదన్న సూచనలు కూటమి ప్రభుత్వం బలంగా వినిపిస్తుంది. వరస అరెస్ట్ లు వైసీపీ నేతలను కలవరపెడుతున్నాయి. అయితే అరెస్ట్ లకు నాడు టీడీపీ కానీ, నేడు వైసీపీ నేతలు కాని భయపడటం లేదు. ఇప్పటికే నందిగం సురేశ్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళిలు అరెస్టయ్యారు. వరస కేసులు నమోదు అవతుండటంతో ఎప్పుడు ఎవరు అరెస్ట్ అవుతారోనన్న టెన్షన్ ఉన్నప్పటికీ వైసీపీ నేతలు మానసికంగా తమ అరెస్ట్ తప్పదని సిద్ధమయినట్లే కనిపిస్తుంది.ఇటు టీడీపీ, వైసీపీ క్యాడర్ మాత్రం తగ్గడం లేదు. అరెస్ట్ చేయాల్సిందేనంటూ వత్తిడి తెస్తున్నారు. తమను ఇబ్బంది పెట్టిన వారిని వదలొద్దంటూ టీడీపీ సోషల్ మీడియాలో క్యాడర్ హెచ్చరికలు జారీ చేస్తుంది. పలానా వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారో చెప్పాలంటూ నేరుగా ప్రశ్నిస్తూ పార్టీ అధినాయకత్వానికే సవాళ్లు విసురుతుంది. అధికారంలోకి వచ్చి పది నెలలు దాటుతున్నా ఇంకా అరెస్ట్ చేయకపోవడమేంటని నిలదీస్తున్నారు. పేర్లు పెట్టి మరీ వారిని అరెస్ట్ చేయాలని, వారు అధికారంలో ఉండగా ఏలా మాట్లాడారో ఆ వీడియోలను తమ సోషల్ మీడియా అకౌంట్లో పోస్టు చేస్తున్నారు. దీంతో కూటమి ప్రభుత్వంపై కూడా వత్తిడి పెరుగుతందనే చెప్పాలి.ఇక వైసీపీ క్యాడర్ కూడా ఏమాత్రం తగ్గడం లేదు. కానివ్వండి.. అరెస్ట్ చేయండి.. మేం సిద్ధం.. తాము అధికారంలోకి రాగానే మీరు కూడా లోపలికి వెళ్లాల్సి ఉంటుందని, అందుకు సిద్ధంగా ఉండాలంటూ సోషల్ మీడియాలో వార్నింగ్ ఇస్తున్నారు. తాము కూడా బ్లూ బుక్ ను మెయిన్ టెయిన్ చేస్తున్నామని, అందరి పేర్లను నోట్ చేసుకుంటున్నామని చెబుతున్నారు. సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులను చూసి వైసీపీ అధినేత జగన్ కూడా తన దైన శైలిలో స్పందించారు. ఎవరినీ వదిలిపెట్టబోనని జగన్ పదే పదే హెచ్చరిస్తున్నారు. తమ పార్టీ కార్యకర్తలను వేధించిన వారిని వదిలిపెట్టబోమని, కొట్టారు తీసుకున్నామని, తిరిగి ఇవ్వడంగ్యారంటీ అని ప్రకటిస్తున్నారు. దీంతో ఎవరు అధికారంలోకి వచ్చినా మరొకరు జైలులోకి వెళ్లక తప్పని పరిస్థితి ఏపీలో నెలకొంది.

# సాయిరెడ్డి సైలెంట్ పాలిటిక్స్...



**విశాఖపట్టణం, మార్చి 4, ( వెలుతురు)**

సైలెంట్ పాలిటిక్స్ సాగించడం ఓ కళే. ఔను.. అలా సైలెంట్ గా తమ పని తాము చేసుకుంటూ, మరోవైపు పాలిటిక్స్ లో అంతా చక్కబెట్టడం కొందరు నేతలకు అలవాటేనట. ఈ మాటలు అంటున్నది ఎవరో కాదు.. రాజకీయ విశ్లేషకులు. పాలిటిక్స్ నుండి సైడ్ అయినప్పటికీ అంత త్వరగా ఆ వాసన పోదని చెప్పవచ్చు. ఏపీ రాజకీయ ముఖచిత్రంలో ఆ నేత కీలకంగా వ్యవహరించారు. ఏం జరిగిందో ఏమో కానీ, రాజకీయాల నుండి సైడ్ అయ్యారు. సాగు పనుల్లోకి వెళ్తున్నట్లు చెప్పిన ఆ నేత అప్పుడప్పుడు తళుక్కున మెరుస్తున్నారు. ఇంతకు ఆ నేత ఎవరో కాదు.. మాజీ ఎంపీ, మాజీ వైసీపీ నేత విజయసాయి రెడ్డి.వైసీపీని స్థాపించిన సమయం నుండి మాజీ సీఎం జగన్ కు అన్నీ తానై వ్యవహరించారు సాయిరెడ్డి. జగన్ అడుగులో అడుగులు వేశారు.. పార్టీకి విధేయుడిగా కొనసాగారు. అదే రీతిలో జగన్ కూడా సాయిరెడ్డికి అంతే ప్రాధాన్యత కల్పించారు. వైసీపీ అధికారంలోకి రాగానే కొన్ని నెలలు నెంబర్ %-% 2 స్థానంలో సాయిరెడ్డి పేరు వినిపించింది. అయితే పార్టీని బలోపేతం చేసే భాద్యతను భుజాన ఎత్తుకున్న సాయిరెడ్డి పలు జిల్లాలలో పర్యటించారు. ఎన్నికల సమయంలో సాయిరెడ్డి నెల్లూరు ఎంపీగా పోటీచేశారు. అప్పటికే రాజ్యసభ సభ్యుడిగా గల సాయిరెడ్డి, తన స్వంత జిల్లా నెల్లూరులో అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. కానీ ఓటమి పాలయ్యారు.ఎన్నికలలో వైసీపీ ఘోర ఓటమి చెందగా, సాయిరెడ్డి కొద్దిరోజులు పార్టీకి దూరంగా ఉన్నారు. కానీ ఢిల్లీ పాలిటిక్స్ లో చక్రం తిప్పగల సత్తా ఈయన సొంతం. జగన్ కు అన్నీ తానై నడిచిన సాయిరెడ్డి ఎవరూ ఊహించని రీతిలో రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. అంతటితో ఆగక తన రాజ్యసభ పదవి నుండి కూడా సైడ్ అయ్యారు. తనకున్న ఎంపీ పదవితో ఢిల్లీలో పలుకుబడి పెంచుకున్న సాయిరెడ్డి, వైసీపీకి దూరం కావడం నష్టమేనంటారు విశ్లేషకులు. తాను ఇక రాజకీయాల జోలికి రానని, సాగు పనుల్లో నిమగ్నం కానున్నట్లు ఆయన ప్రకటించారు.అయితే సాయిరెడ్డి రాజీనామాపై జగన్ సంచలన కామెంట్స్ చేశారు. రాజకీయాలలో క్యారెక్టర్ ముఖ్యమని జగన్ చెప్పగా, అందుకు సాయిరెడ్డి తనకు క్యారెక్టర్ ఉంది కాబట్టే ఏ ప్రలోభాలకు లొంగలేదని చెప్పుకొచ్చారు. అంతేకాదు వైఎస్ ఫ్యామిలీ ఆస్తుల వివాదం ఓ వైపు సాగుతుండగా, మరోవైపు జగన్ కు దూరమైన సాయిరెడ్డి హైదరాబాద్ లో షర్మిళ ను కలవడం కూడా రాజకీయ దుమారం రేపింది. అయితే రాజీనామా చేసిన కొద్దిరోజులు రాజకీయాలకు దూరంగా ఉన్నట్లు సాయిరెడ్డి కనిపించినా, తన దగ్గరి నేతలకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పలు పోస్టులు పెడుతున్నారు.ఇది ఆయనకు ఉన్న ఢిల్లీ పరిచయాలు కావడంతో శుభాకాంక్షలు తెలుపుతున్నారని భావించవచ్చు. అయితే ఆదివారం సాయిరెడ్డి ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. అది కూడా తెలంగాణ పర్యటనకు వచ్చిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్ జీని స్వాగతం పలికేందుకు సాయిరెడ్డి కూడా శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వచ్చారు. తనకున్న పాత పరిచయాల ద్వారా సాయిరెడ్డి స్వాగతం పలికేందుకు వచ్చారని చెప్పవచ్చు.ఉపరాష్ట్రపతిని స్వాగతం పలికేందుకు వచ్చిన సాయిరెడ్డి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కాగా, వైసీపీకి చెందిన కొందరు నెగిటివ్ పోస్టులు పెట్టడం విశేషం. సాగు పనుల్లో ఉన్న సాయిరెడ్డి, నేరుగా ఎయిర్ పోర్టుకు వచ్చారని ఆ కామెంట్స్ సారాంశం. రాజకీయాలకు దూరంగా ఉంటారన్న సాయిరెడ్డి బీజేపీకి దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నారని కూడా కొందరు ప్రచారం సాగించారు. ఇన్ని రోజులు వైసీపీ బలోపేతానికి పని చేసిన సాయిరెడ్డిని ఉద్దేశించి వైసీపీకి చెందిన కొందరు ఇలా ప్రచారం చేయడం విశేషం. పాలిటిక్స్ కి దూరమైనంత మాత్రాన వ్యక్తిగత పరిచయాలు ఉండవా అంటూ మరికొందరు సాయిరెడ్డికి అనుకూలంగా కామెంట్స్ చేస్తున్నారు. ఏదిఏమైనా పాలిటిక్స్ కి గుడ్ బై చెప్పిన సాయిరెడ్డి, మున్ముందు న్యూటర్న్ తీసుకుంటారేమోనన్న కోణంలో ప్రచారం ఊపందుకుంది.

# రాజంపేటలో ఎవరికి వారే...




**కడప, మార్చి 4, ( వెలుతురు)**

ఉమ్మడి కడప జిల్లాలో మొదట గెలిచే స్థానం రాజంపేటే అని.. ఎన్నికల ముందు కూటమి పార్టీలు లెక్కలేసుకున్నాయ్. కట్ చేస్తే రాష్ట్రం అంతా కూటమి గాలి వీస్తే.. రాజంపేటలో మాత్రం ఓటమి ఎదురైంది.లోకల్ వర్సెస్ నాన్ లోకల్ ఫైట్.. రాజంపేటలో సైకిల్‌ను ఇబ్బందిపెట్టాయ్. ఐతే అధికారంలోకి వచ్చాక కూడా సేమ్ సీన్. ముగ్గురు నేతలు.. ఎవరికి వారే అనేట్లు వ్యవహరిస్తుండడంతో.. కేడర్ కన్ఫ్యూజన్‌లో పడింది. ఇంచార్జి ప్లీజ్ అంటోంది.. ఇంతకీ రాజంపేటలో ఏం జరుగుతోంది..కూటమి సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో.. జనాల్లో ఆశలు పెరుగుతున్నాయ్. దీంతో జనాలకు దగ్గరగా ఉండాలని.. జనాల్లో ఉండాలని నేతలకు సూచిస్తున్నారు టీడీపీ అధినేత చంద్రబాబు. పెన్షన్ల పంపిణీ నుంచి.. ప్రతీ ప్రభుత్వ కార్యక్రమంలో కచ్చితంగా పాల్గొనాలని సూచిస్తున్నారు. ఇదే ఇప్పుడు రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో కొత్త కన్ఫ్యూజన్ క్రియేట్ చేస్తోంది.రాష్ట్రంలోని దాదాపు అన్ని నియోజకవర్గాల్లో కూటమి నేతలు పర్యటనలతో హడావుడి చేస్తుంటే.. రాజంపేటలో మాత్రం సీన్ కాస్త తేడాగా కనిపిస్తుందనే చర్చ జరుగుతోంది. కూటమి ప్రభంజనంలోనూ రాజంపేట స్థానాన్ని వైసీపీ నిలబెట్టుకోగా.. అక్కడ టీడీపీ తరఫున ముగ్గురు నేతలు కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఐతే తమకు తామే అన్నట్లు ఎవరికి వారే ఉండడంతో.. ఆ ముగ్గురిలో ఎవరిని పిలవాలో తెలియక.. అధికారులు ప్రభుత్వ కార్యక్రమాలను ముగించేస్తున్నారు. దీనిపై సొంత పార్టీలోనే కొత్త చర్చ జరుగుతుందనే గుసగుసలు వినిపిస్తున్నాయ్.కడప జిల్లాల్లో పసుపు జెండా ఫస్ట్ ఎగిరేది రాజంపేటలోనే అనుకున్నారు ఎన్నికల ముందు ! ప్రతీ ఎంపీ నియోజకవర్గాన్ని జిల్లా చేసిన మాజీ సీఎం జగన్.. రాజంపేటకు బదులు రాయచోటిని జిల్లా కేంద్రంగా మార్చారు. దీనిపై పెద్ద దుమారమే రేగింది అప్పట్లో ! దీంతో జగన్ మీద వ్యతిరేకతతో కూటమి వైపే జనం ఉంటారని లెక్కలేసుకున్నారుకట్ చేస్తే సీన్ రివర్స్ అయింది. లోకల్ పార్టీ లీడర్లను పక్కన పెట్టి.. పక్క నియోజకవర్గం నుంచి నేతను తీసుకొచ్చి రాజంపేట బరిలో దింపారు చంద్రబాబు. టీడీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా ఉన్న చమ్మర్తి జగన్ మోహన్ రాజు.. రాజంపేట సీటుపై ఆశలు పెట్టుకున్నారు. ఇక మేడా మల్లికార్జున్ రెడ్డి సోదరుడు విజయ శేఖర్ కూడా యాక్టివ్‌గా పనిచేశారు.ఇద్దరినీ కాదని.. రాయచోటికి చెందిన సుగవాసికి టికెట్ ఇచ్చి బరిలో నిలిపారు చంద్రబాబు. అందరూ కలిసి పనిచేయాలని అధినేత సూచించినా.. వర్కౌట్ కాలేదు. గెలిచే అవకాశం ఉన్న స్థానాన్ని కోల్పోయింది టీడీపీ. పైగా ఇప్పటికీ రాజంపేట ఇంచార్జి ఎవరనేది క్లారిటీ లేకపోవడంతో.. పార్టీకి కొత్త సమస్యలు వస్తున్నాయట.రాజంపేటలో లోకల్ వర్సెస్ నాన్ లోకల్ కనిపిస్తోంది. ముగ్గురు నేతలు ఎవరికి కోసం వాళ్లే అన్నట్లుగా పనులు కానిచ్చేస్తున్నారనే టాక్ నడుస్తోంది. గత ఎన్నికల్లో రాజంపేట నుంచి పోటీ చేసిన సుగవాసి బాలసుబ్రమణ్యం, చమర్తి జగన్మోహన్ రాజు.. ఇద్దరూ రాయచోటి వాసులే ! లోకల్‌గా కేడర్ ఈ ఇద్దరితో కలవలేకపోతుందనే ప్రచారం నడుస్తోంది.ఇక వైసీపీ నేత మేడా మల్లికార్జున్ రెడ్డికి.. విజయ శేఖర్ రెడ్డి వరుసకు సోదరుడు. మల్లికార్జున్ రెడ్డి వైసీపీలో బలమైన నేత ఉండడం.. విజయ శేఖర్ రెడ్డికి మైనస్. ఐతే టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్రంలో టాప్‌లో ఉన్నారు. ఇలా ముగ్గురు నేతలకు ప్లస్‌లు, మైనస్‌లు ఉన్నాయ్. ఐతే ఈ ముగ్గురు నేతల్లో.. ఎవరికీ అధికారులు సరిగ్గా రెస్పాండ్ కావట్లేదనే టాక్ వినిపిస్తోంది. దీంతో పనులు జరగడం కష్టం అవుతుందని స్థానిక కేడర్ అంటోంది. ఇదే విషయాన్ని చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లింది.కొంత టైమ్ ఇస్తే.. అన్నీ సెట్ అవుతాయని.. రాజంపేట స్థానిక కేడర్‌కు చెప్పారట చంద్రబాబు. త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీ జరగబోతుండగా.. ఆ పదవులతో పాటు రాజంపేట ఇంచార్జిని కూడా నియమించే అవకాశాలు ఉన్నాయనే టాక్ నడుస్తోంది. అప్పుడు కుదరకపోతే.. కడపలో జరగబోయే మహానాడులోపు రాజంపేటకు ఓ లీడర్‌ను నియమించే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది.నిజానికి ఎమ్మెల్యేలు, నేతలంతా జనాల్లోనే ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలను జనాలకు చేరువ చేయాలన్నది చంద్రబాబు ఉద్దేశం. ఇప్పుడు ఇంచార్జి లేకపోవడంతో రాజంపేటలో అది జరగట్లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. ఇక అటు రాజంపేటలోని పరిస్థితులను.. లోకేష్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం. 2014లో కడప జిల్లా అంతా వైసీపీ హవా నడిచిన సమయంలోనూ.. రాజంపేటలో టీడీపీ విజయం సాధించింది.అలాంటిది కూటమి ప్రభంజనంలో నెగ్గలేకపోయింది. లోకల్‌గా లుకలుకలే దానికి కారణం అన్నది చాలామంది అభిప్రాయం. ఇప్పటికైనా రాజంపేటలో మూడుముక్కలాటకు బ్రేక్ చెప్పి.. ఇంచార్జిని నియమిస్తే సైకిల్ ట్రాక్‌లో పడే చాన్స్ ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com